సమావేశము - III
వాల్యూము - I
నెం. 2

వెల రూ. 12.00
10మార్చి, 2015
మంగళవారము,
(శక సం. 1936,
ఫాల్గుణం - 19)

# తెలంగాణ శాసన పరిషత్ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### విషయ సూచిక

| | | | పేజి నెం. |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు | .. | 1 |
| 2. | సభా కార్యక్రమము :<br>వాయిదా తీర్మానాల తిరస్కరణ గురించి | .. | 13 |
| 3. | గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ | .. | 14 |

***

J.No. 162

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటి ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా. వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| | | శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

*****

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (మూడవ సమావేశము –రెండవ రోజు)

## మంగళవారము, మార్చి 10, 2015

(సభ ఉ. గం. 10.00లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### చౌక ధరల దుకాణాల పెంపు

* 567 (11) సర్వశ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, బోడకుంటి వెంకటేశ్వర్లు :– ఆర్థిక, పౌర సరఫరాలు, ఆహార వినియోగదారు వ్యవహారాలు–లీగల్ మెట్రాలజీ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో చౌర ధరల దుకాణాలను హేతుబద్ధీకరించి, వాటి సంఖ్యను పెంచడంకోసం ఉత్తర్వులను జారీ చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఏర్పాటు చేయబోయే అదనపు చౌకధరల దుకాణాల వివరాలేమిటి?

ఆర్థిక, ప్రణాళిక, చిన్న మొత్తాల పొదుపు, రాష్ట్ర లాటరీలు, వినియోగదారు వ్యవహారాలు, లీగల్ మెట్రాలజీ, పౌరసరఫరాల శాఖ మంత్రి(శ్రీ ఈటల రాజేందర్):– (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్(శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, ఈ రోజు మన ప్రభుత్వం రేషన్ కార్డుల ద్వారా చౌకధరలకు పేద ప్రజలకు బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులు పంపిణి చేస్తున్నది. ప్రస్తుతం ఉన్న బియ్యం కోటాను పెంచవలసిన అవసరం ఉన్నది. నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు , రవాణా చార్జీలు పెరగడం వల్ల సరుకుల ధరలు పెరిగాయి. చౌక ధరల దుకాణాల సంఖ్యని పెంచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ?

శ్రీ ఈటల రాజెందర్ (ఆర్థిక మరియు పౌర సరఫరాల శాఖామాత్యులు): అధ్యక్షా, ప్రభుత్వం పౌర సరఫరాల శాఖలో సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టింది. గతంలో పేద ప్రజలకు కేవలం నాలుగు కేజీల బియ్యం మాత్రమే ఇచ్చేవారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత, పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న సంకల్పంతో మనిషికి నాలుగు కిలోల బియ్యం కోటాను ఆరు కిలోలకు పెంచడం జరిగింది. ఇది జనవరి 1 వ తారీఖు నుండి అమలులోకి వచ్చింది. గతంలో ఏ సీలింగ్ అయితే విధించబడిందో ఆ సీలింగ్‌ని ఎత్తివేసి, కుటుంబంలో ఎంతమంది సభ్యులు ఉంటారో అంతమందికి ఆరుకేజీల చొప్పున ఇవ్వడం జరుగుతున్నది. పదిమంది సభ్యులు ఉన్నట్లయితే 60 కేజీలు ఇవ్వడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం కార్డులను తగ్గించడం వల్ల, కొంత ఇబ్బంది వచ్చినప్పటికి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, వారి సంక్షేమమే ప్రధానంగా భావించి, ఈ కార్యక్రమం అమలు చేస్తున్నాము. సమైక్య రాష్ట్రంలో ఉన్నప్పుడు 2.40 కోట్ల మందికి బియ్యం సరఫరా చేయగా, తెలంగాణ రాష్ట్రంలో 2.81 కోట్ల మందికి చాకధరల దుకాణాల ద్వారా బియ్యం అందిస్తున్నాము.

ఇకపోతే ఈ రాష్ట్రంలో ఇప్పటికే 17,163 చౌకధరల దుకాణాలు ఉన్నాయి. 890షాపులు ఖాళీగా ఉన్నాయి. మేము ఈ కొత్త విధానం అమలుచేసిన తరువాత, ఇంకా పూర్తిగా పరిశీలన జరగాలి కాబట్టి, ఒకసారి అర్హులైన వారికి కార్డులు ఇచ్చిన తరువాత ఆ కార్డులని రేషనలైజ్ చేసే సంకల్పం ఉన్నది. ఈ ప్రక్రియలో భాగంగానే తండాలను గ్రామపంచాయతీలుగా చేస్తున్నాము. అంతేకాకుండా వాగులు, తదితర అడ్డంకులు ఉండి, ప్రజలు ఇబ్బందులు పడుతున్న చోట్ల, 250 కార్డులు ఉన్నచోట ఒక చౌకధరల దుకాణం ఏర్పాటు చేయలని సంకల్పించాము. తండాలు, పెద్దపెద్ద హామ్‌లెట్స్ ఉన్నచోట కూడా చౌకధరల దుకాణాలు ఏర్పాటుచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా ఈ ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలని, బియ్యం నల్లబజారుకు తరలించకుండా



J. No. 162

ఉండాలని, ఎలాంటి అక్రమాలకు తావులేని విధంగా అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. రాబోయే కాలంలో మేము చేయబోయే కార్యక్రమాలు గౌరవసభ్యులకు తెలియచేయడం జరుగుతుంది. దానికంటే ముందు మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలు, మున్సిపాలిటీలలో కూడా ఎక్కడైతే 500 కార్డులు, 600,800 మరియు 1000 కార్డులు ఉంటాయో, అలాంటి చోట్ల పట్టణాలలో, పల్లెలలో వ్యత్యాసాలని గుర్తించి, వారివారి రేషన్ అవసరాల పట్ల దృష్టి పెట్టి, తప్పకుండా మన తెలంగాణ రాష్ట్రాన్ని కూడా గొప్పగా అమలు చేస్తున్న తమిళనాడు, ఛత్తీస్‌ఘడ్ వంటి రాష్ట్రాలలో విధానాలను పరిశీలించి, మన దగ్గర ఒక మంచి పౌర సరఫరాల వ్యవస్థని ఏర్పాటు చేయాలని నిర్ణయించాము. అందరూ నచ్చే, అందరూ మెచ్చే పాలసీని తయారు చెస్తామని ఈ సభకు తెలియచేస్తున్నాను అధ్యక్షా.

శ్రీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు (స్థానికసంస్థలు - హైదరాబాద్) : అధ్యక్షా, మంత్రిగారు చాలా చక్కగా వివరించి చెప్పారు. ఈ రోజు చౌకధరల దుకాణాలు చాలా ముఖ్యమయిన పాత్రను పోషిస్తున్నాయి. ఈ ప్రభుత్వానికి మంచి పేరుగాని, లేదా చెడ్డ పేరుగాని ఈ చౌకధరల దుకాణాల ద్వారానే వస్తుంది. ఈ రోజున తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 1700 చౌకధరల దుకాణాలు ఉన్నట్లు గౌరవ మంత్రిగారు చెప్పారు. దాదాపు ఐదు సంవత్సరాల నుంచి మాకు ప్రభుత్వం ఇచ్చే కమిషన్ సరిపోవడం లేదు, మాకు బతుకుతెరువు కష్టంగా ఉంటుందని అని రేషన్ షాపు డీలర్లు మొరపెట్టుకుంటున్నారు. వారి కమిషన్ గురించి ప్రభుత్వం ఏమన్నా ఆలోచన చేస్తున్నదా? మరొక అంశం 800 చౌకధరల దుకాణాలు ఖాళీగా ఉన్నట్లు మంత్రిగారు చెప్పడం జరిగింది. వాటిలో SC, ST, BC మరియు మైనారిటీలకు రిజర్వేషన్లు ఉన్నాయి. అలాగే ముస్లిం మైనారిటీలకు కూడా రిజర్వేషన్ కల్పించినట్లయితే ఈ ప్రభుత్వానికి మంచి పేరొస్తుంది. దయచేసి వారికి కూడా అవకాశం కల్పించండి. వారికి రెండువందల రూపాయల కమీషన్ వస్తుంది అధ్యక్షా. దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ ఎం. రంగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, BAC లో తీసుకున్న నిర్ణయాలకు డీవియేట్ కావద్దు. ప్రశ్నోత్తరాల కార్యక్రమం సజావుగా జరిగేలా చూడండి.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, ఇంతకుముందే చెప్పడం జరిగింది. గౌరవసభ్యులకి మరోమారు మనవి చేస్తున్నాను. పౌర సరఫరాల శాఖలో సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగింది. డీలర్లకు ఇచ్చే కమిషన్ కూడా పెంచే ఆలోచన చేస్తున్నాము. ఒక కుటుంబం గౌరవప్రదంగా బతకడానికి అనువుగా పెంచుతాం. అలాగే రిజర్వేషన్ల విషయానికి వస్తే, SC లకి 15శాతం ఇప్పటికే ఉంది, STలకు 6శాతం, వికలాంగులకి 3 శాతం, మరియు BCలకు 25 శాతం, మహిళలకు 30 శాతం రిజర్వేషన్లు ఇప్పటికే అమలవుతున్నాయి. అది పాటించబడుతూ ఉంది అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మెన్: ప్రశ్న నెం. 378. గౌరవ సభ్యుడి కోరికమేరకు వాయిదా వేయడమైనది.

ప్రశ్న నెం.531. గౌరవ మంత్రిగారు శాసన సభలో ఉన్నందున, వారు వచ్చిన అనంతరం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ అరికెల నర్సారెడ్డి (స్థానికసంస్థలు - నిజామాబాద్): అధ్యక్షా, తెలుగు దేశం పార్టీకి రాజీనామా చేసిన తరువాత, రాజ్యాంగ విరుద్ధంగా ఇక్కడ మంత్రి కావడం మేము వ్యతిరేకిస్తున్నాము.

మిస్టర్ ఛైర్మెన్: దయచేసి సభ వెలుపల జరిగే విషయాలు ఇక్కడ ప్రస్తావించవద్దు. దయచేసి మీరు కూర్చోండి.

(సభలో అలజడి ఏర్పడింది)

శ్రీ టి. హరీష్ రావు (సాగునీటిపారుదల మరియు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు): అధ్యక్షా, నేను ఒకటే చెప్పదలచుకున్నాను. ఇది స్పీకర్‌గారి పరిధిలోని అంశం. మీరు ఏదైనా చెప్పదలచుకుంటే లేదా రిప్రజెంట్ చేయదలచుకుంటే స్పీకర్‌గారికి ఇవ్వండి. గౌరవ స్పీకర్ స్థానాన్ని ప్రశ్నించే హక్కుగాని, అధికారం గాని మనకు లేదు. దయచేసి ఎజెండాలోకి వెళదాం. ప్రశ్నల గురించి మాట్లాడండి. మీకు ఏమైనా అభిప్రాయాలు ఉంటే, వాటిని మీ పార్టీ తరఫున స్పీకర్‌గారికి తెలపండి. దానిపైన స్పీకర్‌గారు నిర్ణయం తీసుకుంటారు.

(ఈ దశలో తెలుగుదేశం సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసి, వెళ్లిపోవడం జరిగింది )

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, మేము శ్రీ నర్సారెడ్డిగారిని సమర్థిస్తున్నాము. ఎందుకంటే శ్రీ తలసాని శ్రీనివాస్ గారు మాకు మంచి మిత్రుడే. అయినా పాలసీ విషయానికి వస్తే, ఈ రోజుకి ఇంకా తెలుగుదేశం పార్టీ సభ్యుడే కనుక, తెలుగుదేశం పార్టీ ఎజెండాలోనే ఉన్నప్పటికి వారిని మంత్రిగా చేసారు. కాని మేము వారిని మంత్రిగా ఆమోదించడం లేదు. మొన్న గవర్నర్ గారి బడ్జెట్ ప్రసంగం సందర్భంగా పార్టీ ఫిరాయింపుల మీద మేము పోరాడినాము. మాకు ఒక క్లారిటి వచ్చేవరకు మేము శ్రీ తలసాని శ్రీనివాస్‌గారు చెప్పే సమాధానం వినకుండా, వాకౌట్ చేస్తున్నాం.

మిస్టర్ ఛైర్మెన్: గౌరవ స్పీకర్ గారి పరిధిలోని అంశాన్ని ఇక్కడ ప్రస్తావించకూడదు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, మా కాంగ్రెస్ పార్టీ ఆయన సమాధానం వినదలచుకోలేదు. మేము కూడా వాకౌట్ చేస్తున్నాం.

శ్రీ టి హరీష్‌రావు: అధ్యక్షా, ఈ రోజు తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల తీరు చాలా విచిత్రంగా వుంది. తెలుగుదేశం పార్టీ వారు వరంగల్, కరీంనగర్‌లో సమావేశాలు పెట్టుకున్నారు. అక్కడ వారి నాయకుడు YSR CPకి చెందిన ఎం.పి. ఎస్.పి. వై. రెడ్డి, శ్రీమతి కొత్తపల్లి గీత, బుట్టా రేణుక, శాసన మండలి సభ్యుడు శ్రీ రుద్రరాజు పద్మరాజు, శ్రీ తిప్పే స్వామి, శ్రీ జూపుడి ప్రభాకరరావు గార్లను ఇలా అనేక మందిని ఇతర పార్టీల నుంచి చేర్చుకుంటున్నారు. వారు అక్కడ చేరినప్పుడు మా రాష్ట్ర అభివృద్ధిని చూసి చేరారని, మా ముఖ్యమంత్రిగారి పనితీరుని చూసి చేరారని చెప్పారు. తెలంగాణలో ఒక కొత్త రాష్ట్రం ఏర్పడింది. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చెందవలసిన అవసరం ఉంది, రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయవలసిన పరిస్థితి ఉంది. 29 వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యుత్తమంగా అభివృద్ధి చెందవలసిన అవసరం ఉంది. ఇక్కడ కూడా కొంత మంది ప్రభుత్వ పని తీరు, ముఖ్యమంత్రిగారి పనితీరు చూసి టి. అర్.ఎస్. పార్టీలో చేరారు. మరి గురువింద గింజలాగా, మీ రాష్ట్రంలో మీ నాయకుడు చేర్చుకుంటే ఒప్పవుతుంది, ఇక్కడ మేము చేర్చుకుంటే తప్పవుతుంది అనే ధోరణి ఎంతమాత్రం సరికాదు.. ముందు మీరు ఆత్మ విమర్శ చేసుకోండి. మీ నాయకుడిని మీరు ప్రశ్నించండి. ఇతర పార్టీలనుంచి ఏ విధంగా చేర్చుకున్నారో అడగండి. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు వారు మంత్రిగా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి శ్రీ రాజశేఖరరెడ్డి గారు ఆ రోజు దాదాపు 16 మంది టి.ఆర్.ఎస్. ఎమ్మెల్యేలను వారి పార్టీలో చేర్చుకున్నారు. ఆ రోజు ఇదే షబ్బీర్ అలీగారిని మేము ప్రశ్నిస్తూ ఉంటే వారు బల్లలు కొట్టి, కేరింతలు కొట్టారు తప్ప, ఒక్కరు కూడా మాట్లాడలేదు. మొన్నటికి మొన్న ఎన్నికలకి కొద్ది రోజుల ముందు టి.ఆర్.ఎస్. పార్టీ ఎం.పి. విజయశాంతిగారిని కాంగ్రెస్ పార్టీలో స్వయాన వారి పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీగారు కండువా కప్పి చేర్చుకున్నారు. మొన్న ఎన్నికల ముందు మా పార్టీ శాసన సభ్యులు శ్రీ అరవింద రెడ్డి గారిని, శ్రీ దిగ్విజయ్ సింగ్ గారు కండువా కప్పి చేర్చుకున్నారు. మీరు మా పార్టీ వారిని చేర్చుకుంటే అది గొప్ప విషయం, మా పార్టీలో, రాష్ట్రాన్ని బలోపేతం చేసే ఉద్దేశంతో చేరితే తప్పుపట్టడం సరి అయినది కాదు. ముందు మీరు ఒక వేలితో ఇతరులను ప్రశ్నించేముందు రెండు వేళ్లు మీ వైపుకి చూపుతాయని గుర్తించండి. దానికి ముందు మీరు సమాధానం చెప్పవలసి ఉంటుంది.

## రాష్ట్రంలో వాణిజ్య పన్నుల ఎగవేత

ప్రశ్న నెం.317 (14) సర్వశ్రీ ఎం.ఎస్. ప్రభాకర రావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ)రాష్ట్ర ఖజానాకు పన్నులు చెల్లించకుండా దాదాపు 30 శాతం వ్యాపారాలు కొనసాగుతున్నందువల్ల రాష్ట్రంలో వాణిజ్య పన్నుల వసూళ్లు ప్రభావితమవుతున్నాయన్న విషయం వాస్తవమేనా;

(ఆ) వాస్తవ టర్నోవర్ కన్న తక్కువగా చూపిస్తూ కొంత మంది వ్యాపారస్తులు పన్నులను ఎగవేస్తున్న విషయం కూడా వాస్తవమేనా ;

(ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన వాణిజ్య పన్నులు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్)

(అ) లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) తప్పకుండా కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ రోజు మనకు కొత్త రాష్ట్రం ఏర్పడింది కాబట్టి, వాణిజ్య పన్నుల శాఖలో గతంలో ఉన్నటువంటి పద్ధతులకి భిన్నంగా, జరిగినటువంటి పరిణామాలను దృష్టిలో ఉంచుకొని, ఎప్పటికప్పుడు డిపార్టుమెంటుని బలోపేతం చేయడం జరుగుతున్నది.

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం.498ని తరువాత తీసుకుందాము.

## గల్ఫ్ దేశాలలో తెలంగాణ ప్రజలు

ప్రశ్న నెం. 478 (16) శ్రీ అరికెల నర్సారెడ్డి ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) గల్ఫ్ దేశాలకు వలస వెళ్ళిన తెలంగాణ ప్రజల జిల్లావారి వివరాలేమిటి ;

(ఆ) వివిధ ఇతర కారణాలకు సంబంధించి పాస్‌పోర్టులు లేని కారణంగా గల్ఫ్ దేశాలలోని అనేక మంది తెలంగాణ ప్రజలు జైళ్ళలోనే మగ్గిపోతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

(ఇ) అయితే, వారిని భారతదేశానికి తిరిగి తీసుకురావడానికి తీసుకున్న చర్యలేమిటి ?

గౌరవనీయులైన ముఖ్యమంత్రి తరపున ఆర్థిక శాఖా మాత్యులు(శ్రీ ఈటల రాజేందర్ ):- (అ) కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం లేదా జిల్లాల వద్ద వివరాలు ఏమీ లభ్యంగా లేవు.

(ఆ) అవునండీ.

(ఇ) జైలులో ఉన్న చట్ట విరుద్ధ వలసదారులకు సంబంధించిన మొత్తం 24 కేసులు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. వారిలో జైలులో వున్న ముగ్గురు (3) వలసదారులను విడుదల చేసి, వారి స్వంత జిల్లాలకు తిరిగి పంపడమయింది. 21 కేసులకు సంబంధించి, తెలంగాణ ప్రభుత్వం వారిని విడుదల చేసే విషయమై సంబంధిత ఎంబసీలకు / కాన్సులేట్లకు లేఖ వ్రాయడం జరిగింది.

శ్రీ ఈటల రాజెందర్: (Deputizing the Hon'ble Chief Minister): అధ్యక్షా,

G) Details are not available with Government of India.

బి) Yes Sir,

సి) Total no. of 24 imprisoned cases of illegal migrants have come to the notice of the Government. Out of which 3 jailed immigrants were released and repatriated to their native districts. In respect of 21 cases the Government of Telangana has addressed the respective Embassies / Consulates to get them released.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలలో ఉత్తర తెలంగాణలో ఎక్కువ శాతం ఉన్నారు. గతంలో అనేక సందర్భాలలో సమైక్య రాష్ట్రం ఉన్నప్పుడు తెలంగాణా ప్రాంతం నుండి ఆర్థికంగా ఇబ్బందులు పడి, గల్ఫ్‌కి వెళ్లినవాళ్లు ఎక్కువమంది ఉన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాక, లక్షల రూపాయలు అప్పులు చేసి, దళారుల చేతిలో మోసపోయి, దుబాయి, మస్కట్ వంటి దేశాలకు పోయిన సందర్భాలు ఉన్నాయి అధ్యక్షా.

10.20 ఉ. ఆరోజు తెలుగుదేశం పార్టీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమం చేయడం జరిగింది. సమైక్య రాష్ట్రంలో ఉన్నాం కనుక సమైక్య ముఖ్యమంత్రులు పట్టించుకోవడం లేదు, తెలంగాణ రాష్ట్రం వస్తే గల్ఫ్ బాధితులకు కేరళ ప్యాకేజీ అమలు చేస్తాం, గవర్నమెంటు తరపున గల్ఫ్‌కి పంపిస్తాం, మోసపోవడానికి వీలు లేదు, మోసపోయినా ప్రభుత్వం చూసుకుంటుంది, ప్రభుత్వం తరపున ఉపాధి కల్పిస్తాం, తిరిగి వస్తే ఆర్థికంగా మేము ఆదుకొంటామని మీరు గతంలో చెప్పడం జరిగింది. ఈరోజు మన రాష్ట్రం మనకి వచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఈ రెండు, మూడు జిల్లాలకు చెందిన గల్ఫ్ బాధితులు చాలా ఇబ్బంది పడుతున్నారు. మా గ్రామానికి చెందిన వ్యక్తి గల్ఫ్ దేశంలో చనిపోయి నెల రోజులైనా అతని పార్థివ శరీరాన్ని ఇక్కడికి తెచ్చుకోలేని పరిస్థితుల్లో ఉన్నాం . గల్ఫ్ బాధితులకు కేరళ ప్యాకేజీ అమలు చేస్తామని గతంలో చెప్పారు. అమాయకులైన వీళ్లను ఏజెంట్లు రూ.2లక్షలు, రూ.3లక్షలు తీసుకుని మోసం చేస్తున్నారు. అక్కడ ఉద్యోగం దొరకక రెండు నెలలకే తిరిగి వస్తున్నారు. ఈవిధంగా నష్టపోయిన గల్ఫ్ బాధితులను ఆదుకోవడానికి కేరళ తరహా ప్యాకేజీని అమలు చేయడానికి ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటుందా? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి. భానుప్రసాదరావు (స్థానికసంస్థలు – కరీంనగర్)ః అధ్యక్షా, ఈ గల్ఫ్ దేశాలకు ఎక్కువగా వలస పోతున్న జిల్లాలలో మా కరీంనగర్ జిల్లా కూడా ఒకటి. ఈమధ్యనే ఒక మాజీ ముఖ్యమంత్రి గారు మా జిల్లాకి వచ్చి, కరీంనగర్ జిల్లాని అత్యంత వేగంగా అభివృద్ధి చేశామని చెప్పిన సందర్భం ఉంది. కానీ ఆయనే జిల్లాని డెవలప్ చేసి ఉంటే ఇంతగా వలసపోయే పరిస్థితులు ఎందుకు వస్తాయో జిల్లా ప్రజలకి అర్థం కాని పరిస్థితి. గ్రామాలకు గ్రామాలు వలసపోయిన పరిస్థితులున్నాయి. గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల పెద్ద ఎత్తున వలసలు పోయిన పరిస్థితి ఉంది. ఇప్పటికైనా వారి కోసం ప్రత్యేకమైన ప్యాకేజీని అందించే ఆలోచనలో ప్రభుత్వం ఉందా? అని అడుగుతున్నాను.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ః 2004 నుంచి 2009 వరకు నేను యన్ఆర్ఐ శాఖా మంత్రిగా పని చేశాను. మాకెవ్వరూ లేరు, మమ్మల్ని ఎవ్వరూ పట్టించుకోవడం లేదు, కేరళ రాష్ట్రంలో యన్ఆర్ఐ వ్యవహారాలు బాగా చూస్తున్నారని మన రాష్ట్రానికి చెందిన యన్ఆర్ఐ లు ఆవేదన వ్యక్తం చేస్తే ... అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం నన్ను యన్ఆర్ఐ మంత్రిగా నియమించడం జరిగింది. నేను యన్ఆర్ఐ మంత్రిగా ఉండి వాళ్లకు చాలా అవకాశాలు కల్పించాను. అక్కడ జైళ్లలో ఉన్న వారి దగ్గరికి వెళ్లి ఆదుకున్నాం. 35వేల మందికి పాసుపోర్టు లేకుంటే ఎమర్జన్సీ సర్టిఫికేట్ తీసుకుని, 1254 మందికి ఫ్రీ ఎయిర్ టికెట్స్ ఇచ్చి ఇక్కడికి తీసుకరావడం జరిగింది. మన తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గల్ఫ్‌లో ఉన్న మన యువకులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రతి చోటా ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న వారు, మంత్రులుగా ఉన్న వాళ్లు చెప్పారు. కానీ విచిత్రం ఏమంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది మాసాలైనా యన్ఆర్ఐ లకి సంబంధించి ఎటువంటి మీటింగులు లేవు. ప్రవాస భారతీయ దివస్ గుజరాతులో జరిగితే ముఖ్యమంత్రిగారు వెళ్లలేదు, ప్రభుత్వం తరపున ప్రతినిధి

వెళ్లలేదు. మన రాష్ట్రం తరఫున ఎవ్వరూ పోలేదు. గతంలో ఇటువంటి సమావేశాలకు ముఖ్యమంత్రి లేదా రాష్ట్ర ప్రతినిధి వెళ్లే సాంప్రదాయం ఉండేది. దీన్ని బట్టి మీకు గల్ఫ్ బాధితుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతోంది. గల్ఫ్‌లో ఉన్న వారిని మీరు ఏమి చేయదలుచుకున్నారు? అక్కడ ఒకరు కాదు, ఇద్దరు కాదు అధ్యక్షా..

آج ہزاروں لوگ پریشان ہیں۔آپ جیلوں کے فوٹوز دیکھئے،وہ کیسے پڑے ہوئے ہیں۔ان کو چھڑانے والا کوئی نہیں ہے۔ہم نے بہت کچھ کیا،لیکن ان دس مہینوں سے وہ لوگ گلف سے ہم کو فون کر کے پوچھ رہے ہیں کہ ہم کس سے ملنا؟ حکومت کا کیا کوئی ڈپارٹمنٹ ہمارے rescue کے لئے آرہا ہے؟اس کے لئے کوئی منسٹر نہیں ہے۔میں آپ کے ذریعہ سے منسٹر صاحب سے کہنا چاہ رہا ہوں کہ گلف میں ہمارے لاکھوں لوگ ہیں۔آج ہم خوب مالدار ہو رہے ہیں،آج ہمارے پاس دولت آئی ہے تو گلف کے لوگوں کی محنت کی کمائی ہے۔ریاستیں، villages اور قصبے develop ہو رہے ہیں،اس کے لئے میں چاہتا ہوں کہ آپ فوری اس کے اوپر ایک علحدہ محکمہ بنائیے اور اس پر فوری ایکشن لینے کی کوشش کیجئے۔

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్‌: అధ్యక్షా, గతంలో ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదు. గల్ఫ్ బాధితుల కోసం మన ప్రభుత్వం ద్వారా ఒక సమగ్రమైన ప్రణాళిక తయారు చేయాలి. ఆరోజు గ్రామాల్లో ఉన్న యువతని ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల వాళ్లంతా నిరుద్యోగులుగా తయారైన పరిస్థితి ఉంది. రాబోయే రోజుల్లో గల్ఫ్ బాధితులకు సంబంధించి ఉపాధి కల్పనా మార్గాల గురించి ఆలోచించాలి. ఇక్కడ ఏమాత్రం ఉపాధి లేక విదేశాలకు పోతున్న వారికి ఉపాధి కల్పించడానికి పారిశ్రామికవాడలను ఏర్పాటు చేయాలి. మన తెలంగాణ రాష్ట్రం వచ్చింది, మన ప్రభుత్వం ఏర్పడింది కాబట్టి ఉపాధి కోసం గల్ఫ్‌కి పోతున్న నిరుద్యోగులకు తప్పకుండా ఇక్కడ ఉపాధి కల్పించే విధంగా ఒక ప్రణాళిక ఏర్పాటు చేస్తారా? అని అడుగుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, కేరళ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని ముఖ్యమంత్రి గారు on record చెప్పారు. అదేమైనా మీ పరిశీలనలో ఉందా? మన వాళ్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేకంగా అనేక ఇన్సిడెంట్స్ మన దృష్టికి వచ్చాయి. గతంలో మేము ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లి వాళ్లని రిసీవ్ చేసుకోవడం జరిగింది. గల్ఫ్ బాధితులను ఆదుకోవడానికి కేరళ ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వింగ్ పెట్టి, కంటిన్‌జెన్సీ ఫండ్‌ని కూడా ఏర్పాటు చేసింది. అటువంటి అవకాశం మన దగ్గర ఏదైనా ఉందా? చెప్పాలని కోరుతున్నాను.

جناب محمد علی شبیر (Janab Mohd.Ali Shabbir): چیرمین صاحب! میں آپ کے ذریعہ فینانس منسٹر راجیندر صاحب سے کہنا چاہتا ہوں کہ انہوں نے میرے سوال کا پورا جواب نہیں دیا،کچھ حد تک دیا،مگر تلنگانہ کے دس اضلاع میں کھمم کے علاوہ اردو دوسری سرکاری زبان ہے۔آپ جانتے ہیں کہ 2007 میں آپ کا ضلع کریم نگر اور نلگنڈہ پہلے سات ضلعے تھے،پھر بعد میں 9 ضلعے ہوئے۔اب اس وقت کہنے کے لئے تو اردو دوسری سرکاری زبان ہے،لیکن عمل کی حد تک بچا ہے وہ ہماری سرکار میں ہوا،ہم یہ نہیں کہہ رہے ہیں کہ ہماری سرکار نے full fledged کیا۔میں اس بات کو تسلیم کر رہا ہوں کہ ہم نے نو ضلعوں میں اردو کو دوسری سرکاری زبان بنایا مگر عمل آوری میں وہ effect نہیں آسکا۔اس لئے ہم امید کرتے ہیں،ہمارے سی ایم چندر شیکھر راؤ صاحب بھی بہت اچھے اردو داں ہیں اور تلنگانہ میں رہنے والے تقریباً لوگ اردو داں ہیں تو میں یہ چاہتا ہوں کہ ہم لوگ پہلے چیف منسٹر صاحب کے آفیس سے شروع کریں،سی ایم صاحب کے آفیس کا ایک بھی پریس نوٹ اردو میں نہیں آتا۔پہلے اگر سی ایم آفیس سے اردو میں بلیٹن آئے گا،پریس نوٹ آئے گا تو دوسرے محکموں کو اس کا ترجمہ کرنے کے لئے خود بہ خود آئے گا،سی ایم پیشی سے آیا ہے تو وہ کام پہلے ہوگا۔اگر ہم سی ایم آفیس سے پہلے اردو کی شروعات کریں گے تو آفیسرس اور محکموں میں ڈر و خوف ہوگا۔اس کے ساتھ ساتھ سکریٹریٹ اور کونسل کے اندر بھی صرف عارضی ملازمین ہیں چیرمین صاحب،میں چاہتا ہوں کہ آپ وہاں پر permanent staff لائیے۔یہاں پر خود فینانس منسٹر جواب دے رہے ہیں،آپ کو تو فینانس کی کمی نہیں رہے گی۔میں سمجھتا ہوں کہ آپ کی تجویز آتے ہی فینانس منسٹر صاحب ضرور اسمبلی اور سکریٹریٹ میں اس کو تیقنی بنائیں گے۔اردو مترجمین اور اردو کے لکھنے والے کوئی نہیں ہیں،باہر سے outsourcing پر لیا جارہا ہے۔تو میں یہ چاہتا ہوں کہ اردو کے ساتھ انصاف ہو۔اردو زبان اگر واقعی میں دوسری سرکاری زبان ہوتا ہے تو چیرمین سے آئی اینڈ پی آر ڈپارٹمنٹ تک جتنے advertisements دئے جارہے ہیں،سارے تلگو میں دئے جارہے ہیں۔تو میں فینانس منسٹر سے گزارش کرتا ہوں کہ وہ آئی اینڈ پی آر ڈپارٹمنٹ کو کہیے کہ آج حکومت کے policies اور development کے جتنے بھی advertisements ہیں،تلگو کے ساتھ ساتھ اردو میں بھی دیں تاکہ اردو پڑھنے والوں کو،اردو اخبارات کو اس سے مدد ہو سکے،اور اردو داں بھی یہ محسوس کریں کہ یہ سرکار ہماری ہے،یہ دوسری سرکاری زبان ہمارے ہے۔آج کئی سرکاری دفاتر کے اندر اردو میں بورڈ نہیں ہے،اور اردو میں درخواستیں بھی قبول نہیں کی جارہی ہیں۔ضلع کلکٹروں کو اس سلسلہ میں specific directions دئے جائیں۔چیرمین صاحب اردو میں بھی درخواستیں لیں اور اردو کا جواب اردو ہی میں دیں،مگر کہیں کوئی کلکٹرس ایسا نہیں کر رہے ہیں،اس پر ایکشن لیا جانا چاہئے۔میں چاہتا ہوں کہ منسٹر صاحب ایک direction دیں کہ اردو کا جواب اردو میں دیا جائے۔شکریہ۔

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): ہمارے شبیر علی صاحب نے تو اس بات کو تسلیم کیا ہے کہ سابقہ حکومت میں اردو کا کام صحیح طریقے سے نہیں ہوا،مگر آج جس طرح سے بتا رہے ہیں،اس دفعہ اردو کو ضرور ترقی دی جائے گی۔آج پولیس اسٹیشنس اور آفیسس میں اردو میں درخواستیں لی جارہی ہیں۔آپ ایک بات بتا رہے ہیں کہ مترجمین صحیح نہیں ہیں،ضروری یہاں کونسل میں ہو یا اسمبلی میں ہو تمام دفاتر میں اردو مترجمین کی کمی ہے اور وہ مل بھی نہیں رہے ہیں،کیونکہ کافی زمانے سے اردو کے ساتھ ناانصافی ہوئی۔آج ہم چاہ رہے ہیں کہ اردو مترجمین کا تقرر کیا جائے لیکن permission ملنے کے لئے مشکل ہو رہی ہے،ہم ضرور لینے کی کوشش کریں گے۔

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, షబ్బీర్ అలీ గారు మంత్రిగా ఉన్న కాలంలోనే మన వాళ్ల ఇబ్బందులను తెలుసుకోవడానికి నేను గల్ఫ్ దేశాలకు వెళ్లి వచ్చాను. మెట్‌పల్లికి చెందిన ఆరుగురు అక్కడ ఒక అగ్ని ప్రమాదంలో చనిపోతే మన ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారి ద్వారా ఆనాడు వాళ్లకి ఆర్థిక సహాయం అందజేశాం. షబ్బీర్ అలీ గారు మంత్రిగా ఉన్నప్పుడే నేనొక నాలుగు దేశాలకు వెళ్లి వాళ్ల జీవన విధానాలను స్టడీ చేసుకొని వచ్చాం. గల్ఫ్ దేశాలలో మన వాళ్లు చనిపోతున్నారు, దుర్భరమైన జీవనం అనుభవిస్తున్నారు, వాళ్ల బతుకులు బాగుపడాలని ఏదైతే మేము ఆనాడు అడ్రస్ చేశామో, ఆందోళన చేశామో, వాటికి సంబంధించి ఈరోజు తప్పకుండా ప్రభుత్వపరంగా ఆ చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. మీరన్నారు, మా ప్రభుత్వ హయాంలో ఫ్రీగా డెడ్ బాడీస్‌ని

తీసుకొచ్చాం, అక్కడ యుద్ధం జరిగినపుడు భయాందోళనలో ఉన్న వాళ్లని ఇక్కడికి తరలించామన్నారు. ఇప్పుడు తరలించే అవసరం లేదు కానీ ఈమధ్య కాలంలో వివిధ ప్రమాదాలలో చనిపోయిన వారి డెడ్ బాడీస్‌ని ప్రభుత్వపరంగా తీసుకొచ్చాం. మీరు ఆనాడు తీసుకున్న చర్యలను కొనసాగిస్తూనే, మరింత పటిష్టమైన పద్ధతుల్లో చేస్తాం. కేరళ ప్రభుత్వం వాళ్లకోసం ఏఏ చర్యలు తీసుకుంటోందో వాటిని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే స్టడీ చేసింది. ఇప్పటికే ఒక ముసాయిదా కూడా తయారు చేసింది. కేబినెట్‌లో దాన్ని ఆమోదించుకున్నాం. ఇంకా దాన్ని రీఫైన్ చేసుకుని, వాళ్లని గల్ఫ్‌కి పంపాలంటే ప్రభుత్వపరంగా మాత్రమే పంపాలి, ప్రభుత్వమే మధ్యవర్తిగా ఉండాలి, మోసాలకు, బ్రోకర్లకు తావుండకూడదు, ఒక వీసాపై వెళ్లి మరొక వీసాపై పని చేసే దౌర్భాగ్య పరిస్థితి రాకూడదని నిర్ణయించాం. గల్ఫ్ దేశాలలో ఏఏ స్కిల్స్ అవసరమో తెలుసుకుని, వాటిని మన వాళ్లకి నేర్పించి పంపాలనే కాన్సెప్ట్‌తో ప్రభుత్వం ఉంది. గతంలో మాదిరిగా తూతూ మంత్రంగా గాకుండా న్యాక్‌లో గానీ, స్కిల్ డెవలప్‌మెంటు సెంటరులో గానీ నాలుగు నెలలో, ఆరు నెలలో శిక్షణ ఇచ్చి, ఆ శిక్షణా కాలంలో కూడా జీతం ఇచ్చి ఏదేశానికి పంపిస్తే మంచి జీతాలు వస్తాయో, ఏ కంపెనీకి పంపిస్తే భరోసా ఉంటుందో అవన్నీ అన్వేషిస్తున్నాం. తప్పకుండా తెలంగాణ ప్రభుత్వంలో ఆ పని చేపట్టబడుతుందని సభ్యులకు భరోసా ఇస్తున్నాం. సభ్యులు లేవనెత్తిన అంశాల కంటే అడ్వాన్స్‌గా మానవీయ కోణంలో ఆలోచిస్తున్నాం. ఆనాడు పొట్ట చేతపట్టుకుని పోయిన వాళ్లల్లో తెలంగాణా వాళ్లే ఎక్కువగా ఉంటారు. ఆదిలాబాదు, కరీంనగర్, నిజామాబాదు, వరంగల్ జిల్లాల వారుంటారు. ఆనాడు సమైక్య రాష్ట్రంలో ఆంధ్రా ప్రాంతం వాళ్లు ఎక్కువగా గల్ఫ్ దేశాలకు వెళ్లేవారు కాదు కాబట్టి ఆంధ్ర పాలకులు మన వాళ్లని పట్టించుకోలేదు. ఇది మన బిడ్డల సమస్య కాబట్టి ఆ సమస్య పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మీద్వారా ఈ సభకి తెలియజేస్తున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, మేము స్పెసిఫిక్‌గా అడుగుతున్నదేమంటే – కేరళ ప్యాకేజీని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదా? లేక ఇంకా ఆలోచిస్తున్నారా? గత సమావేశాలలో కూడా ఇదే విధంగా సుదీర్ఘంగా చెప్పారు. మీరు చెప్పి ఇప్పటికే తొమ్మిది నెలలు పూర్తయింది కదా !

శ్రీ ఈటల రాజేందర్: డ్రాఫ్ట్ మొత్తం చదవమంటే చదువుతాను. ఈ సమస్యని పరిష్కారం చేయాలని కేబినెట్‌లో సూత్రప్రాయంగా తీర్మానం చేసుకున్నాం. తయారైన డ్రాఫ్టుని ఇంకా రీఫైన్ చేసే ప్రయత్నంలో ఉన్నాం, దాన్ని తప్పకుండా చేస్తామని చెప్పాం.

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం.405 ను సభ్యుల కోరిక మేరకు వాయిదా వేయడం జరిగింది.

## రాష్ట్రంలో ఉర్దూ భాష ప్రాముఖ్యత

ప్రశ్న నెం. 346 (18) శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ ఎం.ఎల్.సి. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) రాష్ట్రంలో ఉర్దూను రెండవ అధికార భాషగా అమలు చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, అధికారిక వెబ్‌సైట్లలో ఉర్దూ భాషను ఉపయోగించక పోవడానికి గల కారణాలేమిటి;

(ఇ) ముఖ్యమంత్రి కార్యాలయం, ఇతర శాఖల నుండి ప్రెస్‌కు విడుదల చేసే వార్తలను ఉర్దూ భాషలో విడుదల చేయకపోవడానికి గల కారణాలేమిటి;

(ఈ) లోపాలను సరిదిద్దడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రి తరపున ఆర్థిక శాఖామాత్యులు(శ్రీ ఈటల రాజేందర్ ):- (అ) అవునండీ.

(ఆ), (ఇ), (ఈ) 2007, ఆంధ్రప్రదేశ్ అధికార భాషల (సవరణ) చట్టం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని 15 జిల్లాలలో ఉర్దూను రెండవ అధికార భాషగా ప్రకటించడమయింది. తెలంగాణలోని 10 జిల్లాలకు గాను (9) జిల్లాలకు (ఖమ్మం మినహా) ఆ చట్టం వర్తిస్తుంది. పై చట్టంలోని నిబంధనలను పాటించే ప్రతిపాదనను చురుకుగా పరిశీలించడమవుతున్నది. పై చట్టాన్ని అనుసరించి అధికార భాషకమీషన్‌ను ఏర్పాటు చేసిన తరువాత, తెలంగాణ రాష్ట్రంలో రెండవ అధికార భాషగా ఉర్దూ భాషను అమలు చేయడం కోసం చర్య తీసుకోవలసిందిగా సంబంధితులకు అవసరమైన ఆదేశాలను జారీ చేయడమవుతుంది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు అనుభవం ఉన్న వాళ్లు కాబట్టి వారికి తెలుసు. అధికార భాషా చట్టం 1966లోనే వచ్చింది. 1966 వరకు ఉర్దూ భాష బ్రహ్మాండంగా ఉంది కాబట్టి సీరియస్‌గా ఫైట్ చేసే అవసరం పడలేదు. కానీ కాలక్రమేణ ఉర్దూ భాషకి, ఆ వర్గ ప్రజలకి అనేక విధాలుగా అన్యాయాల పరంపర కొనసాగింది. 1988, ఆగస్టు 20న – ప్రభుత్వ కార్యాలయాలలో అవసరమైన చోట ఉర్దూ భాషని వాడాలని 371 జీఓ ని జారీ చేయడం జరిగింది. చట్టాలు

వచ్చినప్పటికీ ఎక్కడా కూడా ఆచరణలో అమలు చేసిన సందర్భాలు లేవు. దాని మీద అనేకసార్లు ప్రభుత్వాలకు విన్నవించుకుంటూనే వచ్చాం. కానీ పట్టించుకున్న పాపాన పోలేదు. 1996లో ఒక ఛైర్మన్, నలుగురు సభ్యులతో ఒక కమిటీని వేయడం జరిగింది. ఆ తదనంతరం 1999లో జీఓయంయస్.నెం.545ని జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు కానీ, హెచ్ఓడీలు గానీ ఖచ్చితంగా ఒక ఉర్దూ టైపిస్టుని పెట్టాలి, అవసరమైతే ఒక సీనియర్ అసిస్టెంట్ స్థానంలో జూనియర్ ట్రాన్స్‌లేటర్‌ని పెట్టాలని ఆ జీ.ఓ. లో చెప్పారు. 2007లో ఒక పెద్ద ఉర్దూ సెమినార్ పెట్టారు. షబ్బీర్ అలీ గారు ఆ సమయంలో మంత్రిగా ఉన్నారనుకుంటా. ఆనాడు ఉర్దూ భాషలో ప్రావీణ్యం ఉన్న వారికి సన్మానం చేసి క్యాష్ అవార్డులు ఇచ్చి, తెలుగు-ఉర్దూ డిక్షనరీని ప్రింట్ చేసి, కరపత్రాలు ముద్రించి ఉర్దూని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. 2007లో ఒక చట్టం తీసుకొచ్చి దీన్ని మొక్కుబడిగా కాకుండా పూర్తి స్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదృష్టమేమంటే - తెలంగాణాలో పది జిల్లాలుంటే తొమ్మిది జిల్లాలలో ఉర్దూని సెకండ్ ల్యాంగ్వేజీగా అమలు చేయాలని అన్ని జిల్లా కలెక్టర్లు, హెచ్ఓడీలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఖమ్మం జిల్లాని కూడా ఇందులో చేర్చాలనే ప్రతిపాదన వచ్చింది. ఒక్క మాటలో చెప్పాలంటే మొత్తం తెలంగాణ రాష్ట్రంలో ఉర్దూని సెకండ్ ల్యాంగ్వేజీగా వాడాలని ఏ ఆదేశాలు జారీ చేశారో దానికి సంబంధించినటువంటి నియమ నిబంధనలు అమలు చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: మంత్రిగారు మాట్లాడుతూ - ఖమ్మం జిల్లాను కూడా - అని అన్నారు. అదెందుకో నాకు వేరేలా అనిపిస్తోంది. ఖమ్మం జిల్లా ఉద్యమ గడ్డ, తెలంగాణ ఉద్యమానికి గుండె లాంటిది, ఆ జిల్లాలో ముస్లిం సోదరులు కూడా చాలామంది ఉన్నారు. ఇప్పటికే చాలా నష్టం పోయాం, ఆ జిల్లాని కాస్త మంచిగా చూసుకోండి.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, తొమ్మిదో షెడ్యూల్‌లో దాన్ని అడాప్ట్ చేసుకుని, అధికార భాషా సంఘం ఏదైతే ఉందో అందులో మంచి ఉర్దూ నైపుణ్యం ఉన్న వ్యక్తులను నియమించుకుని, జీఓ లని స్టడీ చేసి ఇంకా రీఫైన్ చేసుకుని, ఉర్దూ ఒకనాడు ప్రథమ భాషగా ఉన్న రాష్ట్రం కాబట్టి, వర్థిల్లిన భాష కాబట్టి, అనేక మంది పెద్దలు ఆ భాషలో చదువుకుని ఆదరించిన భాష కాబట్టి, ఆ భాష ఉన్నతి కోసం ఈ తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

10.40 ఉ. శ్రీ ఈటల రాజేందర్ : షబ్బీర్ గారూ! 57 సంవత్సరాల సమైక్య రాష్ట్రంలో మీరు కూడా అనేక సార్లు మంత్రిగా పనిచేశారు. ఏ ప్రభుత్వాలు మారినా, ఎన్ని జి.వోలు ఇచ్చినా అవి అమలు కాలేదని మీరు అంగీకరించినందుకు అభినందిస్తున్నాను. నాకు తెలిసి శ్రీ చెన్నారెడ్డి గారి తరువాత ఉర్దూలో సమాధానం చెప్పిన ఘనత మా కె.సి.ఆర్ గారికే దక్కింది. ఉర్దూ పట్ల మా కన్సర్న్ ఏమిటో తెలుసు. లాంగ్వేజి విషయంలోనే కాకుండా మైనారిటీల విషయం పట్ల మాటలకే కాదు చేతలకు పరిమితం కావాలనే ఉద్దేశ్యంతో ఉర్దూ మీడియం స్కూళ్లు గానీ, కాలేజీలలో గానీ మొత్తం బ్యాక్‌ల్యాగ్ వేకెన్సీలు అలాగే ఉన్నాయి భర్తీ కావడం లేదని గుర్తించాము. తప్పకుండా మేము ఏదో ఒకటి చేస్తాము. ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ఏ విధంగా రెసిడెన్షియల్ పాఠశాలలు పెట్టుకుని చేస్తున్నామో అందరికీ తెలుసు. కరీంనగర్‌లో గౌరవ ముఖ్యమంత్రిగారు ఆనాడు ఎమ్.పి.గా ఉర్దూ మీడియంలో చదువుతున్న పిల్లల కోసం హాస్టల్ పెట్టి మంచి రిజల్ట్స్ తీసుకుని వచ్చారు. ఇవాళ మొత్తం తెలంగాణాలో ఆ పిల్లల చదువుకోసం సహాయం చేయబోతున్నారు. తెలంగాణా రాష్ట్రంలో మైనారిటీ సోదరులు గతంలో ఎంత గొప్పగా బ్రతికారో మళ్లీ ఇవాళ అంత గొప్పగా బ్రతకగలిగే వ్యవస్థ కోసం తెలంగాణా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సభ్యులు ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. దీని మీద సమగ్రమైన చర్చ జరగాలంటే ఒక షార్ట్ నోటీస్ ఇవ్వాలి. దానిమీద చర్చించుకుందాము. కానీ, ప్రశ్నోత్తరాల సమయంలో మిగతా సభ్యులు కూడా ఉన్నారు. వారి గురించి కూడా ఆలోచించాలి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మొత్తం ఉర్దూ భాష మీద తరువాత కూర్చుని మాట్లాడదాము. ప్రశ్నోత్తరాల సమయాన్ని వృథా చేస్తే ఎలా?

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, మొన్న జరిగిన బిఏసిలో ప్రశ్నోత్తరాల సమయం గంటసేపట్లో అయిపోవాలి, మంత్రులు క్లుప్తంగా చెప్పాలి అన్నారు. కానీ, ఈ విధంగా ఎక్కువసేపు మాట్లాడితే ఎలా? హిందువు అయి ఉండి కూడా ఉర్దూలో మాట్లాడే ప్రయత్నాన్ని అభినందిస్తున్నాను. మీకు నిజంగా అంత ఇంట్రస్ట్ ఉంటే షార్ట్ నోటీస్ ఇవ్వండి. దాని మీద గంటసేపు వివరంగా మాట్లాడదాము. Let us complete the question hour. ఈరోజు గవర్నరు ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపేందుకు వర్కింగ్ లంచ్ పెట్టుకున్నాము. ఆలస్యమైనా ధన్యవాదాలు తెలిపే కార్యక్రమాన్ని పూర్తి చేసుకుంటే మనం రేపు బడ్జెట్ ప్రవేశ పెట్టుకోవచ్చు.

**శ్రీ గోవింద రాజస్వామి దేవాలయపు భూమి ఆక్రమణ**

**ప్రశ్న నెం. 392 (19)** శ్రీ సబావత్ రాములు నాయక్ ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) వరంగల్ నగరం, లక్ష్మీపురం గ్రామంలోని సర్వే నెం. 39లో పేర్కొన్న గోవిందరాజు స్వామి దేవస్థానం భూమిని ఆక్రమించి, ప్లాట్లను వేసి మూడవ పార్టీకి అమ్మివేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అదే భూమిలో ఆక్రమణదారులు స్థిరాస్థి వ్యాపారాన్ని నిర్వహిస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయితే, సదరు భూమిని తిరిగి తీసుకోవడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన దేవాదాయ శాఖా మాత్యులు (శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి)

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సబావత్ రాములు నాయక్ (నామినేటెడ్): అధ్యక్షా, మేము వేసే ప్రతి ప్రశ్నకు కరక్ట్‌గా సమాధానం రావడం లేదు. వరంగల్ జిల్లా లక్ష్మీపురం గ్రామంలో సర్వే నెం. 39 గత పది సంవత్సరాల క్రితం ఆకుల రాఘవేంద్రరావు, ఆకుల గోవింద రావు వారి పేరు మీద ఉన్న ఒక ఎకరా స్థలాన్ని గుడికి ఇవ్వడం జరిగింది. కానీ, ఈ భూమిని కొంతమంది బిల్డర్లు కలిసి ప్లాట్లు చేయడం జరిగింది. తేదీ జూలై 21న ఈనాడు పేపర్లో **"ఆలయ భూములను పరిరక్షించండి"** అని వచ్చింది మరియు **"గోవిందరాజు స్వామి ఆస్తులను కాపాడండి"** అంటూ సెప్టెంబరు, 15వ తేదీ 2009న వచ్చింది. కానీ, ప్రభుత్వం వారు అసలీ ప్రశ్న ఉత్పన్నం కాదని అంటున్నారు. **7-2-2009** లో ఆంధ్రజ్యోతిలో **"గోవిందరాజు దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని"** వచ్చింది. మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే – ఇవి సిటీ సెంటర్‌లో ఉన్న భూమి. దాన్ని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు ఈ భూమిని ప్లాట్లు చేసి ఇక్కడ ప్రభుత్వానికి గానీ, దేవాదాయ శాఖకు గానీ ఈ ఆస్తులను ఇవ్వకుండా చేస్తున్నారు. మీ ద్వారా మంత్రివర్యులకు కాపీని పంపిస్తూ, న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎమ్.ఎస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, హైదరాబాదులో మాసాబ్‌ట్యాంకు దగ్గర దేవాదాయ శాఖ వారి వెంకటేశ్వర స్వామి గుడి ఉన్నది. దాదాపు 3 ఎకరాల స్థలం ప్రైవేటు వ్యక్తుల కబ్జాలో ఉన్నది. కోర్టులో దేవాదాయ శాఖ గెలిచినప్పటికీ కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కోట్లాది రూపాయల విలువ గల స్థలాన్ని వెంటనే స్వాధీనం చేసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. మనకు చాలా ఉపయోగపడుతుంది. దానిని ప్రస్తుతం గ్యాస్ గోడౌన్‌కు లీజుకిచ్చారు. ఆ లీజు సమయం కూడా అయిపోయింది. వాళ్లు ఒక పైసా కూడా కట్టడం లేదు. దానిని ఏ విధంగా కాపాడతారో మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ప్రధానంగా రాములు నాయక్ గారు వేసిన ప్రశ్నలో సింపుల్‌గా లేదండీ, ఉత్పన్నం కాదండీ అని అన్నారు, కానీ ఈ అంశం చాలా సార్లు పత్రికలలో రావడం జరిగింది. గుడికి సంబంధించిన భూమి అన్యాక్రాంతమవుతున్నది. గతంలో నేను పార్లమెంటు సభ్యులుగా ఉన్నప్పుడు చాలాసార్లు ఉత్సవాలలో పాల్గొనడం జరిగింది. దయచేసి దానిపైన తక్షణమే విచారణ చేపట్టి పూర్వ వైభవం తీసుకురావలసిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి (దేవాదాయ మరియు న్యాయశాఖా మాత్యులు): అధ్యక్షా, గోవింద రాజ స్వామి దేవస్థానం కొండపైన వెలసిన స్వయంభూ క్షేత్రం. సదరు దేవస్థానానికి 5 ఎకరాల 25 కుంటల భూమి ఉన్నట్లు సర్వే నెం. 15/1 లో ఉన్నది. పై దేవస్థానం దేవాదాయ చట్టం ROC పథకం క్రింద రిజిష్టర్ కాబడింది. సహాయ కమీషనర్, వరంగల్ వారి పరిపాలనా పర్యవేక్షణలో ఈ భూమి ఉన్నట్లు మనకు ఆధారాలు ఉన్నాయి. అర్చకుల ద్వారా నిత్య ధూపదీప నైవేద్యాదులు జరుపబడుతున్నవి. కొండపైన సర్వే నెం. 15/1 ప్రకారం దేవస్థానంతోపాటుగా అర్చకులకు ఇతర సేవకులకు 8 ఇండ్లు కలవు. అదే విధంగా కాస్రా పహనీ వరంగల్ టౌన్ సర్వే నెం.39లో దేవస్థానానికి ఎటువంటి భూమి లేదు. వరంగల్ జిల్లా తహశీల్దార్ వారి నివేదిక ప్రకారంగా సర్వే నెం.39లో శ్రీ జగన్నాథుల చంద్రయ్య గారి పట్టాభూమి కలదు. కాబట్టివారు ఇచ్చిన సర్వే నెంబరులో ప్రైవేటు వ్యక్తులది. కాబట్టి ప్రస్తుతం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలోనే ఉన్నది. గౌరవ సభ్యులు చెప్పినట్లు దీనిపై భవిష్యత్తులో పూర్తిగా నిజనిర్ధారణ చేసి ఆ భూములను కాపాడడానికి దేవాదాయ శాఖ చూస్తుంది. సభ్యులు ప్రభాకర్ గారు చెప్పిన అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటాము.

**సీలేరు ప్రాజెక్టు వివాదాలపై ఇరు రాష్ట్రాల పరిష్కారం**

**ప్రశ్న నెం. 334 (20)** సర్వశ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, మహ్మద్ అలీ షబ్బీర్, ఎం.ఎస్. ప్రభాకర రావు ఎం.ఎల్.సి.లు, గౌరవ నీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమా చారం తెలియజేస్తారా;

(అ) ఖమ్మం జిల్లాలో ఉన్న సీలేరు జల విద్యుత్ ప్రాజెక్టుపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య యాజమాన్య వివాదం ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) సీలేరు ప్రాజెక్టు పై హక్కును సాధించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైనందున యాజమాన్య వివాదాన్ని పరిష్కరించడా నికి గోదావరి నది నిర్వహణ బోర్డు కేంద్ర ప్రమేయాన్ని కోరిందన్న విషయం కూడా వాస్తవమేనా ;

(ఇ) అయితే, సీలేరు ప్రాజెక్టుపై యాజమాన్య హక్కులను పొంద డానికి కేంద్రాన్ని ఒప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలే మిటి ?

గౌరవనీయులైన విద్యుత్ శాఖా మాత్యులు తరపున సాగునీరు, మార్కెటింగు, గనులు, భూగర్భ శాసన వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ టి.హరీష్ రావు)

(అ) అవునండీ.

(ఆ), (ఇ) కేంద్ర ప్రభుత్వ, కేంద్ర విద్యుత్తు అధికార సంస్థ ఛైర్ పర్సన్ అధ్యక్షతన ఒక ఉన్నత స్థాయి కమిటీ ఈ అంశాన్ని పరిశీలిస్తు న్నది.

శ్రీ టి. హరీష్‌రావు : వాస్తవానికి ఇది హైడల్ ప్రాజెక్ట్ అయినప్పటికీ కూడా ప్రశ్న విద్యుత్తు శాఖా మంత్రికి సంబంధించినది. అయినప్పటికీ గౌరవ సభ్యులకు ఏమైనా క్లారిఫికేషన్లు కావాలంటే ఇచ్చే ప్రయత్నం చేస్తాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సంబంధిత శాఖ కాకపోయినా సమాధానం చెప్పడానికి ముందుకు వచ్చారు. సంతోషం. పునర్విభజన చట్టంలో విద్యుత్తు పంపిణీకి సంబంధించి 53.89 మనకు ఉన్న రైట్ ఫుల్ షేర్. ఖమ్మం జిల్లాకు సంబంధించి నేను ఈటల రాజేందర్ గారికి చెప్పింది కూడా తెలంగాణా వచ్చి సంతోష పడాలా, ఖమ్మం జిల్లా ఏడు మండలాలు పోయి మూడు లక్షల మంది గిరిజనులు బాధలు పడి విద్యుత్తు ఇబ్బందులు పడుతుంటే బాధ పడాలా అనేది అర్థం కావడం లేదు. అనేక కుట్రలు జరిగి పక్క రాష్ట్రంతో, బూర్గంపాడు కూడా మాకే కావాలని లెటర్ వ్రాయడం అసలు లోయర్ సీలేరు ప్రాజెక్టు మాకు వచ్చింది కాబట్టి మీరెవరు అడగడానికి అని చెప్పడం తరువాత గోదావరి రివర్ మానేజ్‌మెంట్ బోర్డులో తెలంగాణాకు ఏం హక్కు? తెలంగాణాకు చెందిన ఏ ఒక్క ఆఫీసరు చీఫ్ సెక్రటరీ, ఇంజనీర్లు కానీ ఉండడానికి వీలు లేదని పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రానికి లెటర్ వ్రాయడం వంటివి మనకు బాధ కలిగిస్తున్నాయి. ఇది క్వశ్చన్ అవర్, సమాధానం మాత్రమే అని చూడకుండా దయచేసి మా నాయకులు లీడర్ ఆఫ్ అపోజిషన్ మొదటి రోజే చెప్పారు – నేషనల్ ఇంట్రెస్ట్, స్టేట్ ఇంట్రస్ట్ ఇష్యూ వచ్చినప్పుడు తెలంగాణాను ఇచ్చిన సోనియా గాంధీ గారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా తెలంగాణా హక్కులు, మన వాటాలు కాపాడుకునేందుకు ముందుంటుంది అనేది కూడా చెప్పారు. అది రికార్డులలో ఉన్నది. అదే స్పిరిట్‌తో నేను మాట్లాడుతున్నాను. గౌరవ మంత్రిగారు సంబంధిత మంత్రి కాకపోయినా ఆ దృక్పథంతో చూడాలని కోరుతున్నాను.

యథేచ్ఛగా బుల్డోజ్ చేస్తూ, కృష్ణపట్నం, హిందూజా అంశాలలో వాళ్లు చేసే డ్రామాలు లెక్కలు చెప్పకుండా సి.వో.డి. ట్రయల్ రన్ అని చెప్పి, బొగ్గు లేదని చెప్పి ఈ రోజు 700మంది రైతులు ఆత్మహత్యలు చేసుకునే క్రమంలో విద్యుత్తు కష్టాలు కూడా ఉన్నాయి. మనకు రావలసిన రైట్‌ఫుల్ విద్యుత్తు, పక్క రాష్ట్రాలనుండి పునర్విభజన చట్టం వల్ల మనకు రావలసిన నేపథ్యంలో ఈ ప్రాంతంలో ఆ నాయకుడి క్రింద పనిచేసే వాళ్లు లెటర్ వ్రాయండి అని అంటున్నారు. నాగార్జున సాగర్ జలాలను మన ప్రభుత్వం ఏ విధంగా అయితే మానవతా దృ క్పథంతో ఇచ్చిందో అదే కోణంలో మన హక్కు అయిన 53.89 వచ్చిన తరువాత ఇంకా తక్కువైతే అప్పుడు లెటర్ వ్రాసే పరిస్థితి వస్తుంది కానీ, ఇది మన హక్కు. పెద్దల సభ ద్వారా I want to move a resolution. కేంద్రప్రభుత్వం పెద్దన్న పాత్ర వహిస్తూ, చూసి కొట్లాడుకోండి అని వ్యవహరిస్తున్నది. I am sorry to say. ఒక రాజ్యాంగ విధిని నిర్వహించవలసిన కేంద్రప్రభుత్వం Constitutional representative Governor పరిష్కరించవలసిన నేపథ్యంలో ఈ రోజు ఎక్కడిదక్కడే అయిపోయింది. లోయర్ సీలేరు పక్కన పోయి మనకు రావలసిన 460 మె.వా. విద్యుదుత్పాదనలో మనకు రావలసిన వాటా 200మె.వా. పైన రావాలి. ఆ రకంగా రాకుండా ఉన్న నేపథ్యం ఉన్నది. సభ మొత్తానికి ఇందులో డిస్ప్యూట్ ఉంటుందని నేను అనుకోను. పునర్విభజన చట్టంలో పొందుపరచిన దానికి అనుగుణంగా అమలు జరగడం లేదు. విద్యుత్తు మనకు చాలా అవసరం. Power Generated at Lower Sileru to

Southern Regional dispatch centreకి వారు ఖచ్చితంగా SRLDCకి చెప్పాల్సిన అవసరం రాజ్యాంగ పరంగా, చట్ట పరంగా ఉంటే కూడా దాగుడుమూతలు ఆడుతున్నారు. మన ఇంజనీర్లు మీటింగ్‌కు వెడితే బుల్డోజ్ చేస్తున్నారు. మీకు చెప్పాల్సిన అవసరం మాకు లేదు. 7 మండలాలు మాతోపాటు వచ్చాయి. ఈ పునర్విభజన చట్టం కాకముందు నుండే లోయర్ సీలేరులో సంవత్సరానికి 11నెలలు విద్యుదుత్పాదన అవుతుంది. శ్రీశైలంలో కూడా ఆ విధంగా జరగదు. ఆ రకమైన బంగారు బాతు గుడ్లను తీసుకుని మీకు షేర్ లేదు అనే పరిస్థితి వచ్చింది. ఇది చాలా గంభీరమైన అంశం. గౌరవ మంత్రిగారికి, ప్రభుత్వానికి నేను మనవి చేసేదేమంటే మన రైట్ ఫుల్ షేర్ పొందడంలో ప్రభుత్వం చేసిన చర్యలేమిటి? ఇప్పటి వరకు తీసుకున్న కార్యక్రమాలు ఏమిటి? న్యాయపరమైన అంశాలేమిటి? కేంద్రప్రభుత్వానికి ఎన్ని సార్లు రిప్రజెంట్ చేశారు? అఖిల పక్షాన్ని పిలవండి. ఇంతకంటే ముఖ్యమైన అంశం ఏమిటి? డిజైన్ మార్చమని చెప్పరు. గందరగోళం అవుతుంది. ప్రాణహిత–చేవెళ్లకు రెండు రాష్ట్రాలకు కలిపి సర్వే చేస్తారు. మేమేం పాపం చేశాము అధ్యక్షా? మా మండలాలు మునిగిపోతుంటే నష్ట నివారణ చర్యలకు జాయింట్ సర్వే పక్క రాష్ట్రం, ఈ రాష్ట్రం మరియు కేంద్ర ప్రభుత్వం అంతా కలిసి ఎందుకు చేయరు? ఇదెక్కడి అన్యాయం, ఖమ్మం జిల్లా వివక్షకు గురికాబడాలా?

డార్జిలింగ్‌లో వచ్చిన వ్యవహారం రాకముందే జాగ్రత్త పడమని కోరుతున్నాను. స్వయం ప్రతిపత్తి నినాదాలు రాకముందే మా ప్రజలను కాపాడండి. మా విద్యుత్తు కష్టాలను తీర్చండి. తెలంగాణా విద్యుత్తు కష్టాలు తీరాలంటే తగిన చర్యలు తీసుకోవాలి. బుల్డోజ్ జరుగుతున్నది. కుట్ర జరుగుతున్నది. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి హోదాలో నాకందరూ సమానమేనని రెండు కళ్లు అని ఈ రోజు చెబుతున్నారు గానీ, లెక్క చెప్పరు, విద్యుత్తునివ్వరు. కేంద్రానికి లెటర్ పెడతారు. గోదావరి రివర్ మానేజ్‌మెంట్ బోర్డు అని చెబుతారు. దయచేసి దీనికి సమాధానం చెప్పాలి. తీసుకున్న చర్యలేమిటి? తీసుకోబోయే చర్యలు ఏమిటి? అఖిల పక్షాన్ని పిలుస్తారా? మన హక్కులను కాపాడుకొనే దానిలో అఖిలపక్షాన్ని కలుపుకుంటారా? లేదా? అని అడుగుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీ ద్వారా గౌరవ మంత్రిగారిని స్పష్టంగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను. అప్రకటిత విద్యుత్తు కోతలు, డిమాండ్ అండ్ సప్లై మధ్య గల వ్యత్యాసాల వల్ల మనకు వచ్చే నష్టాలకు మన రైట్ ఫుల్ షేర్‌కు అందరం కలిసి ఏం చేయాలన్నా మేము కాంగ్రెస్ పార్టీ సభ్యులం కలిసి రావడానికి సిద్ధంగా ఉన్నామని మనవి చేస్తున్నాను. తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా సోనియా గాంధీగారి నేతృత్వంలో మన అపోజిషన్ లీడర్ గారితో కలిసి కేంద్ర ప్రభుత్వం దగ్గర కూడా రిప్రజెంట్ చేద్దాము. ప్రభుత్వం కూడా ఎందుకు ఫెయిల్ అవుతున్నారని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు ఏదైతే ప్రశ్న లేవనెత్తారో, ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించారో దానికి పూర్తిగా తెలుగుదేశం పార్టీ తరపున పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే, వాస్తవంగా చట్టంలో ఏముంది. ఉదాహరణకు సీలేరు నుండి 53.89శాతం విద్యుత్ మన రాష్ట్రానికి రావాలి. హిందూజా, కృష్ణపట్నం నుండి మనకు రావాలి. రావాలని చట్టంలో ఉందా? చట్టంలో ఉంటే ప్రభుత్వం ఎందుకు ప్రశ్నించడం లేదు. ప్రశ్నించడానికి మమ్మల్ని కూడా కలుపుకుపోండి. ఏ ప్రభుత్వమైనా తెలుగుదేశం పార్టీ అక్కడున్నా, ఇక్కడున్నా, చంద్రబాబు నాయుడు అక్కడ చెప్పినా, ఇక్కడకు వచ్చి చెప్పినా. శ్రీ నారా చంద్రబాబు నాయుడు కూడా చట్టంలో ఉన్నదానిని ఇంప్లిమెంట్ చేస్తున్నామని అంటున్నారు. ఏదేమైనా కృష్ణపట్నంలో, హిందూజాలో మనకు హక్కు ఉందా? లేదా? అనే దానిమీద ఈ రాష్ట్రప్రభుత్వం క్లారిఫై ఇవ్వాల్సిన అవసరం ఉంది. సీలేరులో మనకు 53.89శాతం విద్యుత్ వస్తుందా? లేదా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉంది.

11.00 ఉ. మొన్న నాగార్జున సాగర్ జలాల గురించి మీరు చర్చ చేసారు. అప్పుడు గవర్నర్ గారి దగ్గర ఈ ముఖ్యమంత్రిగాని, ఆ ముఖ్యమంత్రిగాని, నలుగురు కలిసినప్పుడు ఈ చర్చ ఎందుకు రాలేదు? కాబట్టి మేము కూడా దీనిని చర్చించాలని అనుకుంటున్నాము. ఒకవేళ కృష్ణపట్నం నుంచి మన తెలంగాణకు కరెంటు రావలసి ఉంటే, ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ తరపున పోరాటానికి సిద్ధంగా ఉన్నాము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అడుగుదాం, అలాగే కేంద్రం కూడా ఈ సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదు. ఒకవేళ ఆంధ్రప్రదేశ్ పట్టించుకోకపోతే, మనం ఏం చేస్తున్నాం? ** మనం ఖాళీగా కూర్చున్నామా? చట్టం అమలు చేయాలని కేంద్రంపైన ఒత్తిడి తీసుకురాలేమా? కాబట్టి ఈ సమస్యని దారి మళ్లించి, రచ్చ పెట్టి, వివాదం చేయాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉండకూడదు. గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డిగారు ఏదైతే అడిగారో , దానికి పూర్తి స్థాయిలో నేను మద్దతు తెలుపుతున్నాను అధ్యక్షా.

(సభలో అంతరాయం)

అధ్యక్షా, గౌరవనీయులు శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఏమి లేఖ రాసారన్నది కాదు. మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏమి

---

* Withdrawn by the Member

చేస్తున్నది ? ఏడు మండలాలు రాకుండా చేసింది మీరు. కళ్లు మూసుకుని కూర్చున్నది మీరు. శ్రీ సుధాకరరెడ్డి గారు గొంతు చించుకొని అరుస్తుంటే, (సభలో కేకలు, అరుపులు చోటు చేసుకున్నాయి) మీలో స్పందన లేదు. తెలుగుదేశం పార్టీని అప్రతిష్టపాలు చేసే ప్రయత్నం చేస్తే ఎట్టి పరిస్థితుల్లో మేము సహించం.

శ్రీ టి. భానుప్రసాదరావు: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ *** నిన్ననే మహిళా దినోత్సవం జరుపుకున్నాం. వారిని కించపరిచే విధంగా గౌరవ సభ్యులు శ్రీ నర్సారెడ్డిగారు మాట్లాడారు. అందుకని వారు సభకి, మొత్తం మహిళాలోకానికి క్షమాపణ చెప్పి తీరాలి. అంతవరకు ఆయనకు మాట్లాడటానికి అర్హత లేదని మీ ద్వారా చెబుతున్నాను అధ్యక్షా.

శ్రీ డి. శ్రీనివాస్ (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఇది చాలా సున్నితమైన అంశం. దీనిమీద అన్ని పార్టీలు కలిసి తెలంగాణకు జరుగుతున్న నష్టాన్ని కాపాడుకోవలసిన అవసరం ఉంది. ఇది పద్ధతి కాదు. గౌరవసభ్యులు శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డిగారు ఒక ప్రశ్న అడిగారు. వారు ఆ ప్రాంతానికి చెందిన వారు కాబట్టి వారికి సమస్య గురించి బాగా తెలుసు. రాజ్యాంగబద్ధంగా దానిని మనం కాపాడుకోవలసిన అవసరం ఉంది. రాష్ట్ర విభజన చట్టం క్రింద ఏదైతే పొందుపరచి ఉందో ఆ ప్రకారం జరగవలసి ఉంది. కాని మోసం జరుగుతున్నది. గౌరవనీయులు శ్రీ చంద్రబాబు నాయుడు గారు లిఖిత పూర్వకంగా రాసారని శ్రీ సుధాకరరెడ్డిగారు చెబుతున్నారు. అది పంపించారు కూడా. నేను చేప్పదలచుకున్నది ఏమిటంటే whatever it is మన రాష్ట్ర అభివృద్ధి కోసం, కొత్త రాష్ట్ర ప్రయోజనాలను కాపాడవలసిన బాధ్యత మన అందరిమీదా ఉన్నది. ఇక్కడ ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర విషయం వచ్చినప్పుడు వారు మెత్తబడతారని నేను అనుకోవడం లేదు. వారు కూడా ప్రభుత్వానికి సహకరిస్తారనే భావనతో ఉన్నాను. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని, పరిష్కార మార్గం గురించి ఆలోచించాలి. భవిష్యత్తులో కూడా మేము అందరం పాలుపంచుకుని, సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడవలసిందే. అందరం కలిసి ఏ లెవెల్‌కైనా వెళదాం. లోయర్ సీలేరు గాని, మరింకేదైనా, ఈ రాష్ట్రానికి రావలసిన ప్రయోజనాలు మనం చేజార్చుకోవద్దు. దాని కొరకు అందరం ఒకటిగా పోరాడాలి. మనలో మనకు అభిప్రాయ భేదాలు ఉండకూడదు. ఇది పెద్దల సభ. ముఖ్యమయిన విషయాలలో సభ్యుల మధ్య భిన్నమైన అభిప్రాయాలు ఉండడం మంచిది కాదు. Let us all unanimously fight for it.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ సుధాకరరెడ్డి గారి ఆవేదనను అర్థం చేసుకున్నాను. ఖమ్మం జిల్లా బిడ్డగా, అక్కడి ప్రజలు ఎంత బాధపడుతున్నారో, అక్కడ పరిస్థితి ఏ రకంగా ఉందో వారు ప్రత్యక్షంగా చూసిన వ్యక్తి. అందుకని వారు ఆ రకంగా మాట్లాడటాన్ని నేను తప్పుపట్టడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సంతోషం మిగలక ముందే ఇక్కడ ప్రభుత్వం ఇంకా ఏర్పాటు కాకముందే, రాత్రికి రాత్రి ఏడు మండలాలను మొట్టమొదటి కేంద్ర కేబినెట్‌లోనే, ఖమ్మం జిల్లానుంచి వేరు చేసి, ఆంధ్రప్రదేశ్‌లో కలుపుతూ తీసుకున్నటువంటి నిర్ణయం, ఒక్క ఖమ్మం జిల్లా ప్రజలనే కాదు, మొత్తం తెలంగాణ అంతా ఏకమై వ్యతిరేకించడం జరిగింది. అందరినీ బాధపరిచింది, గాయపరిచింది. మీరు పోలవరం కట్టుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం అడ్డంకిగా ఉంటుందని, ఆ ఏడు మండలాల ప్రజలు, ఉద్యోగులు, మహిళలు, అందరూ మేము తెలంగాణలోనే ఉంటామని అంటూ, ధర్నాలు, రాస్తారోకోలు, బంద్‌లు నిర్వహించినప్పటికి, పక్క రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కేంద్రంలో భాగస్వామి కావడంతో, రాత్రికి రాత్రి ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. లోయర్ సీలేరు అనేటటువంటిది చాలా ముఖ్యమైన హైడెల్ ప్రాజెక్టు. అప్పర్ సీలేర్, లోయర్ సీలేర్ , డొంకరాయి, ఆ మూడు కలిపి 725 MW. సామర్థ్యం. దాదాపు 10, 15 పైసల వ్యయంతో ఒక యూనిట్ విద్యుత్ ని అత్యంత చౌకగా తయారుచేయవచ్చు. (44 పైసలుగా గౌరవసభ్యుల నుంచి క్లారిఫికేషన్ వచ్చింది).

ఆ విధంగా ఏడు మండలాలను కలుపుకోవడం వల్ల, తెలంగాణకు దక్కిన హైడల్ పవర్ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌లో కలిసిపోయింది. 53.89 శాతం విద్యుత్తు తెలంగాణకు ఇవ్వాలని విభజన చట్టంలో చాలా స్పష్టంగా చెప్పారు. రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ నిష్పత్తిని నిర్ణయం చేయడం జరిగింది. దీనికి సంబంధించి మనం గతంలో శాసన మండలిలో ఒక తీర్మానం చేసాం, అలాగే శాసన సభలో ఒక తీర్మానం చేసాం. దానిని గౌరవ ముఖ్య మంత్రిగారే ప్రతిపాదించారు. బేషరతుగా తెలంగాణాకు రావలసిన 53.89 శాతం కరెంటును తెలంగాణకు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. అంతేకాకుండా మన ఇంజనీర్లు కూడా ప్రయత్నించారు. ఈ అంశం గోదావరి బోర్డు మేనేజ్‌మెంటులో ఉంటుంది. ఈ అంశాన్ని మన ఇంజనీర్ ఇన్ ఛీఫ్ గారు గట్టిగా లేవనెత్తారు. ఎన్నో ఉత్తరాలు కూడా రాయడం జరిగింది. ఎంతో కరస్పాండెన్సు జరిగింది. మినిస్ట్రీ ఆఫ్ పవర్,

* Withdrawn by the Member

సెంట్రల్ ఎలక్ట్రిసిటి అథారిటి వారు ఒక కమిటిపేసి దీనిని తేల్చాలని ఆదేశించింది. వారు డిసెంబరు 2014 లో డ్రాఫ్ట్ రిపోర్టు కూడా ఇచ్చారు. ఇది ప్రిలిమినరీ రిపోర్టు మాత్రమే, ఫైనల్ రిపోర్టు ఇంకా ఇవ్వలేదు. చాలా సందర్భాలలో మినిస్ట్రీ ఆఫ్ పవర్ నుంచి, గోదావరి బోర్డు నుంచి ఆంధ్రప్రదేశ్‌కు లెటర్సు పెళ్లాయి. మీరు ఈ కరెంటును సెంట్రల్ లోడ్ డిస్పాచ్ సెక్షనుకు వెంటనే అప్‌లోడ్ చెయ్యండి అంటే అసలు లోడే చెయ్యట్లేదు, ఆ వివరాలే ఇవ్వట్లేదు. ఏకపక్షంగా కరెంటు మొత్తాన్ని వాళ్లే వాడుకునే ప్రయత్నం చేస్తూ ఉంటే, ఇఉఅ తప్పు పట్టింది, గోదావరి బోర్డునుంచి, మినిస్ట్రీ ఆఫ్ పవర్ నుంచి అడిగారు. కాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదేమీ పట్టించుకోకుండా, ఏకపక్షంగా విద్యుత్తును వాడుకుంటూ తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నది. దీనిమీద మన రాష్ట్రానికి, కేంద్ర ప్రభుత్వానికి అనేక ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి.

కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిగారిని నేను కూడా కలిసి మాట్లాడటం జరిగింది. మన గౌరవ ముఖ్యమంత్రిగారు గౌరవ ప్రధానమంత్రిగారితో కూడా మాట్లాడారు. We are pursuing the matter with the Centre. అయినప్పటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మనకు ఇవ్వవలసిన న్యాయమైన వాటాను ఇవ్వడానికి ముందుకు రాకపోవడం, విభజన హక్కు చట్టం లో కొన్ని అంశాలు పొందుపరచారు. ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు హైదరాబాద్‌లో ఉంటారు, వారికి సెక్రటేరియట్ ఇచ్చాం, ఆఫీసుకి గెస్ట్‌హౌస్ ఇచ్చాం. అలా మనం వారిని గౌరవించాం. అదే చట్టంలో ఏం చెప్పారు? మనకి 53 శాతం పైన కరెంటు ఇవ్వాలని చెప్పారు. దానిని గౌరవించవలసిన బాధ్యత వారిమీద ఉంది. దానికి దరఖాస్తు పెట్టవలసిన అవసరం, దండం పెట్టవలసిన అవసరం లేదు. శాసన సభ, శాసన మండలి రెండు చోట్ల ఏకగ్రీవ తీర్మానాలు కూడా చేసాయి. అయినా ముందుకు రాలేదు. CEA మందలించింది. మీరు పవర్‌ను ఎందుకు షెడ్యూల్ చేయటం లేదు, వెంటనే షెడ్యూల్ చేయమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని, ఆంధ్రప్రదేశ్ GENCO ని ఆదేశించడం జరిగింది. దానిని కూడా వారు ఖాతరు చేయలేదు. దీనిపైన కోర్టుకి పెళ్లాలనే ఆలోచన తెలంగాణ ప్రభుత్వానికి ఉన్నది. న్యాయవాదులతో ఇటు రాష్ట్రస్థాయిలో, అటు జాతీయస్థాయిలో చర్చలు చేస్తున్నాము. తప్పకుండా అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని నేను మీద్వారా మనవి చేస్తున్నాను అధ్యక్షా.

గౌరవ సభ్యులు శ్రీ నర్సారెడ్డిగారు *** అని అనడం, దానికి మరొక గౌరవ సభ్యులు క్షమాపణ చెప్పాలని అనడం జరిగింది. నిన్ననే అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నాం. *** అనేదే మీ తెలుగుదేశం విధానమా? బేషరతుగా క్షమాపణ చెప్పి, ఆవేశంలో పొరపాటున మాట్లాడానని అంటే అది మీ హుందాతనాన్ని చాటుతుంది. లేదు మా తెలుగుదేశం విధానమే ఇది అంటే దానిని మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను. అది మీ ఇష్టం. నిన్న కూడా శాసన సభలో గవర్నర్ గారి బడ్జెట్ ప్రసంగం సందర్భంలో జాతీయగీతం వెలువడుతున్నప్పుడు బల్లలు ఎక్కి నిలబడిన వారు క్షమాపణ చెప్పాలని చెప్పాం. ఆ మీటింగులో గౌరవనీయులు శ్రీ డి. శ్రీనివాస్ గారు, సుధాకర్ రెడ్డిగారితో పాటు ఇంకా చాలామంది పెద్దలున్నారు. రికార్డులు చూసిన తరువాత ఇంకా ఎవరైనా బల్లలు ఎక్కిన వారుంటే వారు కూడా క్షమాపణ చెప్పాలి. సభలో గౌరవ స్పీకరు గారు నాలుగుసార్లు మైకు ఇచ్చి, క్షమాపణ చెప్పమని కోరారు. అయినా మేము చెప్పము అని అంటే, జాతీయగీతాన్ని గౌరవించే సంస్కృతి ఆ పార్టీకి ఉందా అని అనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ చాలా హుందాగా తన గౌరవాన్ని నిలబెట్టుకున్నది. తెలుగుదేశం సభ్యులు మటుకు మహిళల్ని అగౌరవపరుస్తాం, జాతీయగీతాన్ని అగౌరవపరుస్తాం అంటారు. అది వారి విజ్ఞత.

*** అదే తెలుగుదేశం పార్టీ విధానం అది వారి విజ్ఞత. I will leave it to you. క్షమాపణ చెబితే అది వారి హుందాతనం. (1) Disrespect to the Constitutional Authorities (2) Violation of Oath under Constitution (3) Breach of Privilege under Prevention of Insult to National Honour Act, 1971. నాలుగు రకాలైన వయొలేషన్స్‌కి పాల్పడి, బయటకు పెళ్లి మా గొంతు నొక్కుతున్నారని చెబుతున్నారు. వాస్తవానికి ఆ అవసరం మాకు లేదు. మహారాష్ట్ర శాసనసభలో ఏం జరిగింది? గవర్నరు గారి మీద దాడి చేసినందుకు రెండు సంవత్సరాల పాటు సభ్యులని సస్పెండ్ చేసారు. ఏడాది దాకా రెవ్యూ లేదని చెప్పారు. జాతీయగీతాన్ని అవమానపరిస్తే, మూడు సంవత్సరాల జైలు శిక్ష. మేము అటువంటి కఠినమైన నిర్ణయాలు తీసుకోలేదు. జైలు శిక్షవేయాలనో, రెండేళ్లపాటు బహిష్కరించాలనో అటువంటివి చేయలేదు. కేవలం వారిని ఒక సెషన్‌కి మాత్రమే సస్పెండ్ చేసాము. అదికూడా నాలుగుసార్లు అవకాశమిచ్చి, క్షమాపణ చెప్పమని అడిగాము. అప్పుడుకూడా వారు చెప్పకపోవడంతో, తప్పనిసరి పరిస్థితుల్లో , విలువలు కాపాడడం కోసం చేసాం. జాతీయగీతం పట్ల గౌరవాన్ని కాపాడడం కోసం, సభకు ఉండే హుందాతనాన్ని నిలబెట్టడం కోసం ఆ చర్య తీసుకున్నాము.

**Expunged as ordered by the Chair

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, గౌరవమంత్రిగారు సబ్జెక్టు డైవర్ట్ చేసే ప్రయత్నం చేసారు. వారంటే మాకు చాలా గౌరవం . అమోఘమైన తెలివితేటలు గల వ్యక్తి వారు. మహిళల పట్ల వేరే ఉద్దేశ్యం లేదు. కోపంలో మాట్లాడేటప్పుడు అదొక ఆనవాయితీగా వస్తుంది. ఇక్కడ మహిళలు ఎవరూ లేరు. అయినా ఒకవేళ నా మాటలతో వారిని నొప్పించి ఉంటే, క్షమించమని అడుగుతున్నాను. ఇక చర్చలోకి వస్తే, మనకి రావలసిన 53.82 శాతం కరెంటు వస్తున్నదా, రావటం లేదా ? మేము ఏమి కోరుతున్నామంటే 53 శాతంకి లోపల ఉన్న కరెంటుని మేము అడగటం లేదు. ఇది మన రాష్ట్రానికి రావలసిన హక్కు. చాలా స్పష్టంగా చెబుతున్నాము. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువద్దాం. కృష్ణపట్నం, సీలేరు, హిందుజా వీటినుంచి విద్యుత్తు మనకు రావలసిన హక్కు ఉన్నదా, లేదా? దానికి గౌరవ మంత్రి గారు సమాధానం చెప్పలేదు. అది మనకు చట్టంలో ఉంటే, ఈ ప్రభుత్వం, ఆ ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదు? కేంద్రం మీద ఎందుకు ఒత్తిడి తేవడం లేదు? ఆ విషయాన్నే నేను ప్రశ్నిస్తున్నా. 53.82 లోపు కరెంటుని ఎవరిని అడగవలసిన అవసరం, ఎవరిని బతిమిలాడవలసిన అవసరం లేదు. అది మన హక్కు. పోరాడి తెచ్చుకోవాలి. అదనంగా ఈ రాష్ట్రానికి కరెంటు కావాలనుకుంటే మనం ఎక్కడో దేశం అంతా తిరుగుతున్నాము. పక్క రాష్ట్రాన్ని అడగండి. అయితే రెండు అంశాలని కలిపి మాట్లాడి, గందరగోళం చేస్తున్నారు. మేము కృష్ణపట్నం గురించి, సీలేరు గురించి, హిందుజా గురించి ఆ ప్రభుత్వాన్ని అడగమనటం లేదు. ఇప్పుడు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కరెంటు గురించిగాని, నీళ్ల విషయం గురించి గాని, ఏదున్నా అఖిలపక్షం పెట్టండి. ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి తెలుగుదేశం పార్టీ సహకరిస్తుందని చెబుతున్నాను అధ్యక్షా.

శ్రీ టి.హరీష్ రావు: అధ్యక్షా, సమస్యని సృష్టించింది ఆ తెలుగుదేశం పార్టీ. ఈ తెలుగుదేశం పార్టీనేమో 53.82శాతానికి కట్టుబడి ఉంటామని చెబుతున్నది. వీరేమో ఆ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రబాబునాయుడు గారే మా నాయకుడు అని మొన్న వరంగల్‌లో, కరీంనగర్‌లో మీటింగులు పెట్టి చెప్పారు. ఆ నాయకుడే తెలంగాణకు ఇవ్వవలసిన 53.82 శాతం కరెంటు ఇవ్వడం లేదు. ఇది నేను చెప్పడం లేదు. జగమెరిగిన సత్యం. మన రాష్ట్రంలో అందరికి తెలుసు.

11.20 ఉ. ఇదేమిటో మాకు అర్థం కాక నవ్వుకోవలసిన పరిస్థితి వచ్చింది. ఇది విద్యుత్ శాఖామంత్రికి సంబంధించిన విషయం . నేను ఇరిగేషన్ శాఖా మంత్రిని. ఈ వివరాలకు సంబంధించి నేను ప్రిపేర్ కాలేదు. మీరు షార్ట్ డిస్కషన్ క్రింద చేపడితే పూర్తి వివరాలత సమాధానం చెబుతాం. 53.89శాతం కరెంటు రావడం లేదని తెలంగాణ ప్రభుత్వం ప్రశ్నించింది. కావాలంటే ఒకసారి చదివి వినిపిస్తాను. ఎన్ని ఉత్తరాలు ఏఏ డేట్లలో రాశామో చెబుతాను.

మిస్టర్ ఛైర్మన్: ఈ అంశాన్ని షార్ట్ డిస్కషన్ క్రింద టేకప్ చేద్దాం

శ్రీ టి.హరీష్‌రావు: మాకు అభ్యంతరం లేదు. కరెంటు ఇవ్వని మాట వాస్తవం. తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నం చేసింది. గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు అడిగినట్లుగా దీని మీద ఫర్దర్‌గా ఏమి చేయాలో పరిశీలిస్తున్నాం. కేంద్రం మీద, పొరుగు రాష్ట్రం మీద ఒత్తిడి పెంచడానికి పొలిటికల్‌గా ఆల్ పార్టీ మీటింగు నిర్వహించడం, డెలిగేషన్ తీసుకెళ్లడం, అవసరమైతే కోర్టుకు వెళ్లడమా తదితర అన్ని ప్రయత్నాలను తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలియజేస్తున్నాను.

## సభా కార్యక్రమం

## <u>వాయిదా తీర్మానాల తిరస్కరణ గురించి</u>

మిస్టర్ ఛైర్మన్: క్వశ్చన్ అవర్ పూర్తయింది. గౌరవ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాలు ....

1. శ్రీయుతులు డి.శ్రీనివాస్ మరియు ఇతరులు.. పార్టీ ఫిరాయింపుల చట్టం క్రింద ఇచ్చిన అనర్హతా పిటిషన్‌పై తగు చర్యలు తీసుకోవడంపై చర్చించాలని ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైంది.

2. శ్రీయుతులు అరికెల నర్సారెడ్డి మరియు పోట్ల నాగేశ్వరరావు... మంత్రి మండలి సభ్యులపై భూమికి సంబంధించి ఒక వార్తాపత్రికలో వచ్చిన కథనంపై చర్చించాలని ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైంది.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, ఇక్కడొక genuine issue ఉంది. మేము మీకు చాలాసార్లు పిటిషన్స్ ఇవ్వడం జరిగింది. వాటిపై మీరు ఏమి చర్యలు తీసుకున్నారో మాకు తెలియదు కానీ సభ్యుల టర్మ్ కూడా అయిపోతోంది. ఇదొకచెడ్డ సాంప్రదాయంగా నిలబడిపోతుంది. మీరు ఈ విషయంపై స్పందించాలని కోర్టు కూడా డైరెక్షన్ ఇచ్చింది. దీనిపై తొందరగా చర్యలు తీసుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని, విలువలను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌కి sanctity ఉండదు, Anti-defection Lawకి, Constitutionకి, sanctity ఉండదు. ఆవిధంగా sanctity లేకుండా పోవడం కరెక్టు కాదు. కాబట్టి దీని మీద వెంటనే మీరు స్పందించి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: తప్పకుండా . టీ విరామం కొరకు సభను పదిహేను నిముషాల పాటు వాయిదా వేయడమైంది.

(The House, then adjourned for tea break for 15 minutes at 11.43 a.m.)

11.40 ఉ.

***

(After tea break, the House reassembled at 11.47 a.m. with the Hon'ble Chairman in the Chair)

MR. CHAIRMAN: I have an announcement to make.

ANNOUNCEMENT

I am to announce to the House that working lunch has been arranged at 1.30 p.m. today for the Honourable Ministers and Honourable Members in the Dining Hall. All the Members are requested to participate in the working Lunch. The Press persons are also invited for the lunch.

## గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగం మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే, గవర్నరు గారి ప్రసంగం నచ్చినా నచ్చకున్నా ధన్యవాదాలు తెలియజేయడం అనేది సభ సంప్రదాయం. గవర్నర్ ప్రసంగం అనేది 60 సంవత్సరాల తెలంగాణ కల. 60 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రం కావాలని అనేకమంది ఆత్మబలిదానం చేసి ఎందరో మహానుభావులు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్న విషయం మనందరికి తెలుసు. తెలంగాణ రాష్ట్రంలో, కేసిఆర్ గారి నాయకత్వంలో మొట్టమొదటగా టిఆర్ఎస్ ప్రభుత్వం రావడం. రాష్ట్రం వచ్చిన తరువాత ఒక గవర్నర్ ప్రసంగం అయింది. ఒక బడ్జెట్ సమావేశం, దానిమీద రిప్లై కూడా అయింది.

ఆరోజు ఉన్నటువంటి పరిస్థితి ఏమంటే, కొత్త రాష్ట్రం వచ్చింది సమయం లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి అనేక ఆలోచనలు ఉన్నప్పటికీ కూడా మేము అన్నీ కూడా బడ్జెట్‌లో ప్రతిబింబించలేమని చెప్పి తేలేకపోతున్నామని చెప్పిన విషయం మీద అందరం కూడా మాట్లాడుకున్నాం. కనీసం ఈ గవర్నర్ గారి ప్రసంగంలోనైనా తెలంగాణ ప్రజల 60 సంవత్సరాల కలని పొందుపరుస్తారని మేము ఆశించాం. ఆశించిన మేరకు గవర్నర్ గారి ప్రసంగం లేకపోవడం కొంత బాధాకరం. గత ప్రసంగం ఎలా ఉండెనో, అదే ప్రసంగాన్ని తేదీలు మార్చి పెట్టినట్లుగా ఉంది. తొమ్మిది నెలల కాలంలో ఆ బడ్జెట్‌కి, ఈ బడ్జెట్‌కి కొంత మార్పు వస్తుందని మేము అనుకున్నాం. కానీ ఆమేరకు గవర్నర్ గారి ప్రసంగం మమ్మల్ని సంతృప్తి పరచలేదని నా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను.

రాష్ట్రంలో అనేక సమస్యలున్నాయి. ముఖ్యంగా కరువు పరిస్థితి ఉంది. ఏ జిల్లాలో వర్షాలు లేవు. విద్యుత్ సరఫరా సరిగా లేక పంటలన్నీ ఎండిపోయాయి. రాష్ట్రమంతా కరువుతో కొట్టుమిట్టాడుతోంది. రాష్ట్రంలోని 10 జిల్లాల్నీ కూడా కరువు జిల్లాలుగా ప్రకటించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి సందర్భంలో కొన్ని జిల్లాలైనా, మండలాలైనా, గ్రామాలైనా కరువు ప్రాంతాలుగా ప్రకటిస్తారని మేము ఆశించాము. ఎక్కడ కూడా కరువు జిల్లాలుగా ప్రకటించినటువంటి దాఖలాలు గవర్నరు గారి ప్రసంగంలో లేకపోవడం అనేది చాలా బాధ కలిగిస్తుంది. కనీసం రేపు ప్రవేశపెట్టేటువంటి బడ్జెట్‌లోనైనా కరువు జిల్లాలను గుర్తించి, వాటికి కొంత నిధులు కేటాయిస్తారని నేను ఆశిస్తున్నాను. కనీసం కరువు జిల్లాల మీద సమీక్ష జరపకపోవడం అనేది ప్రభుత్వ నిర్లక్ష్యంగా భావిస్తున్నాను. ప్రభుత్వానికి సమీక్ష జరపాలన్న ఆలోచన ఉన్నట్లుగా కూడా ఎక్కడా కనబడడం లేదు. కనీసం కనబడకపోయినా, ఎక్కడా ప్రకటనలు రాకపోయినా, మాకు సమాచారం రాకపోయినా, ఇవన్నీ కూడా గవర్నర్ గారి ప్రసంగంలో చూసుకోవచ్చని మేము భావించాం. కానీ అలా లేనందుకు నేను చింతిస్తున్నాను.

రాష్ట్రంలో దాదాపు 52శాతం రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. రాష్ట్రంలో 1,64,000కోట్ల ఎకరాలు సాగు భూమి ఉందన్నారు. కనీసం 50వేల ఎకరాలు కూడా పండించే పరిస్థితిలో ఈ రాష్ట్రం లేదు కాబట్టి కరువు జిల్లాలుగా ప్రకటిస్తారేమో అని మా ఆలోచన ఉండింది. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం దానిమీద శ్రద్ధ వహించి రెండు, మూడు రోజుల్లో కరువు జిల్లాలను గుర్తించి వాటికి ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని నేను ఆశిస్తున్నాను. ఒక విచిత్రమైన పరిస్థితి ఏమంటే, గరీబ్ ప్రజలున్నారు, అమీర్ రాష్ట్రం అయిపోయింది. దేశంలోని ముందున్న రాష్ట్రాల్లో మన రాష్ట్రం రెండు, మూడవ స్థానంలో ఉందని ఒక దిక్కు సంతోషిస్తున్నాము. కానీ, రాష్ట్రంలో ప్రజలు మాత్రం గరీబీలు అయిపోయారు. కానీ లెక్కల్లో మాత్రం ప్రజలు అమీరులని చూపిస్తున్నారు.

గత బడ్జెట్‌లో దేశంలో 73వేల తలసరి ఆదాయం ఉంటే, మన రాష్ట్రంలో 95వేలు తలసరి ఆదాయం చూపించారు. పోయినసారి

రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు సరిగా చూసుకోలేదేమో అని అనుకున్నాం, కానీ ఈరోజు కూడా గవర్నర్ గారి ప్రసంగంలో తలసరి ఆదాయం రూ.1,03,089 ఉందని చూపించారు. ఇంత తలసరి ఆదాయం రాష్ట్రంలో వస్తుందని నేను ఊహించడం లేదు. పక్క రాష్ట్రంలో ఉంటే ఉండవచ్చు గాని, దేశమైతే దీనికి రీచ్ కాదని నేను అనుకుంటున్నాను. రేపు ప్రవేశపెట్టబోయే బడ్జెట్ ప్రసంగంలో ఆ లెక్కలు కూడా చెబుతారని నేను ఆశిస్తున్నాను. ఇలా రాష్ట్రం, ప్రజలు ధనికులయ్యారు గాని, కష్టాలు మాత్రం ఎక్కడివి అక్కడే ఉండిపోయాయి. దానికి ఉదాహరణగా ఇప్పుడు మనం పింఛనులు ఇస్తున్నాము. కాబట్టి మన రాష్ట్రంలో ఇంత ఆర్థిక స్తోమత ఉందని నేను వ్యక్తిగతంగా భావించడం లేదు.

మొదటగా రాష్ట్రం ఏర్పడినప్పుడు గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ ఇస్తామన్నారు. మైనారిటీలకు కూడా 12శాతం ఇస్తామన్నారు. గత బడ్జెట్‌లో మేము ఊహించాము. కానీ, ప్రభుత్వం ఏర్పడిన రెండు, మూడు మాసాల్లో బడ్జెట్ వచ్చింది కాబట్టి, చేయలేదని అనుకున్నాము. ఇది సాధ్యం అవుతుందో, కాదో అని ప్రతిపక్షాలు అనుకున్నప్పుడు ఖచ్చితంగా ఈ రిజర్వేషన్లు సాధిస్తామని చెప్పినటువంటి ఈ ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాల వరకు కూడా ఇంకేమి తేల్చకపోవడమనేది చాలా దురదృష్టకరం. ఒకవేళ 12 శాతం రిజర్వేషన్స్ కనుక వస్తే ప్రతి ఇంటికో ఉద్యోగం వస్తుందని, తద్వారా ఆర్థికంగా బలపడుతామని గిరిజనులు, మైనారిటీ సోదరులు ఆలోచిస్తున్నారు. కానీ వారి ఆశ ఇప్పటికైతే భంగమైందని భావించవచ్చు. అందుకని గవర్నరు గారి ప్రసంగంలో 12 శాతం రిజర్వేషన్ ఇస్తున్నట్లుగా ఎక్కడా కూడా చెప్పకపోవడం బాధకలిగిస్తుంది.

మొన్నటిదాకా మేము ఏమనుకున్నామంటే ఈ ప్రభుత్వానికి ఇంకా 9 మాసాలు నిండలేదు. ఎందుకంటే దేనికైనా 9 మాసాలు అనేది బెంచ్ మార్కు. తొమ్మిది మాసాలు నిండితే డెలివరి అవుతుందేమో అనే మాటను చెప్పుకుంటూ వచ్చాం. ఇప్పటికైనా ఈ ప్రభుత్వానికి 9మాసాలు నిండాయి కాబట్టి, ఇప్పటికైనా రిజర్వేషన్ల మీద నిర్ణయం తీసుకుంటుందేమో అని భావించాను. కానీ, అలా జరగలేదు.

ఇకపోతే, దళితులకు మూడెకరాల భూమి అన్నారు. దానికి మేము ప్రభుత్వాన్ని అభినందించాం. ఎందుకంటే, పేద ప్రజలు గ్రామాల్లో జీతాల మీద బ్రతుకుతున్నారు. వారికి భూమి లేక ఇబ్బందిపడుతున్నారు. కాబట్టి, ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందని అనుకున్నాం. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడినటువంటి దళిత కుటుంబాలకు మూడెకరాల భూమి ఇస్తూ, బోరు, మోటర్లు వేస్తే కనీసం ఆ కుటుంబాలు బాగుపడుతాయని ఆశించాం. గత బడ్జెట్‌లో లేదు. ఈబడ్జెట్‌లోనైనా నిధులు కేటాయిస్తుందని భావించాము. కానీ ఎక్కడా కూడా ఈ కార్యక్రమాలు మొదలైనటువంటి సందర్భాలు లేవు. కేవలం ఆగస్టు 15 సందర్భంగా గోల్కొండ ఖిల్లా క్రింద గౌరవ ముఖ్యమంత్రి గారితో 579 మంది లబ్ధిదారులకు మూడెకరాల సర్టిఫికెట్స్ ఇచ్చినట్లు సమాచారాన్ని ఇస్తున్నారు. కానీ కొన్ని లక్షలమంది దళితులు దీని గురించి ఎదురు చూస్తున్నారు. ఈరోజు నియోజకవర్గానికి ఒక గ్రామాన్ని ఎంచుకున్నారు. ఆ గ్రామానికి ఒక పైలెట్ ప్రాజెక్టును తీసుకువచ్చారు. ఆ పైలెట్ ప్రాజెక్టు ఏమైపోయింది. భూములు కొన్నారా? ఒకవేల కొంటే, కనీసం లబ్ధిదారులకు ఏమైనా ఇచ్చారా? గవర్నర్ గారి ప్రసంగంలో అటువంటి వివరాలు ఏమీ లేవు. కానీ, బడ్జెట్‌లోనైనా ఏమైనా చెబుతారని ఆశిస్తున్నాను. ఒకవేళ భూమి దొరకకపోతే కనీసం ఆ కుటుంబానికి కనీసం ఐదు లక్షల రూపాయల తోడ్పాటును ఇచ్చి ఆదరిస్తారని ఆశిస్తున్నాను. ఎందుకంటే ప్రభుత్వం భూమి దొరకడం లేదనే ప్రయత్నం చేస్తుందేమో అన్న అనుమానం మాకు వస్తుంది. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో ఎక్కడా కూడా భూముల పంపిణీపై చర్చ లేదు. పైలెట్ ప్రాజెక్టును గాలికి వదిలివేశారన్న భావన వస్తుంది. అందుకని ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమిని అందజేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉందని నేను భావిస్తున్నాను. దీనికి కూడా మేము చింతిస్తున్నాం.

పింఛన్ల విషయానికి వస్తే, ఈ ప్రభుత్వం రూ.1000/- ఇస్తుంది, ఖచ్చితంగా దీనికి నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కానీ, అనుకున్నమేరకు మీరు పింఛన్లు ఇవ్వలేకపోతున్నారు. ఒకరు చస్తే గాని ఇంకొకరికి పింఛను రాదని గత ప్రభుత్వాల్ని మీరు హేళన చేశారు. మేము దానికేమి బాధపడడం లేదు. ఆరోజు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రూ.70/- ఇవ్వడం జరిగింది. నిన్నటిదాకా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు రూ.200/- ఇవ్వడం జరిగింది.

**12.00 మ.**

అధ్యక్షా, వృద్ధాప్య పింఛన్లు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రూ.70 ఇవ్వడం జరిగింది. ఆ తరువాత నిన్నటి దాకా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రూ.200 ఇవ్వడం జరిగింది. ఆ డబ్బుతో వారికి ఆ నాటి ధరలకు అనుగుణంగా జీవించడానికి సరిపోయేది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ మొత్తాన్ని వెయ్యిరూపాయలకి పెంచడం మంచి విషయమే అయినప్పటికి, ప్రస్తుత ధరలకి ఆ డబ్బు ఏ మాత్రం సరిపోదు. అయినా కాని ఈ రాష్ట్రప్రభుత్వాన్ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

కాని, ఈ రోజు భార్య ఉంటే భర్తకు ఇవ్వలేకపోతున్నారు. భార్యాభర్తలు ఇద్దరూ ముసలివాళ్లయిపోతే, ఒక్కళ్లకే ఇస్తున్నారు. అత్తకి ఇస్తుంటే, కోడలికి తీసేస్తున్నారు. అర్హులైన వారు ఎంతమంది ఉంటే కుటుంబంలో అంతమందికి ఇస్తామని గవర్నర్‌గారి ప్రసంగంలో చెబుతారని ఆశించాము. ఆ విషయం చెప్పకపోవడం దురదృష్టకరం. బీడీ కార్మికుల గురించి మన గౌరవనీయులు ఆర్థికమంత్రిగారికి బాగా తెలుసు. మన రాష్ట్రంలో మొత్తం తొమ్మిది లక్షల మంది బీడీ కార్మికులు ఉండగా, నిజామాబాద్ మరియు కరీంనగర్ రెండు జిల్లాలలోనే ఏడు లక్షల మంది ఉన్నారు. రాష్ట్రంలో ఉన్న మొత్తం తొమ్మిది లక్షల మంది బీడీ కార్మికులకి వెయ్యి రూపాయల పింఛన్లు అందుతాయని ఆశించాం. కాని, మా నిజామాబాద్ జిల్లాలో మూడున్నర లక్షల మంది బీడీ కార్మికులు ఉంటే, ఏభైవేల మందికి మాత్రమే పింఛన్లు ఇచ్చి, చేతులు దులుపుకున్నారు.

గవర్నర్ గారి ప్రసంగంలో ఈ విషయం పై ఎలాంటి ప్రస్తావన లేకపోవడం బాధ కలిగిస్తున్నది. గృహ నిర్మాణం విషయానికి వస్తే, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు, పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ ప్రజలందరికి కల్పించాలనే ఆశయంతో, స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు అంతకుముందెన్నడూ వినని పక్కా ఇళ్ల నిర్మాణం అనే బృహత్తర కార్యక్రమం చేపట్టారు. ఆ రోజుల్లో మేము ఆరువేల రూపాయలు ఒక్కో ఇంటికి ఇవ్వగా, పదివేల రూపాయల వ్యయంతో ఇల్లు పూర్తయిపోయింది. నిన్నటి వరకు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అర్వై వేల రూపాయల వరకు ఇచ్చింది. SCలకు అర్వైవేల చొప్పున, BCలకు నలభైవేల రూపాయల చొప్పున ఇచ్చింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్వై వేలు, నలభై వేలు ఇస్తే ఇల్లు పూర్తయిపోతుందా, అంతా బోగస్ అయిపోతున్నది, అని చెప్పి, డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తాం, 125 గజాల స్థలం కొంటాం అనే విషయం చెప్పారు. అప్పుడు మేము ఇది బ్రహ్మాండమయిన విషయం, ఇది అమలు జరిగితే తెలంగాణ ప్రజలు బాగుపడతారని మేము సంతోషించాం. కాని గత ఏడు నెలల కాలంలో ఏ ఒక్క ఇల్లయినా మీరు నిర్మించారా అని నేను అడుగుతున్నాను. గత బడ్జెట్‌లో హౌసింగ్‌కు పెట్టిన బడ్జెట్‌లో ఒక్క రూపాయి అయినా ఖర్చు పెట్టారా? వెయ్యి కోట్ల రూపాయలు మటుకు కేటాయించి, ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేని పరిస్థితి. గత ప్రభుత్వం ఇచ్చిన శాంక్షన్స్ అన్ని సిద్ధంగా ఉన్నాయి. కట్టిన వాటికి బిల్లులు చెల్లించడం లేదు. మీరు కొత్త ఇళ్లు మొదలు పెట్టడం లేదు. మొత్తం గృహ నిర్మాణ రంగమే అయోమయ స్థితిలో ఉంది. ఎన్ని లక్షల వ్యయంతో కడతారో ప్రభుత్వం ఒక నిర్ణయం వెంటనే తీసుకుని, తక్షణమే ఇళ్ల నిర్మాణం చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

KG to PG ఈ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించిన పథకం. చాలా మాట్లాడారు, ఇప్పుడేమో కొత్తగా అధికారంలోకి వచ్చాము అంటున్నారు. ఆ కార్యక్రమం అమలు గురించి ఏ ప్రయత్నమూ చేసినట్లు కనబడడం లేదు. కనీసం ఇంజనీరింగ్ విద్యార్థుల ఫీజు రీఇంబర్స్‌మెంటు గురించి కూడా మీరు ఆలోచన చేయడం లేదు. మొత్తం గందరగోళం సృష్టించారు. 1956 అన్నారు, స్థానికత గురించి రకరకాలుగా చెబుతున్నారు. విద్యార్థులకి నష్టం చేయడమేకాదు, విద్యా వ్యవస్థనే కుప్పకూలిపోయే విధంగా చేశారు. గవర్నర్ గారి ప్రసంగంలో K G to PG గురించి స్పష్టంగా చెప్పకపోవడం బాధాకరంగా ఉంది అధ్యక్షా. రైతుల గురించి చెప్పాలంటే వారికి లక్ష రూపాయల వరకు ఋణ మాఫీ చేసాం అని ఘనంగా ప్రకటించుకున్నారు. ఇంతవరకు రూ.4,500 కోట్లు విడుదల చేసినా, అందులో రూ.2,500 కోట్లు వడ్డీ చెల్లింపుకే సరిపోయింది. మిగిలింది రూ.1500 కోట్లు. ఒక రైతుకి 25% జమ చేస్తే, కేవలం పది శాతమే రైతు ఋణం కింద జమ కాబడింది. 15% వడ్డీ కింద బ్యాంకువాళ్లు కట్ చేసుకున్నారు. మీరు కేవలం ఒక రైతుకి లక్ష రూపాయల ఋణం ఉంటే, పదివేల రూపాయలు మాత్రమే జమ చేసారు. ఇంకా తొంభై వేల రూపాయల ఋణం ఆ రైతు పేరు మీదనే ఉంది. కొంతమందికి 40% లోనే ఇస్తున్నామని సర్దుబాటు చేసారు. అక్కడా అంతా గందరగోళంగా ఉంది. రైతులు, బ్యాంకు అధికారులు నెత్తి పట్టుకుంటున్నారు. ఎవరికీ ఈ విషయంలో ఒక స్పష్టత లేదు. మరో పక్క రైతులకి మీరు కరెంటు ఇవ్వలేకపోతున్నారు. మరోపక్క వారికి గిట్టుబాటు ధరను కూడా అందివ్వలేక పోతున్నారు. ఇన్ని సమస్యలతో కొట్టుమిట్టాడుతూ, ఈ రాష్ట్రంలో ఇప్పటివరకు 750 నుంచి 800 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ విషయమై ప్రతిపక్షాలు గోల పెడితే తెలుగుదేశం పార్టీవారు రాజకీయం చేస్తున్నారు, ధర్నాలు చేస్తున్నారు, అసలు రైతులు ఎక్కడా చనిపోలేదు, మా రైతులంతా ఆనందంగా ఉన్నారని మీరు చెబుతున్నారు.

కనీసం గవర్నర్ గారి ప్రసంగంలోనైనా ఆ 700 మంది రైతుల గురించి చెబుతారేమోననుకున్నాం వారికి నష్టపరిహారం ప్రకటిస్తారేమోననుకున్నాం ఎక్కడా ఆ విషయం కనబడలేదు. ఋణమాఫీని తీసుకుపోయి, బావిలో పడేసినట్లు కనిపిస్తోంది. కనీసం వారికి ఏ విధంగా ఆర్థికసాయం చేస్తారు అనే ఒక ప్రకటన చెయ్యండి. మన పక్క రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని, మీరెందుకు ప్రకటన చెయ్యడం లేదని అడుగుతున్నాను. రెండు రాష్ట్రాలకీ గవర్నర్ గారు ఒక్కరే. అక్కడేమో గంటముందు ఐదు లక్షల ఋణమాఫీ గురించి చదవడం జరిగింది. మరి ఈ రాష్ట్రంలో ఎందుకలా జరగలేదని అడుగుతున్నాను.

ఇక ఇరిగేషన్ గురించి చెప్పాలంటే రూ.46,000 కోట్లు పెట్టడం జరిగింది. మిషన్ కాకతీయ అంటూ గొప్పగా చెరువుల లిస్టులు తయారు చేస్తున్నాం. ప్రాజెక్టుల లిస్టులు తయారు చేస్తున్నాం. మొన్న ప్రసంగం వింటుంటే మన శాసన మండలిలో నీళ్లు వచ్చినంత భయమేసింది నాకు. ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ పూర్తయిపోయి, నీళ్లు వరదలు పారినట్లు చెప్పారు. దాన్ని నేను తప్పు పట్టడం లేదు. ఈ తొమ్మిది నెలల కాలంలో లక్ష ఎకరాలకి మీరు లక్ష్యంగా పెట్టుకొని, మొత్తం 120 లక్షల ఎకరాలకి ప్రణాళికలు వేసుకున్నారు. ఈ ప్రభుత్వం ఇంతవరకు ఎంతముందుకు వెళ్లిందో, ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇచ్చారో చెప్పాలని కోరుతున్నాను. నెట్టెంపాడు, భీమా, కల్వకుర్తి, కోయిల్‌సాగర్ , దేవాదుల, ప్రాణహిత చేవెళ్ల, వీటన్నిటిని మీరు ఎందుకు పక్కన పెట్టారని నేను ప్రశ్నిస్తున్నాను. ఎంతసేపు మిషన్ కాకతీయ గురించి రోజు statements ఇవ్వడం, పేపర్లలో పెద్దపెద్ద ప్రకటనలు ఇవ్వడం, ఇదే తప్ప, అసలు ఈ చెరువుల రిపేర్లు , మట్టి పూడిక తీయడం ఇవేవీ కొత్త కాదు. గతంలో మేము కూడా నీరుమీరు కార్యక్రమం కింద ఇదే చేసాం అధ్యక్షా. ఆ నాటి సగం మంది మంత్రులు ఇక్కడే ఉన్నారు. వారికంతా తెలుసు. ఇదంతా రొటీన్ ప్రాసెస్. ఇందులో కొత్తగా మీరు చేస్తున్నదేమీ లేదు. కాని ఈ సంవత్సరం తొమ్మిది నెలల కాలంలో ఎన్ని ఎకరాలకు మీరు సాగునీరు అందించబోతున్నారు? ఎన్ని ప్రాజెక్టులు ప్రపోజ్ చెసారో ఈ ప్రసంగంలో కనిపించలేదు. ఇరిగేషన్‌కి పెద్దపీట వేసి, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చెయ్యాలని కోరుతున్నాను. గతంలో బడ్జెట్‌లో ప్రపోజ్ చేసి, డబ్బు ఖర్చు పెట్టి, ప్రాజెక్టులు పూర్తయిన సందర్భం లేదు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం గతంలో రూ.18,000 కోట్ల రూపాయలు కేటాయించారు. కనీసం మా నిజామాబాద్ జిల్లాలో 20, 21, 22 మూడు ప్యాకేజీలున్నాయి. వీటికోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేనటువంటి పరిస్థితి ఈ నాడు ఏర్పడింది. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకి జాతీయ హోదా కల్పించమని కేంద్రం పైన మనం వత్తిడి తీసుకురావాలి. లేకపోతే ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యే అవకాశం ఉండదు. మేము సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాము. కేంద్రం నుంచి నిధులు తెస్తారో, లేక కనీసం రాష్ట్ర బడ్జెట్‌లోనైనా ఎక్కువ నిధులు కేటాయించి పూర్తిచేస్తారో సభలో ఉన్న గౌరవ ఇరిగేషన్ శాఖా మంత్రి శ్రీ హరీష్‌రావు గారు చెప్పాలి.

మనం ప్రత్యేక రాష్ట్రం కోసం అరవై సంవత్సరాలుగా పోరాడి, చివరికి కల నెరవేర్చుకున్నాం. ప్రజలు ఇంటికో ఉద్యోగం వస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. తొమ్మిది నెలల కాలం గడిచిపోయింది. ఇంతవరకు ఒక్క నోటిఫికేషన్ రాలేదు. అసలు మన దగ్గర ఉన్న ఖాళీలు ఎన్ని, వాటిని ఎందుకు భర్తీ చేయడం లేదు, ఏ యూనివర్సిటీలో అయితే ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం మొదలయిందో, తిరిగి అక్కడ నుంచే ఉద్యోగాల కోసం మరో ఉద్యమం మొదలుపెట్టే పరిస్థితి నేడు ఏర్పడింది. గవర్నర్ గారి ప్రసంగంలో ఉద్యోగాల భర్తీ గురించి చెప్పకపోవడం బాధాకరం. అలాగే ITR క్రింద లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. ఆ విషయం ఎంతవరకు వచ్చింది అధ్యక్షా? సమైక్య రాష్ట్రంలోనే ఆ పథకం వచ్చింది, ఇప్పుడు మనం సాధించింది ఏమీ లేదు. కనీసం దీని వివరాలు కూడా ఎక్కడా చెప్పలేకపోయారు. మొత్తం మూడు లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇంతవరకు ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేసారు? గవర్నరు గారి ప్రసంగం చివరి పేజీలో ఏమున్నదంటే మేము పక్క రాష్ట్రాలనుంచి సహాయసహకారాలు తీసుకుంటున్నాం, చర్చిస్తున్నాం, ఈ రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తున్నాం అని చెప్పడం అనేది సంతోషకరం. కాని గవర్నర్ గారు అసలు సంగతి మరిచిపోయారు. మాకు నీళ్లు రావడం లేదు, కరెంటు అడ్డుకుంటున్నారు అంటూ రోజూ ఏదో ఒక సమస్య మనం లేవనెతుతున్నాం. మరి పక్క రాష్ట్రంతో చర్చిస్తున్నాం అని ఎందుకు రాయాలి అధ్యక్షా? ఆ రాష్ట్రానికి గవర్నర్ వీరే, ఈ రాష్ట్రానికి కూడా వీరే గవర్నర్. అంటే దీనర్థం సమస్యలు పక్క రాష్ట్రంతో లేవనేగా. ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర రాష్ట్రాల గురించి రాసారు కాని, మన పక్క తెలుగు రాష్ట్రం గురించి మీరు ఇందులో రాయలేదు కాబట్టి ఆంధ్రప్రదేశ్‌తో మీకు సమస్యలు లేకపోయి అయినా ఉండాలి, లేదా ఆ రాష్ట్రం పేరు రాయడానికైనా మీరు ఇష్టపడకపోయి అయినా ఉండాలి. ఇది కొత్త రాష్ట్రం. మేము ప్రభుత్వాన్ని తప్పు పట్టాలని కాదు. తొమ్మిదినెలలు గడిచిపోయాయి కాబట్టి result రావాలని ఆశిస్తున్నాం. గౌరవ ఆర్థికమంత్రిగారు రెండురోజుల్లో బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు కాబట్టి, కొత్త రాష్ట్ర ప్రజల ఆశలు, కలలు నెరవేరుతాయని ఆశిస్తూ శలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

12.20 మ. SRI SYED ALTAF HYDER RAZVI(Assembly Constituency): This is the second such address by the Governor after the formation of the state of Telangana. The Government has completed nine eventful months in the office after coming into power. In the Governor's address, it has been mentioned that the State of Telagnana has seen encouraging trend as far as the growth is concerned despite the decline in the agricultural growth. Sir, Agriculture especially the farmers I would say is the part of State's economy and also the livelihood because the farmers depends on

agriculture. Last year we have seen a huge deficit of rainfall and this year also we have seen that there is a big short fall in the generation of power as far as the demand and the supply is concerned. Similarly, the agricultural sector in the state of Telangana mostly depends on grounds water, through pump sets where again power is required. These two things are very alarming for the state. The government must be having its own plans to overcome these problems. In spite of all these hurdles and bottlenecks and in spite of teething problems after formation of the State of Telangana, the Government of Telangana, in the address has shown that there is an increase in per capita from Rs.95,361/- to Rs.1,03,889/-. It means we have crossed Rs.1.00 lakh per capita income. To arrive at all these figures, I am sure, the Government must have done a lot of home work, but, when it comes to the presentation of State Budget for the year 2015-16, we will discuss all these and several other important issues.

But, as far as the Governor's address is concerned, there are certain things which I would like to mention for the consideration of the Government such as "Asara" pension scheme. The Government of Telangana has promised that a sum of Rs.1000/- p.m. pension will be given to the old aged persons, widows, disabled persons, and people having AIDS etc. Similarly, earlier Governments also used to give Rs.200/- pension to all these people. However, as far as the present social pension system is concerned, there are lot of complaints from various places because in this scheme again lot of revalidation is taken up and a lot of new applications have come up. What is happened is that the people who are already getting pensions for a very long time even thus it was only Rs. 200/-, after having received fresh applications under the new scheme, the people who used to get the pension, now they are also revalidated as per the latest pension scheme and the pensions for the majority of them have been stopped causing serious problems. Therefore, proper verification into all these lapses should be done and I request that the people who are already getting pension, their names should not be simply taken off under new pension scheme. Therefore, through the Chair, I request this Government that all those who are getting their pensions, should not be put to loss and problems and they should be continued to be paid the same under the new scheme.

Similarly, with the ration cards, now that the food security cards were brought into the picture. Earlier, in the ration cards what used to happen, under the head of the family, ration card used to be there, now that each individual it has to be shown and their family members have to be present over there while at the time of verification, otherwise they are simply taking off the names of the family members. This should not be done. When the family members, if they go for work, and the people who are shifted from one place to another place at the time of verification if the people come up with their valid address proof, identity cards, they should be included and they should not be excluded, otherwise, those family members would suffer, if the family members names are not there. This is very important area.

In the Governor's address, very important issue is not talked about. This year, the scholarship, the Fee reimbursement, bankable schemes and the loans which have to be given from this financial year, the applications have not been issued so far. I don't know the fate of the students who have taken admission in the colleges in this academic year and have been appearing for different examinations. I don't know that the Government's plan in this regard. Fees have not yet been paid and the college managements are very harsh. Now we are in the examination season as such the students' community should not be suffered. This is important issue because now we are in examination season

صاحب! اسی طریقے سے آپ نے شادی مبارک اسکیم شروع کیا ہے جس کے لئے آپ نے پچھلی بار سو کروڑ کا بجٹ مختص کیا تھا۔ اس میں آپ نے criteria رکھا ہے eligibility کا ہے اور eligibility کو fulfill کرنے کے بعد verification تک ہے۔ اس verification میں بھی problems ہیں۔ eligibility کے تحت رکھی گئی کئی چیزیں ہیں کئی documents کو لانا پڑتا ہے۔

Entire process becomes a very hectic and very tedious job. After fulfilling all these eligibility criteria, the verification lies with the MROs who

have already burdened with various works such as verification of pension schemes, shadi mubarak, revenue activities and so on and so forth…

اس میں کئی چیزیں ہیں۔ یہ جو applications ہیں، یہ Minorities Welfare Department میں pending ہیں۔

and I think hardly only Rs. 5 to 6 crores is utilised out of Rs. 100 crores..

اس کی اہم وجہ یہ ہے کہ محکمہ اقلیتی بہبود میں ملازمین کی کمی ہے۔ اگر آپ کے پاس محکمہ اقلیتی بہبود میں خود Verification Officers اور Field Officers ہوں گے تو وہ مختلف مقامات پر جا کر درخواستوں کو verify اور confirm کر سکیں گے۔ اس طرح سے فنڈس کو استعمال کرنے میں آسانی ہوگی۔ آج محکمہ اقلیتی بہبود میں جو Minorities Commissionerate بنایا گیا ہے، اس میں کام کرنے والے بالکل نہیں ہیں۔ Director ہے، ایک ڈپٹی کلکٹر رینک کا آدمی ہے، اور ایک دو کام کرنے والے ہیں۔

Entire state, how can they take care of multi-farious activities.

اور جو DMWOs ہوتے ہیں، ان کو field پر جانا پڑتا ہے، ایک آدمی یہ کام نہیں کر سکتا۔

….it is not practical, therefore, the Govt. should take immediate recruitment in the Minority WelfareDepartment.

اسی طریقہ سے سب پلان کے بارے میں پچھلی بار بھی ہم نے کہا تھا، سابقہ حکومت کو بھی ہم نے کہا تھا کہ ایس سیز اور ایس ٹیز کے لئے آپ نے سب پلان لایا ہے، اقلیتوں اور بی سیز کے لئے بھی لائیے۔ اس میں ہوتا یہ ہے کہ پچھلے سال آپ نے 1,033 کروڑ کا بجٹ دیا۔ We are thankful to the Government. پچھلی حکومت نے United Andhra Pradesh میں 1,000 کروڑ دئے تھے، لیکن تلنگانہ حکومت نے صرف دس اضلاع کو 1,000 کروڑ دئے، we are thankful to the Government. لیکن صاحب اس میں۔۔۔

We are thankful tof the Government in spite of 10 districts, after formation of the State of Telangana.

…… I am thankful to the Government. But utilisation is also one aspect, the Government is doing its part, but when it comes to implementation of schemes, the departments are not taking care of all these things. My request to the Government is that the said released funds should be utilised, not even 50% of the funds are being utilised.

ఉ تو میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہوں گا کہ وہ ان چیزوں کو بھی دیکھے۔

As far as the Hyderabad City is concerned, the Telangana Government is in initial stage. Power crisis is there, we can understand. Summer is round the corner. Exam season is going on. Students, they are preparing for the examinations, and they are not getting not even 4 hours power. Scheduled cuts and unscheduled cuts are there. Specially, during the examination seasons, I would request through you the Government for the sake of the students and their future, please make sure that in all the places where the students are going to write their exams, power should be given.

تو اس ایریے کو دیکھنا ضروری ہے صاحب۔ اور پانی کا مسئلہ صاحب، جیسا کہ میں نے کہا تھا کہ تلنگانہ اور شہر میں پانی کا مسئلہ بہت سنگین ہو گیا ہے کہ ہم کو موسم گرما میں کتنے وقت اور کتنے دن میں پانی ملے گا، کچھ پتہ نہیں۔ تو پانی کے لئے، اس کی سپلائی کے لئے، پینے کے پانی کے لئے آپ کی حکومت نے کیا تیاری کی ہے، اس موسم گرما کے لئے آپ کا کیا پلان ہے، وہ ہم جاننا چاہتے ہیں۔ دوسری چیز صاحب، تلنگانہ اور آندھرا کے درمیان جو طے ہوا۔۔۔

At the time of bifurcation of the Telagnana and Andhra Pradesh, regarding sharing of water, sharing of electricity, it was assured that a justifiable share will be given. Therefore, the Telangana Government should be very strong in that, we are supporting the Government in this regard. We should get our rightful share in both water and electrify. In spite of the bifurcation of the State, we are not getting our rightful share. I think it is very disheartening; therefore, the Goverment should prevail upon all these important issues and consult the Government of India because I think the Government of India is not taking care of the larger interests of the state of newly formed state of Telangana. They should immediately, address all these significant issues between these two states. The Telangana Government should be very strong and serious, when it comes to resources share, until that time, what is the planning of the Government. Regarding overcoming the power crisis, in coming three years, the Government is planning to generate 6000 MW of power in the State. We want to know those projects through which the Government is considering to take-up and as to

when the power generation will be commenced and whether any budgetary allocation is being made in the current budget for such purpose and by which time; the people could expect that the power crisis could be solved.

At the end, I would thank you and also support the Governor's address and I am thankful to you for giving me this opportunity.

శ్రీ కాటేపల్లి జనార్థన్ రెడ్డి(ఉపాధ్యాయుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్): గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన ఛైర్మన్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అన్ని వర్గాల అభివృద్ధి మరియు అన్ని రంగాల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ తద్వారా తెలంగాణ అభివృద్ధికి దర్పణం పట్టే విధంగా అన్ని విషయాలను గవర్నర్ గారి ప్రసంగంలో తెలియజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మన తెలంగాణ ప్రజల కుటుంబ స్థితిగతులు ఏమిటి, వారి ఆర్థిక సామాజిక స్థితిగతులు ఏమిటో ఒక అవగాహనకి రావడానికి సమగ్ర కుటుంబ సర్వేని నిర్వహించడం, అదే విధంగా ప్రతి గ్రామంలో ఉన్న ఇబ్బందులు ఏమిటి, గ్రామాభివృద్ధి జరగాలంటే ఏవిధమైన కార్యక్రమాలు రూపొందించాలో తెలుసుకోవడానికి మన ఊరు–మన ప్రణాళిక కార్యక్రమం చేపట్టడం ద్వారా గ్రామాల స్థితిగతులను తెలుసుకుని , ఒక మంచి ప్రణాళికతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకెళ్లాలనే సంకల్పంతో ఉన్న విషయాన్ని గవర్నర్ ప్రసంగంలో తెలియజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రతి కుటుంబం బాగుపడినప్పుడే ప్రతి గ్రామం బాగుపడుతుందని, ప్రతి గ్రామం బాగుపడితేనే మన రాష్ట్రం బాగుపడుతుందనే ఒక మంచి సంకల్పంతో మన రాష్ట్రంలో ఉన్నటువంటి హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులు మరియు మైనారిటీ వర్గాలను ప్రోత్సహించే విధంగా, వాళ్లని అభివృద్ధి పరిచే దిశగా కృషి చేస్తున్నందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది నెలలు పూర్తవుతోంది.

మిస్టర్ ఛైర్మన్: హరిజన అనే పదం నిషేధించబడింది. దళితులు అనే పదాన్ని వాడాలని గౌరవ సభ్యులకు సూచిస్తున్నాను.

శ్రీ కాటేపల్లి జనార్థన్ రెడ్డి: ఓ.కె. సార్. ఈ తొమ్మిది మాసాలలో కూడా అఖిల భారత సర్వీసు ఉద్యోగుల కేటాయింపు పూర్తిగా జరగని విషయం మనందరికీ తెలుసు. అలాంటి పరిస్థితులను కూడా అధిగమించే విధంగా, దాని ప్రభావం రాష్ట్ర ప్రజల మీద పడకూడదనే ఉద్దేశంతో సమగ్ర ప్రణాళికల రూపకల్పన చేపట్టడం జరిగింది. మన జియస్‌డిపి 2013–14లో 4.8శాతం ఉంటే 2014–2015లో 5.7శాతం ఉండే విధంగా వున గవర్నర్ ప్రసంగంలో తెలియజేసినందుకు నిజంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక మంచి ఆలోచన చేసినపుడు ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. శుభం పలకరా పెళ్లి కొడుకా అంటే ఏదో మాట్లాడినట్లుగా కాకుండా ఒక మంచి ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నారు కాబట్టి తప్పకుండా ప్రభుత్వాన్ని అభినందించవలసిన ఆవశ్యకత ఉంది. ఉన్నత స్థితికి చేరుకోవాలని అభిలషిస్తున్న ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఆదివాసీ గూడెంలను గ్రామ పంచాయతీలుగా చేయాలని, విద్యాపరంగా వెనుకబడిన గిరిజనులను ప్రోత్సహించే విధంగా ఒక గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, ఎస్టీల అభివృద్ధి కోసం దాదాపు రూ.4400 కోట్లు కేటాయించినందుకు నిజంగా ఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వెనుకబడిన తరగతులకు చెందిన ఆడపిల్లలు గల తల్లిదండ్రులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకూడదని, వాళ్ల కళ్లల్లో బాధ చూడకూడదని తలంచి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలను పెట్టి ఈపథకం క్రింద ప్రతి ఒక్క ఆడపిల్ల పెళ్లికి రూ.51వేలు చెల్లిస్తున్నందుకు ఈ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను. అన్ని వర్గాలకు చెందిన అన్ని కుటుంబాలు బాగు పడాలనే ఉద్దేశ్యంతో బిసి వెల్ఫేర్‌కి రూ.25వేల కోట్లు కేటాయించినందుకు నిజంగా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

అధ్యక్షా, ఊర్లల్లో ఉండే వృద్ధుల బాధలను గతంలో చూశాం . అయితే వాళ్లకి ఆసరా పథకం క్రింద పెన్షన్ ఇస్తూ, మనో ధైర్యాన్ని కల్పించే విధంగా, ఈ ప్రభుత్వం మీకు ఆసరాగా ఉంటుంది, అండగా ఉంటుందని చెబుతూ నెలకి వెయ్యి రూపాయల పెన్షన్ ఇస్తోంది. అదే విధంగా బీడీ కార్మికులకు కూడా ఆసరా పథకం క్రింద నెలకు వెయ్యి రూపాయల భృతి చెల్లించడానికి నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఈ సమాజంలో ఏప్రాంతమైనా విద్యాపరంగా అభివృద్ధి చెందినప్పుడే ఆ ప్రాంతం అభివృద్ధి చెందినట్లవుతుందనే ఉద్దేశ్యంతో కెజి నుంచి పిజి వరకు ఉచిత నిర్బంధ విద్యని ప్రవేశపెట్టాలని సంకల్పించినందుకు ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే ఈ విధానానికి సంబంధించి నేనొక సూచన చేయదలుచుకున్నాను. ఇప్పటికే మనకు ఏడు రకాల రెసిడెన్షియల్ విద్యావ్యవస్థలున్నాయి. కెజి టు పిజి అనేది ఎనిమిదో విద్యా వ్యవస్థ కాకుండా, యల్‌కెజి నుంచే ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడితే బాగుంటుంది. మాసాయిపేట దుర్ఘటనను మనం చూశాం . ఆ ప్రాంత విద్యార్థులకు యల్‌కెజి నుంచి ఆంగ్లమాధ్యమం

అందుబాటులో లేనందున దూరంగా ఉండే స్కూల్‌కి వెళ్ల వలసి వచ్చింది. కూలీ చేసుకొని బతికే వాళ్లు కూడా తమ పిల్లలు కూడా ఆంగ్ల విద్యను నేర్చుకుంటే భవిష్యత్తు బాగుంటుందని ఆశించి దూర ప్రాంతాలకు పిల్లలను పంపడం వల్ల ఆ సంఘటన జరిగిందనే విషయాన్ని మనం గమనించాలి. ఎవరి స్థాయికి తగినట్లు వాళ్లు అంగ్ల విద్యని అభ్యసించే విధంగా ఈ కెజి టు పిజి విద్యా విధానాన్ని ప్రోత్సహించాలి.

వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి గ్రామంలో, ప్రతి పాఠశాలలో యల్‌కెజి నుంచి అంగ్ల మాధ్యమాన్ని ప్రారంభిస్తే పిల్లలని కాపాడిన వాళ్లం అవుతాం, విద్యా వ్యవస్థని పటిష్టపరచిన వాళ్లం అవుతాం . టీచర్స్ రిక్రూట్‌మెంటు లేకపోవడం వల్ల విద్యా వ్యవస్థలో ఇబ్బందికర్మైన పరిస్థితి ఏర్పడింది. కావున వెంటనే టీచర్స్ నియామక ప్రక్రియను మొదలుపెట్టి విద్యా వ్యవస్థను కాపాడవలసిన అవసరం ఉంది. భాషా పండితులు, పిఇటి లు లేక పదో తరగతి విద్యార్థులు ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. మనం ప్రతిపాదిస్తున్న విధానానికి తగినట్లుగా ముందు పాఠశాలల పరిస్థితులను తీర్చి దిద్దిన తర్వాత కెజి టు పిజి ని ప్రారంభించాలని సూచిస్తున్నాను. ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్ లేకపోవడం వల్ల విద్యా వ్యవస్థలో కొంత స్తబ్దత ఏర్పడిందనే మాట వాస్తవమని తెలియజేస్తున్నాను. ఒక ఉపాధ్యాయ ప్రతినిధిగా నేను గతంలో పాఠశాలల్ని సందర్శించినపుడు ఒక విషయాన్ని గమనించాను, మధ్యాహ్న భోజనం పథకం క్రింద దొడ్డు బియ్యం తింటున్న పిల్లల్లో – మేము బీదవాళ్లం కాబట్టి ఈ బియ్యం తింటున్నామనే భావన ఉన్నట్లు నేను గమనించాను. అయితే ఇప్పుడు ఈ పథకం క్రింద సన్న బియ్యం సరఫరా చేస్తున్నారు, దీని వల్ల పిల్లల్లో మానసిక స్థైర్యం కలుగుతోంది, ఈ విధానానికి శ్రీకారం చుట్టిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవ ఆర్థిక మంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఈ ప్రభుత్వం ఉద్యోగుల స్నేహపూర్వక ప్రభుత్వమని గవర్నర్ ప్రసంగంలో ప్రకటించినందుకు ఉపాధ్యాయ ప్రతినిధిగా నేను మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. 43శాతం ఫిట్‌మెంటుతో ఉద్యోగులకు నూతన పిఆర్‌సి ఇచ్చినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే ఉద్యోగులకు అందులో కొన్ని అనుమానాలున్నాయి, వాటిని నివృత్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. 0.53శాతంగా ఉన్న డి.ఏ. అలాగే కొనసాగుతుందేమోననే ఆందోళన ఉద్యోగుల్లో ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇవ్వబోయే నూతన పే స్కేల్స్‌లో డి.ఏ. శాతం పెరుగుతుందనే భావన ఉద్యోగుల్లో కలిగేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ఫిట్‌మెంట్ ఆధారంగా పే స్కేల్స్ స్ట్రక్చర్ ఉంటుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో ఉదారంగా 43శాతం ఫిట్‌మెంటు ఇచ్చారు. అయితే ఇది సీనియర్ ఉద్యోగులకు ప్రయోజనకరంగా లేదు కాబట్టి వాళ్లకి ఐదు సంవత్సరాలకు ఒక సర్వీసు ఇంక్రిమెంటు ఇవ్వాలి, ఆవిధంగా ఇచ్చినట్లయితే సీనియర్ ఉద్యోగులను ప్రోత్సహించినట్లుగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

12.40 మ. హెచ్‌ఆర్‌ఏ పరిధికి సంబంధించి హైదరాబాదు నగరానికి మరియు పాత పట్టణాలకు, మాములు పట్టణాలకు అదే ఎనిమిది కిలోమీటర్ల పెరిఫెరీ ఉన్నది. గ్రేటర్ హైదరాబాదు, జిహెచ్ ఎంసిలో కూడా అదే 8 కిలోమీటర్ల పెరిఫెరీ ఉన్నది. కనుక, ఆ పెరి ఫెరీని, ఇతర మెట్రోపాలిటన్ నగరాల మాదిరిగా హైదరాబాద్ నగర పెరిఫెరిని 25 కిలోమీటర్ల వరకు పెంచితే బావుంటుంది. ఉదాహర ణకు మద్రాసు, కలకత్తా, బెంగుళూరు మొదలైన పట్టణాలలాగా మన హైదరాబాదులో కూడా ఉండేలా చేయాలని కోరుతున్నాను.

మహిళాదినోత్సవాన్ని మొన్ననే జరుపుకున్నాము. ఛైల్డ్ కేర్ లీవ్ సౌకర్యం కేంద్రప్రభుత్వ ఉద్యోగినులకు ఉన్నది. అలాగే మన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగినులకు కూడా ఛైల్డ్ కేర్ లీవ్ వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

హెల్త్‌కార్డుల విషయం చాలా సంతోషించతగ్గది. ఉద్యోగాల నుంచి ఎటువంటి పేమెంటు లేకుండా, జబ్బులకు లిమిట్ లేకుండా హెల్త్ కార్డులను అమలు చేస్తామని గత సంవత్సరం నవంబరు నెల నుంచి అనుకున్నాం. కార్పొరేట్ ఆసుపత్రుల మ్యూచ్యువల్ అండర్‌స్టాండింగ్ లేకపోవడం వల్ల, కొంత ఆలస్యం అయింది. నిన్న మన సభలో ఒక విషయం మాట్లాడుకోవడం జరిగింది. గుండె మార్పిడికి సంబంధించి జరిగిన ఆపరేషన్‌లో ఆవిడ ఒక ఉపాధ్యాయుడి భార్య. అతనికి అంత డబ్బులు ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. చాలామంది ఉద్యోగులకు లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్, మరేదైనా లక్షలాది రూపాయలు చెల్లించే పరిస్థితి లేదు కనుక, వచ్చే ఏప్రిల్ నుంచి అయినా పూర్తిస్థాయిలో హెల్త్‌కా ర్డులు అమలయ్యేలా తగిన చర్యలు చేపడతారని మీ ద్వారా ప్రభు త్వాన్ని కోరుతున్నాను.

ఈ ప్రభుత్వం ముఖ్యంగా వ్యవసాయ రంగంలో లక్ష రూపా యల లోపు ఉన్న ఋణాలను మాఫీ చేసే విధంగా చర్యలు తీసుకో వడం ముదావహం. అలాగే, మిషన్ కాకతీయ ద్వారా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచే దిశలోను, మరియు వాటర్ గ్రిడ్ ద్వారా మహిళలు ఏ రోజు కూడా బజారుకు వెళ్ళకుండా ఇంట్లోనే నీటి సౌకర్యం కల్పించే విధంగా ఎన్నో కార్యక్రమాలను రూపొందిస్తున్నందుకు

నిజంగా ఈ ప్రభుత్వానికి, ఇదే అంశాన్ని గవర్నరుగారి ప్రసంగంలో తెలియజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, గవర్నరుగారి ప్రసంగంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్(నామినేటెడ్): అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంపైన మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముఖ్యంగా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నిజానికి రాష్ట్రం ఏర్పడక ముందు దాదాపు 14 సంవత్సరాలు అనేక పోరాటాలలో నేటి ముఖ్యమంత్రి, నాటి ఉద్యమ కారుడు కేసిఆర్‌తో పాటు వేలాది కిలోమీటర్లు కాలి నడకన, లక్షలాది కిలోమీటర్లు కార్ల ద్వారా తిరిగి, ఆదిలాబాదు నుంచి ఆలంపూర్ వరకు, జహీరాబాద్ నుంచి కోదాడ వరకు అనేక సమస్య లను చూసిన టిఆర్ఎస్ పార్టీ గతంలో ఉద్యమకారులుగా, ప్రభుత్వంలో ఉన్న మేము అధికారంలోకి వచ్చాము. ఈ ప్రభుత్వం చేస్తున్న విధా నాలు, పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు చూస్తుంటే, గతంలో ప్రజలు ఏం కోరుకున్నారో, ఏదైతే ఆశించారో, అది జరుగుతుందనే సంతోషంలో ఈరోజు యావత్ తెలంగాణా ఉన్నది. 14 సంవత్సరాలలో ఏ కష్టాలు, కన్నీళ్లు ప్రజల కళ్ళల్లో చూశామో, ఆ కన్నీళ్ళని తీర్చడానికి నేటి ముఖ్యమంత్రిగారు, ఆనాటి సామాజిక ఉద్యమనేత అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరి గింది. అనేక సందర్భాలలో మేము చెప్పింది ఏమిటంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే, సంపన్న రాష్ట్రంగా ఏర్పడుతుందని చెప్పాము. 1956 రాష్ట్ర విభజన కంటే ముందే హైదరాబాద్ నగరం 5వ నగరంగా ఉండేది. రాష్ట్రం ఏర్పడ్డాక కూడా 5వ నగరంగానే ఉన్నది కానీ, మార్పు ఏమి లేదు.

ఈ రోజు దేశంలోనే నెం.1 రాజధానిగా తీసుకురావడానికి మన ముఖ్యమంత్రిగారు అనేక రకాలుగా కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే అనేక సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు తీసుకురా వడం జరిగింది. సమైక్య రాష్ట్రంలో 2013-14లో ఆర్థిక వృద్ధిరేటు 4.8 కాగా, రాష్ట్రం ఏర్పడిన 9 నెలలలోనే 5.3 వృద్ధి రేటుకు వచ్చిందంటే అభివృద్ధి సూచిక ఏ వైపుకు ఉందో చాలా స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో పరిపాలించిన వారు ఎప్పుడూ ఈ రాష్ట్రాన్ని వివాదం వైపు తీసు కుపోయారే తప్ప, వివాదాలతో కూడిన రాష్ట్రంగా ప్రక్క రాష్ట్రాల వారు చూశారు తప్ప, ఏ ఒక్క రోజు కూడా సహృదయమైన వాతావరణంలో ఈ రాష్ట్రాన్ని తీసుకుపోవాలని ఎవరూ ఆలోచించలేదు. మనకు చాలా స్పష్టంగా అనేక ఉదాహరణలు ఉన్నాయి. అనేకమంది రాజకీయాలు చేసి, ఎన్నికల్లో తప్పించుకుని తిరుగుతున్న సందర్భంలో బాబ్లీ ప్రాజె క్టును తెరపైకి తీసుకువచ్చి రాజకీయం చేశారు. అందులో భాగంగానే ఈ రోజున కృష్ణా, గోదావరి నదీ జలాల ఉపయోగం కోసం ప్రక్క రాష్ట్రాలతో సన్నిహిత సంబంధాలు ఉండాలనే ఏకైక లక్ష్యంతో ఈరోజు 13.5లక్షల ఎకరాల కోసం కృష్ణా, గోదావరి నదీ జలాలను ఉపయో గించుకోవడం కోసం ఈ ప్రభుత్వం చేస్తున్న కృషి మీకు తెలుసు. ఈరోజు రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు చూస్తున్నది ఏమి టంటే - యావత్ తెలంగాణ రైతాంగంతోపాటు, ప్రజలందరూ సంతో షిస్తున్నారు. మహారాష్ట్రకు సంబంధించిన గోదావరి నది అనేక వివా దాలతో ఉండేది. కానీ, ముఖ్యమంత్రిగారు రెండు టిఎంసిలు కాదు, రెండు చుక్కల నీరైనా ఈ ప్రభుత్వం తీసుకుంటుందనే విషయం చెప్పాము. అయినప్పటికీ, దానిని వివాదం చేసే పరిస్థితులను రాజకీ య పార్టీలు తీసుకువచ్చాయి. ఈ మధ్యకాలంలో కేసిఆర్‌గారు తన జన్మదినాన్ని మరచిపోయి, మహారాష్ట్ర గవర్నరు, అక్కడి ముఖ్యమంత్రి అందుబాటులో ఉండడం ముఖ్యమనే ఏకైక ఆలోచనతో మహారాష్ట్రలోని ముంబయికి వెళ్ళి చాలాకాలం నుంచి వివాదంలో ఉన్న లెండీ, ప్రాణ హిత-చేవెళ్ళ, పెన్‌గంగ ప్రాజెక్టులకు సంబంధించి దాదాపు 170 టిఎంసిల నీటిని ఈ రాష్ట్రానికి తీసుకువచ్చి, రాష్ట్రం అభివృద్ధి దిశలో తీసుకువెళ్ళడానికి ఆయన నిర్ణయం తీసుకున్నారు. అలాగే ప్రక్క రాష్ట్రమైన కర్ణాటకతోను, వివాదం ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో కూడా స్నేహపూర్వకంగా ఎలాంటి అభిప్రాయభేదాలు లేకుండా మన ముఖ్య మంత్రిగారు తగిన కృషి చేస్తూ, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తున్నందుకు ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

అలాగే, తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములైనవారు, ప్రధాన భూమిక పోషించిన మీరు ఈ రోజున తెలంగాణ రాష్ట్ర శాసనపరిషత్ అధ్యక్షస్థానంలో ఉన్నారు. మీరు టిఎన్‌జిఓ ఉద్యోగుల ఉద్యమనా యకుడిగా అనేక ఉద్యమాలను నడిపి, దేశానికే గర్వకారణంగా ఈ రోజు తెలంగాణలో ఉద్యోగస్తులంటే గొప్ప ఉద్యోగస్తులనే రీతిగా, మీరు గొప్ప పేరు తెచ్చుకున్నందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను. అంతేగాకుండా, తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు ఈరోజున సుమారు 43శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి, వారందరినీ గౌరవించడం జరి గింది. హెల్త్ కార్డులు, తెలంగాణ ఇంక్రిమెంట్లు ఇవ్వడం ద్వారా ఈ ప్రభుత్వం తు.చ. తప్పకుండా అన్న మాటలను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తోందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ ఎస్. రాములు నాయక్ గారు కూడా అనేక ఉద్యమాలలో పాల్గొంటూ, లంబాడాల తండాలను గ్రామపంచాయ

తీలుగా చేసే క్రమంలోను, వాల్మీకి బోయలను మరియు ఇతరులను కూడా ఎస్సీలలో చేర్చాలనే డిమాండ్లు అనేకం ఉండేవి. ఆ విధంగా వాటన్నింటిని చేసే క్రమంలో ఈ ప్రభుత్వం ముందడుగు వేయడం ముదావహం. పించన్ల విషయంలో చెప్పినట్లుగానే గతంలో కంటే, ఎక్కువ సంఖ్యలోనే పేదవారికి పించన్లు అందించినందుకు ఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. దేశంలో ఇప్పుడు ఎక్కడ చూసినా మహిళలకు సంబంధించిన వార్తలు వస్తున్నాయి. వారి గురించి చాలా బాధపడుతున్నాం. నాగాలాండ్ రాష్ట్రంలో ఈ మధ్య ఒక అమ్మాయి పైన జరిగిన కేసులో సుమారు 20,000 మంది రోడ్ల పైకి వచ్చి, జైల్లో ఉన్న వ్యక్తిని కూడా బయటకు తీసుకువచ్చి చంపేసిన పరిస్థితి మనకు కనిపించింది. ఒక మనిషిని చంపడం ఎవరికైనా బాధాకరమైనది. కానీ, చేసే పనుల ద్వారా ప్రజల నుంచి వచ్చేటటువంటి ప్రతిస్పందన అటువంటిది కాబట్టి, ఆ విషయంలో ప్రజలు, ప్రభుత్వం రియాక్టు కాకుండా, ఆ విధంగా ఉండాలని ఈరోజున మన ప్రభుత్వం షి-టీమ్స్‌ను ప్రవేశపెట్టి, తద్వారా కేసులను తగ్గించే ప్రయత్నం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గతంలో వ్యవసాయ రంగంలో మూస పద్ధతిలో వ్యవసాయం జరిగేది. వ్యవసాయానికి సంబంధించి తెలంగాణ రైతుల విషయంలో ఎప్పుడూ విస్మరించబడ్డ రైతే ఉండేవారు తప్ప, ఏ ఒక్క రోజు వారిని సరైన పద్ధతిలో నడుపుదామని ఏ ప్రభుత్వాలు ఆలోచించలేదు. అటువంటి సందర్భాలలో ఈరోజున మూస పద్ధతులు కాకుండా, సూక్ష్మ సేద్యం, గ్రీన్ సేద్యం, పాలీ సేద్యం తదితర రంగాలలో రైతులకు ప్రోత్సాహం కల్పించే ప్రయత్నం ఈరోజున ప్రభుత్వం చేస్తోంది.

మిషన్ కాకతీయ విషయంలో ఈరోజున సుమారు 46,467 చెరువులను అభివృద్ధి పరుస్తున్నారు. ఇక్కడ ఉన్న చాలా మంది గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారే ఉన్నారు. మన చెరువులు ఏ విధంగా ఉన్నాయో, అందరికీ తెలుసు. వాటిని చూసి మనం ఏడవడం తప్ప ఏం చేసేవారం కాదు. వాటికి సంబంధించి ఏమైనా నిధులు కేటాయిస్తే, అవి కూడా అరకొరగా ఉండేవి. గతంలో చెరువుల నిమిత్తం లక్ష, రెండు లక్షల రూపాయలు ఇస్తేనే సంతోషపడే పరిస్థితులు ఉండేవి. ఈరోజున తెలంగాణ ప్రభుత్వం సుమారు రూ.20,000కోట్లు చెరువుల నిమిత్తం ఇవ్వడమంటే, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్ళాలనే ఆలోచనకు ఇది నిలువెత్తు నిదర్శనం. ఈ ప్రభుత్వం తప్పకుండా పేద ప్రజల అభివృద్ధికోసం ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్న ప్రభుత్వం ఇది. గతంలో ఉద్యమకారుడిగా ఉన్నటువంటి కేసీఆర్ గారు ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా ఎన్నికయిన సందర్భంలో తప్పకుండా ప్రజాహితం కోరుకున్న ముఖ్యమంత్రి ఆయన. ఈ రాష్ట్రం తప్పకుండా అభివృద్ధి పథం వైపుకు వెడుతుందే తప్ప, రోజూ విమర్శలు చేస్తున్నటువంటి వారు ప్రతి సందర్భాన్ని రాజకీయం చేస్తున్న రాజకీయ పార్టీల వారు కూడా విమర్శలు చేయలేనటువంటి పరిస్థితి భవిష్యత్తులో వస్తుందనే విషయాన్ని తెలియజేస్తూ, గవర్నరు గారికి మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు వినమ్రంగా నమస్కరిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

SRI MOHAMMED ALI SHABBIR: Hon'ble Chairman Sir, I thank you for giving me this opportunity to express my views on the address of HEH the Governor to the Telangana Legislature. Sir, the Hon'ble Governor had concluded his speech by quoting **"SARVA JANA HITAYA-SARVA JANA SUKHAYA".** నేను కూడా నా ఉపన్యాసంలో తెలుగులో ఒక ప్రముఖ కవిత వ్రాసినది చదువుతాను. "నిజం చెప్పాలంటే నీతి ఉండాలి. మంచి చేయాలంటే మనసు ఉండాలి". కానీ మన తెలంగాణ ప్రభుత్వానికి నీతి లేదు, మనసు లేదు, గవర్నరుగారి అడ్రస్‌లో ఏమీ పస లేదు. అది జస్ట్ పాంప్లెట్ మాదిరిగానే ఉంది కానీ అందులో ఏమీ లేదు.

(అంతరాయం)

అధ్యక్షా, గవర్నరుగారి అడ్రస్ మీద నాకు మాట్లాడే హక్కు ఉంది. గౌరవ సభ్యులు అందరూ మాట్లాడేటప్పుడు మేము నిశ్శబ్దంగా ఉన్నాము.

మిస్టర్ ఛైర్మన్ః (అధికార సభ్యులను ఉద్దేశించి) మీరు చెప్పింది వారు విన్నారు కాబట్టి, వారు చెప్పింది కూడా మీరు వినండి. అందులో ఎవరికీ ఏమీ ఇబ్బంది లేదు. Please co-operate.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, గవర్నరుగారి అడ్రస్‌లో జిఎస్‌డిపి విషయంలో గత సంవత్సరం 2013-14వ సంవత్సరంలో 4.8 నుంచి బహుశా రాబోయే సంవత్సరంలో 2015-16వ సంవత్సరంలో 5.3 అవుతుందని ఊహించి చెప్పినందుకు నేను కూడా సంతోషపడుతున్నాను. కానీ, ఏవిధంగా జిఎస్‌డిపి పెరుగుతుందో గవర్నరుగారి ప్రసంగంలో ఎక్కడా తెలియజేయలేదు. వీటికి గల కారణాలు ఏమీ చూపించకుండా, కేవలం 9 నెలలోనే ఎలా అవుతుంది? అయితే మంచిదనే భావిస్తున్నాము. కానీ, అలాంటి పరిస్థితి మాత్రం కనిపించడం లేదు.

The Hon'ble Chief Minister has declared Telangana as the richest State. అలా అనడం నేను ప్రమాదంగా భావిస్తున్నాను. ఎందుకంటే దాని వల్ల కేంద్రం నుంచి

వచ్చే డబ్బులు తగ్గిపోతాయి. ఇది మీ అందరికీ తెలుసు. మన రాష్ట్రంలో 10 జిల్లాలు ఉంటే, 7 జిల్లాలలో నేషనల్ యావరేజ్ 74.920 కంటే కూడా మనం చాలా తక్కువగా ఉన్నాము. అంటే, ఇప్పుడున్న 10 జిల్లాలలో 9 జిల్లాల వరకు Backward Region Grant Funds (BRGF) ద్వారా మనం లాభం పొందుతున్నాం. కేంద్రం ద్వారా మనకు నిధులు వస్తున్నాయి. ఒక వేళ మనం సంపన్నుల మంటే, కేంద్రం ఆ నిధులను ఆపేస్తే మనం నష్టపోతాము. మీరే ధనవంతులు కాబట్టి, మీరే కేంద్రానికి తిరిగి నిధులు ఇవ్వమంటే మనం...

جناب نائنی نرسمہا ریڈی (Sri Naini Narsimha Reddy): شبیر بھائی! ہمارے سی ایم صاحب نے نہیں کہا کہ Finance Commission of Delhi نے State surplus کا اعلان کیا۔ گجرات اور تلنگانہ ریاستوں کو surplus States کا اعلان کیا۔ اس بنیاد پر ہمارے سی ایم صاحب نے کہا کہ ہم surplus ہیں۔ 14 سال ہو گئے رہے کہ آندھرا حکومت میں رہیں گے۔ یہ تلنگانہ بنتے ہی surplus ہو گیا ہے۔ ہمارے سی ایم صاحب وہ ہیں۔ یہ ثابت کیا ہے۔

جناب محمد علی شبیر (Sri Mohd.Ali Shabbir): آپ 9 مہینے میں کر کے بول رہے ہیں تو آپ خوش ہو جائیے۔ آج 700 کسان مر گئے۔ یہی آپ کا development ہے تو خوشی منائیے تالیاں بجائیے۔ ہمیں کوئی غم نہیں ہے۔ ہم یہ چاہ رہے تھے کہ rich District ہونے سے ہمیں نقصان ہوگا۔ تلنگانہ کی عوام کو ہوگا۔ گورنمنٹ اسکیمس جیسے بی آر جی ایف اسکیم ہے، جو 9 اضلاع کو آ رہا ہے وہ بند ہو جائے گا۔ جو کروڑوں روپیہ ایک ایک ضلع کو آ رہا تھا وہ ختم ہو جائے گا۔ یہ ہماری گزارش ہے۔ آج آندھرا پردیش کے دس اضلاع میں سات اضلاع پچھڑے ہوئے ہیں جو حیدرآباد کے نزدیک ہیں۔ حیدرآباد، رنگاریڈی اور میدک کی وجہ سے ہی آمدنی ہے۔ باقی کے سات اضلاع میں income 17% ہے۔ سات اضلاع کی آمدنی 17 اور باقی اضلاع ملا کر 33% ہے تو اس لئے عادل آباد، نظام آباد اور کریم نگر بہت پچھڑے ہوئے ہیں۔ ہم اپنے آپ بغل بجا کر خوشیاں نہ منائیں، ہم آپ کو advise کر رہے ہیں کہ ہم مرکز کو اتنا بولنا بھائی پیسے دینے کے لئے نہیں۔ آپ دے رہے ہیں کیا مرکز سے زیادہ مطالبہ کر کے لینے سے؟ اس سے ہم کو زیادہ فائدہ ہوگا حالانکہ چیئرمین صاحب! agricultural growth...

The Governor himself has admitted in his address that there is decline in agriculture growth to a tune of 36%. అంటే, 36శాతం వరకు పడిపోయిందంటే, ఋతుపవనాలు సరైన సమయంలో రానందువల్ల, వ్యవసాయంలో అభివృద్ధి పడిపోతుంది. కానీ, అధ్యక్షా, ఇది చాలా ప్రమాదకరమైన నది. మన రాష్ట్రంలోని రైతులు 70 శాతం వరకు వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. అటువంటి సమయంలో కేవలం మాన్ సూనే కాకుండా, ఇంకా ఇతర కారణాలు కూడా ఉన్నాయి.

వ్యవసాయానికి సంబంధించి 8 గంటల విద్యుత్తుని ఇస్తామని ఇవ్వలేకపోయాము. రైతుల ఋణమాఫీ విషయంలో చాలా ఆలస్యంగా సుమారు 25శాతం మేర ఋణ మాఫీ చేయడం జరిగింది. సరైన సమయంలో రైతులకు ఆర్థికచేయూతను అందించలేకపోవడం వల్ల భవిష్యత్తులో ఆహార కొరత రాబోతున్నది. వ్యవసాయదారులకు సమస్యలు ప్రారంభం కాబోతున్నాయి కాబటిt, the Government should take a serious decision. The Finance Minister has to look into this issue and see as to how to overcome it. నిన్నటి రోజున వ్యవసాయ శాఖామాత్యులు నాలుగు మాసాలలో 69 మంది వరకు ఆత్మహత్యలు చేసుకున్నారని అని అక్టోబరు వరకూ లెక్కలు ఇచ్చారు. ప్రస్తుతం మార్చి మాసం నడుస్తోంది. ఏది ఏమి అయినప్పటికీ, ఆ లెక్కలు తప్పులు ఉన్నాయేమో తెలియదు కానీ, సుమారు 12 గంటలకు ఒక రైతు చొప్పున, రోజుకి ఇద్దరు రైతులు చనిపోతున్నట్లు పేపర్లో వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకూ గ్రామాల వారీగా దాదాపు ఐదు నుండి ఆరు వందల మంది రైతులు చనిపోయినట్లు గ్రామాల వారీగా మావద్ద సమాచారం ఉంది. ఈ సమాచారాన్ని త్వరలో గౌరవ ఛైర్మన్ ద్వారా ప్రభుత్వానికి అందచేస్తాము. ఏ చెరువులలోను ప్రస్తుతం నీళ్లు లేవు, రాబోయే సంవత్సరంలో ఋతుపవనాలు ఏ విధంగా వస్తాయో తెలియదు కాబట్టి, రైతులు ఇంకా ఆత్మహత్యలకు పాల్పడకుండా, వారికి విద్యుత్తు 7 గంటల పాటు అందే విధంగా తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. ఈరోజున అదే రైతులు తమకు రెండు విడతలుగా విద్యుత్తును ఇవ్వమంటున్నారు. ఎందుకంటే, వారి బోర్లలో నీరు లేక పోవడం వలన 7 గంటల విద్యుత్తు ఇచ్చినా ఉపయోగం ఉండడం లేదు కాబట్టి, ఆ విద్యుత్తును రెండు విడతులుగా ఇవ్వమని వారందరూ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

1.00 మ. రైతులకి నిరంతరాయంగా ఏడుగంటల విద్యుత్తు ఇస్తామని చెప్పాం. మాకు బోర్లలో నీళ్లే లేకుండా పోయాయి. ఏడు గంటలు ఇస్తే ఏం చేస్తాం, మూడు గంటలు ఇవ్వండి అంటున్నారు. గతంలో రైతులంతా ఒకటే విడతలో కరెంటు అడిగేవారు, కాని ఇప్పుడు రెండు దఫాలుగా ఇవ్వమని కోరుతున్నారు. పరిస్థితి చాలా తీవ్రంగా ఉంది. దయచేసి రైతులకి న్యాయం చెయ్యండి. నేను ప్రభుత్వానికి సలహాలు మాత్రమే ఇస్తున్నాను కాని, విమర్శలకి పోవడం లేదు. మరి సంక్షేమ రంగానికి వచ్చినట్లయితే, మన గౌరవ ఆర్థిక మంత్రిగారు కూడా బి.సి. వర్గానికి చెందిన వారు. యూనివర్సిటి విద్యార్థులు కూడా వారి గురించి గొప్పగా చెబుతుంటారు.

ہمارے اللہ راجندر صاحب وزیر فینانس بنے ہیں ہمارے غریبوں کے لئے بہت سارا ہوگا لیکن افسوس...

ఈ రోజు బడ్జెట్‌లో S.C.లకు రూ.7579 కోట్లు కేటాయించి, విడుదల చేసింది మాత్రం కేవలం రూ 1055 కోట్లు మాత్రమే. అంటే కేవలం 15 శాతమే. అలాగే గిరిజనులకు 18 శాతం మాత్రమే విడుదల చేయడం జరిగింది. రూ. 4599 కోట్లు కేటాయించగా, రూ 855 కోట్లు మాత్రమే విడుదల చేసారు. అది నిన్నటి వరకు. రేపు, ఎల్లుండిలో విడుదల చేస్తే సంతోషపడతాను. అలాగే బి.సి. ల సంక్షేమానికి 64 శాతం నిధులు విడుదల చేసారు. ఇది కొంచెం పరవాలేదు. మరి మైనారిటీలకు రూ.1030 కోట్లకి గాను, ఇప్పటివరకు కేవలం రూ.437 కోట్లు మాత్రమే విడుదల చేసారు. అంటే 24.74 శాతం మాత్రమే. ఎస్సీ, ఎస్టీ, బిసీ మరియు మైనారిటీల సంక్షేమం కోసం, ఈ రాష్ట్రానికి వెన్నెముకగా ఉన్న ప్రజల కోసం బడ్జెట్‌లో కేటాయించిన మొత్తంలోంచి, మార్చి 9వ తేదీ నాటికి కేవలం 24

శాతం మాత్రమే విడుదల చేయడం జరిగింది. మిగతా 75 శాతం ఎప్పుడు రిలీజ్‌చేస్తారు? మీరు బి.సి . వర్గానికి చెందిన వారు కాబట్టి, నాలుగైదు రోజులలో ఈ బడ్జెట్‌ను రిలీజ్ చేసి, శభాష్ అనిపించుకుంటారని ఆశిస్తున్నాను.

میں آپ سے امید کر رہا ہوں کہ آپ نام لائیں گے، میں criticize نہیں کر رہا ہوں، میں آپ سے خواہش بھی کرتا ہوں ایس سی، ایس ٹی اور اقلیتوں سے آپ نے جو وعدہ کیا، اس کو پورا کیجئے۔

ఇకపోతే land for poor/dalits వివరాలకు పోకుండా, నాకు తెలిసినంత వరకు ఇప్పటివరకు ఒక్క ఎకరం కూడా ప్రభుత్వం కొనలేదు. ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్న చోట కొన్ని చోట్ల పంపిణీ చేసారు. కాని అది very very nominal అక్కడ గుట్టలు, రాళ్లు, చెట్లు నిండి ఉన్నాయి. అందులో అసైన్డ్ లాండ్స్ కూడా ఉన్నాయి.

ارے بھائی ہم بول رہے ہیں، آپ کو جواب منسٹر صاحب دیں گے۔

దళితుల గురించి 15 శాతం రిలీజ్ చేసి, దేశచరిత్రలో నిలిచిపోండి. దళితులకి కేవలం 15 శాతమే అంటే ఎంత అవమానం. భూమిని త్వరగా కొనమని చెబుతున్నాము, నిధులను త్వరగా ఖర్చు చేయమని చెబుతున్నాము.

یہاں ہمارے ڈپٹی سی ایم صاحب بھی ہیں گورنر صاحب کی تقریر میں اقلیتوں کے لئے 12% reservations کا لفظ ہی نکال دیا گیا پچھلے سال 12% کے بجائے آپ کے سامنے کہا گیا کہ 11% مسلم آبادی ہے۔ پھر کہا گیا کہ printing mistake ہے ہم نے کہا کہ ٹھیک ہے۔ گورنر کی تقریر میں آپ دیکھئے صفحہ نمبر 5 پر اقلیتوں کے لئے 12% تحفظات کا کوئی ذکر نہیں ہے، بی سی کمیشن کی بات کی کمیشن دونوں کا ڈالا گیا، اقلیتوں کا بھی ڈالا گیا، ایس ٹی کا بھی ڈالا گیا، لیکن ایس ٹی کا لفظ اس میں لکھا ہوا ہے لیکن ایس ٹی کے ساتھ کیا کیا گیا... Do not say you will strive, say you will... کا مطلب کیا ہے؟

మేము గిరిజనుల కొసం ప్రయత్నం చేస్తాము. 12 శాతం అనే పదం రాసారు.

Strive مطلب کوشش کرتا ہوں۔ آپ لوگوں ہی نے کہا کہ کوشش کیوں؟ آپ لوگوں ہی نے کہا کہ دل میں اگر کرنے کا ہے، نیت صاف ہے تو کام ہوتا، مگر اقلیتوں کے یہ 12% تحفظات۔۔۔

ఎంక్వైరీ కమీషన్ వేసినారు అంటున్నారు. నాకు చాలా ఆశ్చర్యం కలుగుతున్నది. బ్యాక్‌వర్డ్ క్లాస్ కమిషన్ అనేది Constitutional and Legally Valid Commission ఆ కమిషన్‌కి పూర్తి అధికారాలు ఉంటాయి. ఏ కమ్యూనిటిని include చెయ్యాలి, ఏ కమ్యూనిటిని తీసివేయాలి అనే పవర్ BC Commissionకు మాత్రమే ఉంటుంది. Commission of Inquiries Act, 1952 క్రింద వేస్తే ఎక్కడున్నా తుపాకి పేలితే అప్పుడు ఈ యాక్ట్ కింద కమీషన్ వేస్తారు. మీరు దీనికింద కమీషన్ వేసి, మేమిచ్చాం, మేమిచ్చాం అంటే దీనికి sanctity ఏముంది, లీగల్‌గా ఏమున్నది? చల్లప్ప గారిని, సుధీర్ గారిని వేసారు. కాని దీనికి ఆ కమిషన్‌కి సంబంధం లేదు. మీరు సమగ్ర సర్వే చేశామని అన్నారు. పూర్తి సమాచారం సేకరించామని చెప్పారు. మరి అలాంటప్పుడు ఈ కమిషన్‌లు ఎందుకు? వేయదల్చుకుంటే బ్యాక్‌వర్డ్ క్లాస్ కమిషన్‌వెయ్యండి, దానికి సుప్రీం కోర్టు శాంక్షన్ ఉన్నది. గవర్నమెంటు అఫ్ ఇండియా ఉన్నది. ఆ కమిషన్‌కు అధికారాలు ఉన్నాయి. నాలుగు నుంచి పన్నెండు చెయ్యాలా, తొమ్మిది చెయ్యాలా లేక మూడు చెయ్యాలా, తీసివెయ్యాలా ఇలాంటివన్నీ అప్పుడు నిర్ణయించండి. కాబట్టి దయచేసి సర్దుబాటు చేసుకోండి న్యాయపరమైన సలహాలు తీసుకోండి. వట్టిగా గాలి మాటలు మాట్లాడితే, లాభం కంటే నష్టం చేసిన వాళ్లవుతారు. ప్రస్తుతం నడుస్తున్న నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్‌కి నష్టం చేసిన వాళ్లవుతారు. అలాగే మరికొన్ని పథకాలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్

صاحب! آپ نے 5 منٹ کہا، میں پانچ منٹ میں ختم کر رہا ہوں۔ کلیان لکشمی اور شادی مبارک کس حال میں ہے آپ کو خوب معلوم ہے، آپ نے پانچ منٹ کہا، میں پانچ منٹ میں ختم کر رہا ہوں۔ Tribal کا کوئی application نہیں ہے۔ بچو! اگر اس کے ایسے رولس ہیں، tribal کا rule نہیں ہے ایس ٹی، tribal کا application نہیں ہے، minorities کا بھی نہیں ہے جیسا کہ ہمارے الطاف صاحب نے ابھی کہا کہ اس میں اتنے رولس لگا دئے گئے ہیں اس کو ابھی تھوڑا کم کیجئے۔ اچھی اسکیم ہے، ہم 25 ہزار دے رہے تھے آپ 51 ہزار دے رہے ہیں، بہت خوشی کی بات ہے مگر اس میں قانون اتنا بنائے ہیں کہ لوگ پھرتے پھرتے تھک جا رہے ہیں اس میں تھوڑی ترمیم کرکے اس کو relaxation کرکے تھوڑا آسان بنائیے تاکہ لوگ اس سے فائدہ اٹھا سکیں۔ آپ نے 20 کروڑ دے، وہ خرچ نہیں ہو رہا ہے۔ آپ نے پیسے دئے، آپ کی نیت بہت اچھی ہے، آپ کے آفیسرس کچھ کرنے کے لئے تیار نہیں ہیں کیونکہ رولس ایسے بنا دئے گئے کہ آفیسر بول رہا ہے کہ میں کیوں لکھ کر دوں صاحب کہ وہ کب پیدا ہوئی، کہاں پیدا ہوئی، اس کی عمر 18 سال ہے؟

ఎక్కడనో పుట్టారు బీదవాళ్లు. MRO దగ్గరకు పోతే నేను ఎందుకు ఇస్తానంటాడు నాకేం సంబంధం అని అంటాడు. గౌరవ మంత్రిగారు రిప్లైలో చెప్పాలి. తరువాత ఆసరా పింఛన్లు పెంచినందుకు ధన్యవాదాలు.

جناب ایٹالہ راجندر (Sri Eatala Rajender): ابھی بتا رہے تھے کہ نیت تو ہے تھوڑا خرچ کرو کون سا خرچ؟

جناب محمد علی شبیر (Janab Mohd.Ali Shabbir): میں آپ سے یہ نہیں کہہ رہا ہوں کہ آپ نے بالکل نہیں کیا۔ اسی لئے میں نے کہا، اس کے بعد چیرمین صاحب! آپ کی اسکیم آسرا اچھی ہے جو رقم ایک ہزار تک بڑھائی گئی مگر ایسا ہر کوئی disturb کیا تو کیسے ہوگا؟

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): صاحب! شبیر بھائی کو ایسا ہے کہ عینک لگا کر دیکھئے، ان کو ہر چیز شک کی نظر سے دکھائی دیتی، ان کو شروع میں بول دیا گیا ہو، اچھے کام کو بھی شک کی نظر سے بتا رہے ہیں۔ ضرور صاحب، آپ جو مشورے دے رہے ہیں، اس میں تبدیلیاں لانا ہے تو ضرور لائیں گے، جہاں تک ہو سکے گا implement کریں گے۔ آپ کتنی شادیاں کروائے صاحب؟ 14 کروڑ خرچ ہو چکے ہیں، 5,000 درخواستیں آئیں جن میں سے 3,200 کی شادی ہو چکی ہے، رقم منظور ہو چکی ہے۔

جناب محمد علی شبیر (Janab Mohd.Ali Shabbir): ہمارے ڈپٹی سی ایم صاحب نے تو 40,000 شادیاں کرنے کا وعدہ کیا تھا، اب بول رہے ہیں کہ 2,000 درخواستیں آئیں، مگر افسوس کہ 40,000 سے 2,000 کو آ گئے آپ۔ بیٹھئے صاحب بیٹھئے، آپ اپنے الفاظ کو یاد کیجئے۔ کیوں کہا آپ نے ہاؤز میں 40,000؟ اور آسرا پنشن آپ نے 200 کو ہزار کیا، قابل مبارکباد ہے مگر اب اس کے اندر۔۔۔

అత్తా, కోడలికి పంచాయతి పెట్టారు మీరు. కోడలంటుంది ఒకటే పింఛనట, నీకిస్తే నాకు పోతుంది,

آپ دونوں ساس بہو کی لڑائی میں 4,90,000 پینشن کے جھگڑے میں...already UPA Government

యుపిఎ ప్రభుత్వం బీడి కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్‌లో వెయ్యిరూపాయలు ఆల్‌రెడి ఉంది. మీరు ప్రావిడెంట్ ఫండ్ లేని వారికి ఇస్తామన్నారు. చాలా సంతోషం. కాని దానిలో పంచాయతి ఏమి పెట్టారంటే ఒక ఇంటి నుంచి ఒకరికే పింఛను ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనివల్ల తండ్రి కొడుకులకి, అత్తాకోడలికి మధ్య గొడవలవుతున్నాయి. దయచేసి ఈ రకమైన పరిస్థితులని చక్కదిద్దండి. అర్హులైన వారు చాలా కొద్దిమంది మాత్రమే ఉంటారు కాబట్టి వారిని కూడా కన్సిడర్ చెయ్యండి.

అలాగే గృహనిర్మాణం, కెజి టు పిజి, మహిళా సంక్షేమం, ప్రత్యేకంగా భారతదేశ చరిత్రలోనే లేదు మంత్రి వర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు దక్కలేదు. జనాభాలో 50 శాతం ఉన్న మహిళల్లో ఏ ఒక్క మహిళకి మంత్రి పదవి కల్పించలేదు. ఇది ఏ రాష్ట్రంలోను లేదు, కొత్త రాష్ట్రమయిన ఒక్క తెలంగాణా రాష్ట్రంలో తప్ప. ఎనిమిది మంది పార్లమెంటరీ సెక్రటరీలను నియమిస్తే, అందులో కూడా ఒక్క మహిళ లేదు. అలాగే వాటర్ గ్రిడ్ గురించి చెప్పాలంటే అది ఆకాశం మీద ఉందా, భూమి మీద ఉందా ? ఈ రోజు న్యూస్ పేపర్ మొదటి పేజీలో చూసాను. ఆదిలాబాద్ జిల్లాలో నీళ్ల ఇబ్బంది గురించి రాసారు. అంతేకాదు రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలో నీటి ఎద్దడి గురించి ఫొటోలతో సహా వేసారు. మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉన్నది.

ارے بھوک لگی اس کو دال کھانا دو۔ میں بریانی دیتا ہوں، میں بریانی دیتا ہوں، بریانی کب ملے گی؟ وہ بریانی دینے کے وقت دو، ہم خوشی منائیں گے، لیکن آج تو بھوکا ہے ترس رہا ہے پانی کو۔

కుండ నీళ్ల గురించి గంటల తరబడి నిలబడుతున్నారు, ఘర్షణలు పడుతున్నారు. దానిగురించి, ఈ గ్రిడ్ గురించి మాట్లాడాలి. మిషన్ కాకతీయ గురించి మంత్రిగారు ప్రచారం చేసారు. ఎనర్జీ గురించి ఆరువేల మెగావాట్లని గొప్పగా చెప్పడం జరిగింది.

Energy صاحب، گورنر کی تقریر میں 6,000 میگاواٹ پاور بڑھانے کے بارے میں کہا گیا ہے۔ بہت خوشی کی بات ہے 9 مہینے سے زیادہ ہو گیا، اب تک صرف بھوپال پلی میں جا کر 600 میگاواٹ کا ایک جگہ foundation stone رکھا گیا ہے۔

ఎక్కడ అధ్యక్షా, ఆరువేల మెగావాట్ల విద్యుత్తు ఎలా వస్తుంది? గతంలో నేను ఎనర్జీ మినిస్టర్‌గా ఉన్నప్పుడు కొత్తగుడెంలో వేస్తే ఆరువందలు, భూపాలపల్లిలో వేసినప్పుడు పన్నెండు వందల మెగావాట్ల విద్యుత్తు వస్తుంది తప్ప, ఈ ప్రభుత్వం పది నెలల్లో ఎలా తెస్తుంది? రీజ్బి జీట్టబ్బ్చుజజౌట్ట? ఎనర్జి మినిస్టర్‌గా నేను ఛాలెంజ్ చేస్తున్నా. ఎలా ఆరువేల మెగావాట్లు వస్తుంది ? ఒక్క థర్మల్ ప్లాంటు రావాలంటే కనీసం నాలుగు సంవత్సరాలు కావాలి. ఒక హైడ్రో ప్లాంటు రావాలంటే మినిమం మూడున్నర నుంచి నాలుగు సంవత్సరాలు కావాలి. మరి మీరు ఆరువేల మెగావాట్లు ఆకాశంనుంచి తీసుకువస్తారా? ఆ విషయం గురించి చెప్పడం లేదు. గవర్నర్ గారి ప్రసంగంలో ఏమీ లేదు కాబట్టి, నేను దీనిని వ్యతిరేకిస్తూ, భవిష్యత్తులో నేను చెప్పిన మంచి మాటలు చేసి చూపిస్తారని

میں آخر میں ایک شعر بول کر اپنی تقریر ختم کرتا ہوں۔ بولنے کے لئے بہت تھا مگر آپ ختم کرنے کے لئے کہہ رہے ہیں۔

عمر دراز مانگ کے لائے تھے چار دن
دو آرزو میں کٹ گئے دو انتظار میں

فینانس منسٹر صاحب سے درخواست کرتے ہوئے میں آپ کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے موقع دیا۔ شکریہ۔

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పైన ప్రసంగించడానికి నాకు అవకాశం కల్పించినందుకు నా ధన్యవాదాలు. తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తరువాత, ఇది నా రెండవ ప్రసంగం. ఈ తొమ్మిది నెలల కాలంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలుజరిగాయి. ప్రధానంగా పేదలకు ఆసరా ఇచ్చే వినూత్నమైన కార్యక్రమాలు అనేకం చేపట్టడం జరిగింది. గతంలో అర్థవై రూపాయలు, రెండువందల రూపాయలు ఈ రకంగా పింఛన్లు వస్తుండేవి. కాని ఈ రోజున వృద్ధులైన వారికి వెయ్యి రూపాయలు పింఛను అందుతున్నది. ఆ కారణంగా ఈ రోజున వారి కళ్లలో ఆనందం చూడగలుగుతున్నాము. అంతేకాకుండా వికలాంగులు, వితంతువులకు రూ.1500 పింఛను అందచేస్తున్నారు. ఈ రోజున వృద్ధులకు వెయ్యి రూపాయలు పింఛను రూపంలో అందచేయడం వలన కుటుంబంలో వారిని ఆదరంగా, ప్రేమతో చూసుకుంటున్నారు. తెలంగాణ వస్తే ఏమి వస్తుంది అని ప్రశ్నించిన వారికి అలాంటి మంచి కార్యక్రమం వస్తుంది అని అమలు చేసి చూపించాం. గౌరవ ముఖ్యమంత్రిగారు అలాంటి మంచి ఆలోచనలు చేస్తున్నారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారు. అలాగే బడ్జెట్‌లో ఎస్సీల కొరకు రూ.50,000 కోట్లు, బి.సి. ల కొరకు రూ.25,000 కోట్లు, మరియు మైనారిటీలు, ఎస్టీల కోసం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు చేపట్టడం జరుగుతున్నది.

అంతేకాకుండా మేనిఫెస్టోలో పెట్టిన 42 అంశాలలోనే కాకుండా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలు పెట్టి, పేదవాళ్లు

ఆడపిల్లల పెళ్లిళ్లు చేయగల స్థితిని కల్పించారు. స్వయంగా వారికి చెక్కులిచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. పాత బస్తీలో ఉన్న మైనారిటీల కోసం షాదీ ముబారక్ పథకం క్రింద రూ. 51,000 వారికి అందచేయడం జరుగుతున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి ఉద్యోగుల పాత్ర కీలకమైనది. వారికోసం వేతనాలు సవరిస్తూ, 43శాతం ఫిట్‌మెంట్ ప్రకటించి, ఇది friendly Goverment అనిపించుకున్నది. అధ్యక్షా, మీరు కూడా ఉద్యమ నాయకులు. ఎంతో పోరాటం చేసినవాళ్లు. ఈ రోజున శాసన మండలి ఛైర్మెన్‌గా ఉన్నందుకు మేము ఎంతో సంతోషిస్తున్నాము. ఛైర్మెన్ అంటే పెద్ద హోదా. భవిష్యత్తులో మంత్రిపదవిని కూడా అలంకరించాలని మేము కోరుకుంటున్నాము.

1.20 మ. అధ్యక్షా, హైదరాబాదు నగరాన్ని ఒక విశ్వనగరంగా తీర్చిదిద్దాలి. ప్రతి ఒక్కరి దృష్టి హైదరాబాదు నగరం పైన ఉన్నది. దేశ విదేశాల నుంచి వచ్చిన వారు కూడా హైదరాబాదులో మంచి ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ చేయాలి. కేంద్ర ప్రభుత్వం కూడా మనకు ఐటిఐఆర్‌ను ఇవ్వడం జరిగింది. ఆ రకంగా హైదరాబాదు చుట్టు ప్రక్కల ప్రాంతాలన్నీ 5 స్పాట్లలో ఐటిఐఆర్ యొక్క కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయి. దీనివల్ల దాదాపు 3, 4 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించబడతాయి.

అదేవిధంగా, ఈ రోజు పోలీసు వ్యవస్థకు సంబంధించి చూసినట్లయితే, గౌరవ హోం మినిస్టరు గారు కూడా సభలో ఉన్నారు. ఈరోజు ఎక్కడ, ఏ చౌరస్తా లో చూసినా చూడచక్కని ఇన్నోవా వాహనాలు కుయ్యా, కుయ్యా, కుయ్యా అనుకుంటూ కనిపిస్తున్నాయి. ఏ ప్రాంతంలో ఏ సంఘటన జరిగినా తక్షణమే వారిని పట్టుకోవడం జరుగుతోంది. ఈరోజు హైదరాబాదు నగరంలో శాంతిభద్రతల పరిస్థితి ఎంతో మెరుగుపడింది. ఇది కేవలం తెలంగాణ ప్రభుత్వం రావడం వలనే జరిగిందని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను. ఆ విధంగా ప్రజలలో విశ్వాసం ఉంది. మొన్ననే ఒక సర్వే జరిగితే, హైదరాబాదు ది బెస్ట్ సిటీగా మంచి పేరు వచ్చిందని నివేదికలో వెల్లడైంది. ఈ రోజున మనకు భగవంతుడు ఇచ్చిన మంచి అవకాశం ఇది దక్కన్ పీఠభూమి. ఇక్కడ తేమ శాతం తక్కువ ఉండడం వల్ల, ఈరోజు ఎన్నో పరిశ్రమలు వచ్చే అవకాశం ఉన్నది. ఈరోజు ముఖ్యమంత్రిగారు హైదరాబాదు నగరంలో అన్ని వసతులను ఏర్పాటు చేయడం జరుగుతోందని కూడా నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ రాష్ట్రంలో మరొక అంశం ప్రధానమైనది ఏమిటంటే, త్రాగు నీరు. గతంలో ఎక్కడుంటే అక్కడ నీరు త్రాగేవారం. కానీ, ఈ రోజు వాటర్ బాటిల్ ఉందా అని సుమారు రూ.25లకు బయట అమ్ముతుంటే, 5 స్టార్ హోటళ్ళలో అయితే రూ.100, 150లకు వాటర్ బాటిళ్ళు అమ్ముతున్నారు. అటువంటిది ఈరోజు పేద ప్రజలు కూడా స్వచ్ఛమైన నీరు త్రాగాలనే ఉద్దేశంతోనే వాటర్ గ్రిడ్ కార్యక్రమాన్ని పెట్టి, వాడవాడలా ప్రతి తండాలో, ప్రతి గుడిసెలో ఇంటింటికి నల్లా ఇవ్వాలనే సంకల్పం చేశారు. అంతేకాదు, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా ఆయన 4 సంవత్సరాల పాటు ఇంటింటికీ నీటిని ఇవ్వకపోతే, తదుపరి ఎన్నికలలో పోటీ చేయమని చెప్పిన దమ్ము, ధైర్యం ఉన్న నాయకుడు మా కేసీఆర్‌గారు. అటువంటి ఒక మంచి ఆలోచనతో, మంచి కార్యక్రమాలతో ఈ ప్రభుత్వం ముందుకు వెడుతోంది. అటువంటి వారిని ప్రోత్సహించవలసిన అవసరం ఈ రోజు ప్రతిపక్షసభ్యులకు, పార్టీలకు కూడా ఉందని ఈ సందర్భంగా తమ ద్వారా నేను మనవిచేస్తున్నాను.

మిషన్ కాకతీయకు సంబంధించి చూసినట్లయితే, కాకతీయుల కాలం నాటి చెరువులను ఇప్పటివరకూ తట్టెడు మట్టితో, ఇంతవరకూ పూడిక తీత తీయలేదు. గతంలో బంగారం లాగా ఉన్న చెరువులు ఈరోజున తాంబలం లాగా తయారయ్యాయి. ఎప్పుడు కూడా మట్టి తీయలేదు. అటువంటి చెరువులను మిషన్ కాకతీయ ద్వారా ఒక ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని, సుమారు 4,600 చెరువులను పరిరక్షించే క్రమంలో టెండర్లను కూడా పిలవడం జరుగుతోంది. ఈరోజు తెలంగాణలో పెద్ద పెద్ద ప్రాజెక్టులు లేక అన్యాయానికి గురయ్యాము. కాబట్టి, ఈ మిషన్ కాకతీయ మనకు ఎంతో ఉపయోగపడుతుందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తూ, తమరి ఆదేశానుసారం నేను మాట్లాడవలసింది ఇంకా చాలా వుంది. ఇంకా రెండు గంటల సమయం పడుతుంది. వ్రాస్తే రామాయణమంతా, చెప్తే భాగవతమంత గా ఈ ప్రభుత్వం 9 నెలల కాలం పనిచేసిందని తెలియజేస్తూ గవర్నరు గారి ప్రసంగం చేశారో, దానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, రాజ్యాంగ ప్రతినిధి మన గవర్నరుగారి ప్రసంగం అర్థ సత్యాలతో కూడుకున్నటువంటి ప్రసంగం. ఇప్పుడే మన సభ్యులు చెప్పినట్లు "సర్వజన హితాయ – సర్వజన సుఖాయ" కాదు అధ్యక్షా, కొంతమందికి హితాయ, కొంతమందికి సుఖాయ అనే కార్యక్రమంలో మనస్ఫూర్తిగా వారికి కృతజ్ఞతలు చెప్పలేకపోతున్నాను. ఏ రకంగా కృతజ్ఞతలు చెప్పాలి? ఇది రైతు స్వరాజ్య వేదిక ద్వారా 748మంది రైతులు ఆత్మహత్య చేసుకున్న వివరాలను మీ ద్వారా మంత్రిగారికి ఇచ్చాము. దానికి కృతజ్ఞతలు చెప్పాలా? వీరోచితంగా పోరాటం చేసి, 1200 పైన అమరవీరుల రికార్డులను చూస్తే అందులో ఎంతమందికి ఇచ్చారో, అది 400, 500 మందికి

ఇచ్చి ఉంటారో, అది కూడా డిస్ప్యూట్ ఉంది. ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలలో సర్వజన హితంగా ఉద్యమం జరిగిన నేపథ్యంలో...

శ్రీ నాయిని నర్సింహారెడ్డి (హోంశాఖ మాత్యులు): అది నీ పుణ్యమే. అంతే కానీ, ఇంక మాది ఏమీ లేదు...

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : ముఖ్యమంత్రిగారు అది మా పుణ్యమా? మీ పుణ్యమా అన లేదు. కనీసం తెలంగాణ ఇచ్చాము అదన్నా గుర్తుపెట్టుకోండి. కాంగ్రెస్ పార్టీ, శ్రీమతి సోనియా గాంధీ గారు లేకపోతే తెలంగాణ వచ్చేదే కాదు. అయితే, అధ్యక్షా, నేను ఏమంటున్నానంటే, ఇంత బ్రహ్మాండంగా జరుగుతుందని మీరు అధి కార పక్ష సభ్యులు మొత్తం డోలు కొట్టండి. బంగారు తెలంగాణ సినిమా స్క్రిప్టు మాత్రం బ్రహ్మాండంగా ఉంది. స్క్రిప్టుకి డైరెక్షన్, పాత్ర లలో సినిమా నడవాలంటే, డైరెక్షన్ కరెక్టుగా లేదు, కేవలం ఊహాజని తంగా ఉంది. చాలా దూరం పోయారు. పరిగెత్తి పాలు త్రాగించకుండా, మాకు నిలబెట్టి నీరు త్రాగించండని ప్రతిపక్షం చెపు తోంది. నేను చెప్పేది మీరు అర్థం చేసుకోండని ఈ సందర్భంగా చెపుతున్నాను. ప్రస్తుతం ఆర్థిక శాఖామాత్యులు కూడా సభలో ఉన్నారు. వారే బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈరోజు అనేక వాగ్దానాలతో అంటే, ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచిపోయి, తొమ్మిది మాసా లు పూర్తయ్యి, పదవ మాసంలోకి అడుగుపెడుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో నేను మీ ద్వారా నేను ప్రభుత్వానికి తెలియజేసేది ఏమి టంటే, మేము తెలంగాణ ఇచ్చిన పార్టీగా, ముఖ్యమంత్రిగారి లెక్కలు ఎలా ఉన్నా, ఈరోజు మీ ప్రభుత్వంలో, మీ పాలనలో ఉద్యమ సమ యంలో ప్రజలు ముందుకు వచ్చి తెలంగాణ కోరుకున్నారో, శెభాష్ కేసిఆర్ గారు, శెభాష్ తెలంగాణ ప్రభుత్వం అని ఉస్మానియా విశ్వవి ద్యాలయ విద్యార్థులు వచ్చి, రహదారుల మీద సంబరాలు చేసుకో వాలి. ఆ విధంగా ఈ ప్రభుత్వం క్రియేట్ చేయవలసి ఉంది. సుమారు 25,000 ఉద్యోగాలకు మీరు నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఈ సంవత్సరం ఫీజు రీయింబర్సుమెంటు 2,200కోట్లు 2014-15 సంవత్సరానికి లేదు. రైతాంగం వచ్చి సంబరాలు చేసుకునేటట్లు చేస్తే, అప్పుడు మేము మనస్ఫూర్తిగా మీకు కూడా సంబరాలు చేయిస్తాము. బరా బర్ చేస్తాం కానీ, ఇప్పుడు మేము స్క్రిప్ట్ ఇచ్చామని, బంగారు తెలంగాణ సినిమాని చూపిస్తామని, మమ్మల్ని కూడా సంబరాలలో పాల్గొనమంటే, ఇది అయ్యే పని కాదని తెలియజేస్తున్నాను. మీరు ఎప్పటికప్పుడు నిర్మాణాత్మకంగా, ఏ లోపాలు ఉన్నాయో తెలియజే స్తున్నాను.

మీరు అనేక సందర్భాలలో అంకెలను వివరాలతో సహా చెప్పారు. నేను వ్యవసాయ రంగానికి సంబంధించి చిన్న చిన్న ఉదాహరణలతో చెబుతున్నాను. మీకు బరాబరిగా స్వాగతం పలుకుతున్నాం. కాంగ్రెస్, యూపిఏ రూ.73,000కోట్లు దేశవ్యాప్తంగా ఇస్తే, ఈ రాష్ట్రానికి ఆ నాడు సుమారు రూ.17,000కోట్లు ఋణ మాఫీ చేసింది. మీరు రూ.4,250కోట్లు ఋణమాఫీ పథకం పర్ఫార్మ్ చేసి, ఆ చేసిన దానిలో కూడా ఈ రోజున రెండవ దఫా చేయడానికి సుమారు 7 లక్షల మంది రైతులు అనర్హులుగా చేర్చే కార్యక్రమాన్ని మీ డిపార్టుమెంటు తయారు చేసింది. ఎందుకంటే, క్రొత్త ఋణాలని పొందలేకపోయారు. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ఈఫార్మ్‌లు, ఈ పాసీలు మొదలైన గ్రౌండ్ లెవెల్ రియాల్టీలు చాలా ఉన్నాయి. ఆ ఋణ మాఫీ వ్యవహా రంలో ఇబ్బందులు ఉన్నాయి. అవి మీరు గ్రహించండి. గవర్నరు గారి ప్రసంగంలో కరవు మండలాలలో మొత్తం 1/3 కరవు ఉంది. అవి వర్షాభావ పరిస్థితులు, అనేక ఇతర కారణాలు ఉండవచ్చు. సుమారు 350 మండలాలకు పైన సాధారణ వర్షపాతం కంటె తక్కు వగా ఉంది. కరవును ప్రకటించవలసిన పరిస్థితి లేదు. కేంద్రప్ర భుత్వం నుంచి నిధులు వచ్చే పరిస్థితి లేదు. మీరు కేంద్రప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకు వెళ్ళలేదు. గవర్నరు గారు కనీసం మాట వరుసకు కూడా ఇన్ని మండలాలలో కరవు ఉంది, ఫలానా కారణం ఉందని ఆయన ప్రసంగంలో పొందుపరచకపోవడం చాలా దారుణం.

ఈ రోజు వ్యవసాయ రంగం గురించి ఎందుకు మొదలు పెట్టా నంటే, అన్నపూర్ణలాంటి తెలంగాణ కావాలనే వ్యక్తులలో నేను కూడా ఒకడిని. ఈ రోజు రైతాంగం అనేక ఇబ్బందులలో ఉన్నారు. విద్యుత్తు కోతలు, అప్రకటిత విద్యుత్తు కోతలు ఉన్నాయి. బోరు బావులు ఎండిపోయి, రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. అన్నమో రామ చంద్రా అనే పరిస్థితి ఉంది. ఒక్క రైతును కూడా గౌరవ ముఖ్య మంత్రిగారు ఒక భరోసా ఇవ్వలేదు. వారి యొక్క ఫాం హౌస్‌లో ఎక రానికి కోటి రూపాయలు వస్తాయని అదే ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాని, ఆ రైతులకు భరోసా ఇచ్చే కార్యక్రమంలో మాత్రం ఈ ప్రభుత్వం వైఫల్యం చెందిందని చెప్పడానికి నేను వెనుకాడను. రైతాంగానికి భరోసా ఇవ్వడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందింది. మీరు రబీ పంటలు వేసుకోవద్దనే ప్రకటను చేశారు తప్ప ఖమ్మం జిల్లాలో వేలాది ఎకరాల పంట నీరు లేక పొలాలు ఎండిపోతున్నాయి. విద్యుత్తు లేదు, నీరు లేదు. ఇంకా అనేక కార్యక్రమాలు ఉన్నాయి కాబట్టి, మీరు చేసిన మంచిని బరాబర్ మంచి అని చెపుతాం. మీరు చేయబోయే కార్యక్రమాలకు, మీరు ఇచ్చినటువంటి వాదాలు అనేకం ఉన్నాయి.

అదేవిధంగా విద్యకు సంబంధించి కేజి టు పిజికి రూ.25కోట్లు పెట్టారు. గతంలో మేము అబ్జక్ట్ చేశాం. అవి కాగితాలు కొనడానికి కూడా సరిపోదు. ఈరోజుకి 56 శాతం మేర బడులలో పిల్లలు కరువు.

ప్రస్తుత పరిస్థితులలో ఒక్క విద్యార్థి లేని బడులు సుమారు 456 ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో 17, ఆదిలాబాద్‌లో 61, కరీంనగర్‌లో 73, మెదక్‌లో 24 ఉన్నాయి. ఈ రకంగా ప్రాథమిక విద్య పరిస్థితి ఉన్నది. అనేక రకాలుగా, ప్రాథమికోన్నత పాఠశాలలు సుమారు 5, ఉన్నత పాఠశాలలు 3 వరకు ఉన్నాయి. 1 నుంచి 10 మంది విద్యార్థుల వరకు సుమారు 1021 పాఠశాలలు ఉన్నాయి. అలాగే 11 నుంచి 20 మంది దాకా ఉన్న పిల్లలు 2,774 వరకూ ఉన్నాయి. ఈ విధంగా అంకెలలో విద్యావ్యవస్థ పరిస్థితి ఉన్నది.

పై కార్యక్రమాలకు సంబంధించి మీరు విద్యార్థులకు సన్నబియ్యం పెడుతున్నారు, శెభాష్, చాలా మంచి కార్యక్రమం. దానిని మేము కూడా అభినందిస్తున్నాం. అటువంటి కార్యక్రమాలను మీరు చెయ్యండి, తప్పేమి లేదు. మీరు చేసే ప్రతి మంచి పనికి బరాబర్ వెల్‌కం చేస్తాము. అందులో కూడా సన్న బియ్యం పేరుతో చేస్తున్నారు, సంతోషం.

ఆర్థిక సహాయానికి సంబంధించి చూసినట్లయితే, కేంద్ర ప్రభుత్వం అనేక రకాలుగా BRGA గురించి ఇప్పుడే మా సభ్యులు కూడా చెప్పారు. వీటికిసంబంధించి కేంద్ర ప్రభుత్వం మీద తీర్మానం కూడా పెట్టాలని అన్నారు. మీరు అనుమతిస్తే, రేపయినా, ఎల్లుండైనా, మనమందరం యునానిమస్‌గా కేంద్ర వివక్షకు వ్యతిరేకంగా యునానిమస్‌గా క్రొత్త రాష్ట్రానికి నిధులు ఇవ్వాలని మీరు అనుమతిస్తే నేను కూడా ఒక రిజల్యూషన్‌ని మూవ్ చేసి, ఈ సభలో, ఆ సభలో కూడా కేంద్రానికి పంపించే ఆలోచన చేద్దాం. ఆ రకంగా, మేము కూడా కలిసి వస్తాము. ఇంకా నేను చెప్పవలసిన అంశాలు చాలా ఉన్నాయి కానీ మీరు బెల్లు కొట్టారు. కేసిఆర్ గారు బడ్జెట్‌లో చాలా అన్యాయాలు కూడా చేశారు.

ఇక గృహాలకు సంబంధించి చూసినట్లయితే, ఎన్నికల ముందు రెండు బెడ్ రూములు గల ఇళ్ళని కడతామని హామీలు ఇచ్చారు, పత్రికలలో ప్రకటనలు కూడా వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతో మీరు గృహాలు కడతామంటే బాగుండేది. ఇక్కడ గౌరవ మంత్రిగారు హౌసింగ్ మినిష్టరు, stated that we had a lot of expectations from the Union Budget for the housing sector but there is no clarity as what is the Centre plan for its own housing scheme. అధ్యక్షా, వారు ఆల్‌రెడీ 2022కి చెప్పేశారు. కేంద్రప్రభుత్వం సర్దార్ పటేల్ నేషనల్‌హౌసింగ్ మిషన్. అంటే, అప్పటివరకు ఈ కార్యక్రమం లేనట్టా అధ్యక్షా? ఈ రకంగా అనేక కార్యక్రమాలను నేను పత్రికలో కోడ్ చేస్తూ చెపుతాను. మీరు అవి ఎనాలసిస్ చేసి, పరిశీలించండి. ఈ రకంగా పెద్దఎత్తున నిధులలో కోతలు ఉంటే, ఏ రకంగా బంగారు తెలంగాణా చేస్తారు? ఏ రకంగా రాష్ట్రంలో పెట్టుబడులు వస్తాయి. ఇప్పుడు టి–పాస్ ఇచ్చారు, పారిశ్రామిక విధానం, దీనిని మళ్ళీ మర్చిపోయారు. గుజరాత్‌ను చేసినట్లు, కాంక్లేవులు పెట్టలేదు. మరి పెట్టుబడులు ఎలా వస్తాయి? ప్రాథమికంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కూడా డైవర్ట్ అయింది. మీరు ఖర్చుపెట్టింది 15 శాతం, ఖర్చు పెట్టవలసింది చాలా ఉంది అని ఇప్పుడే మా సభ్యులు చెప్పారు. మీరు ఒక నోడల్ ఏజన్సీని వేసుకుని, అనాక్ట్‌మెంటులో నోడల్ ఏజన్సీని స్పెషల్ సెక్రటరీ, కేటగిరీ సెక్రటరీ పెట్టి మానిటరింగ్ చేయాలి. ఇవన్నీ గౌరవ ఆర్థిక శాఖామాత్యులకు తెలుసు.

నోడల్ ఏజన్సీ, స్పెషల్ సెక్రటరీ ఎవరూ లేకుండా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కి ఆ రకంగా తూట్లు పొడిచారు. మన సమాజంలో 50 శాతం బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వారు ఉన్నారు. వారికి సంబంధించిన సబ్ ప్లాన్‌ని తీసుకువస్తామని గతంలో చెప్పలేదు, కనీసం ఇప్పుడైనా చెపుతారా? మీరు సబ్ ప్లాన్‌కి వ్యతిరేకం కాదని అన్నారు, మరి ఇప్పుడు ఆ సబ్ ప్లాన్‌ని తీసుకురండి. గవర్నరుగారి ప్రసంగంలో మాటవరసకు అయినా సబ్ ప్లాన్ ముచ్చట లేదు. నేను ఈ సభ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేసేదేమంటే వచ్చే బడ్జెటులో తప్పనిసరిగా ఈ విషయమై ముందుకు రండి. ఈ సమాజానికిన్యాయం చేయాలంటే, వెనుకబడిన వర్గాలు 50 శాతం కంటే, ఎక్కువగా ఉన్నారు. మీరు సబ్ ప్లాన్ ఇచ్చి, వాటికి అలోకేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. అంతేగాకుండా, నోడల్ ఏజన్సీని కూడా పెట్టమని ఈ సందర్భంగా తమ ద్వారా కోరుతున్నాను.

షెడ్యూల్డు ట్రైబ్సుకి, మైనారిటీలకు కూడా అదే పరిస్థితి ఉంది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మంచి పథకాలు. కానీ, వాటికి నియమనిబంధలను బ్రహ్మాండంగా పెట్టి, దానిని తూట్లు పొడిచేటట్లుగా చేయకండి. ఇంకా విద్యుత్ కోతలు ఉన్నాయి. ప్రక్క రాష్ట్ర ఇబ్బందులు కూడా ఉన్నాయి. ఈ రకంగా గవర్నరు వాస్తవాలకి విరుద్ధంగా ప్రొజెక్షన్ ఉంది. ఇది ఒక పాంప్లెట్ తప్పితే, టిఆర్ఎస్ ఎన్నికల మానిఫెస్టోలో చేసినవి రిపీట్‌గా జరిగితే, వాస్తవానికి దూరంగా, అర్థసత్యాలతో కూడుకున్న ప్రసంగం కాబట్టి, ఇంకా నేను మాట్లాడవలసినవి అనేక అంశాలు ఉన్నాయి అయినా ఛైర్ మీద గౌరవంతో, ఇంకా బడ్జెట్ పైన మాట్లాడే అవకాశం ఉంది కాబట్టి, నేను ఇంతటితో మీరు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నాను. "సర్వజన హితాయ – సర్వజన సుఖాయ" అని సినిమా చూపించటం కంటే, వాస్తవ పరిస్థితులను చూసి, ప్రజలు ఏమనుకుంటున్నారో అవి చేసి, త్రాగు నీరు, ఆరోగ్యం, విద్య చాలా ఘోరంగా ఉంది. ఈరోజున ఉద్యోగస్తులకు

ఫిట్మెంటు 43శాతం ఇచ్చారు. ఎరియర్స్‌కు కూడా బాండ్స్ అంటున్నారు. కార్పొరేట్ ఆసుపత్రులలో అసలు హెల్త్ కార్డులను అంగీకరించడం లేదు. ఉద్యోగస్తులను ఘనంగా పొగుడుతున్నారు. వాళ్ళు కూడా సంతోషంగా లేరు. 69 శాతం అని 43 శాతమే ఇచ్చారు. ఈ రకంగా చెప్పేది ఒకటి, చేసేది ఒకటి. ఏ సెక్టరు చూసినా అన్ని రకాలుగా, 1/4 కూడా అమలు జరగడం లేదు. అందుకనే, కేవలం కొంతమంది హితాయ, సుఖాయ అని ఉంది అధ్యక్షా. ఇంతటితో మీరు ఇచ్చిన అవకాశానికి నేను ధన్యవాదాలు చెప్పక, చెప్పలేక, నా అంతరాత్మ సాక్షిగా ఇంకా రాజ్యాంగ ప్రతినిధితో అబద్ధాలు చెప్పించినటువంటి ప్రభుత్వం ఇది. ప్రభుత్వం ఇచ్చిన డాక్యుమెంటే చదివారని అనుకుంటున్నాను. అలాంటి పని చేయకండి. వాస్తవాలలోకి రండి. మంచి తెలంగాణ, బంగారు తెలంగాణ, సమగ్ర తెలంగాణ, అభివృద్ధి తెలంగాణ, కోటి ఆశలతో తెచ్చుకున్న తెలంగాణ, కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణ, వరాల తెలంగాణ, బరాబర్ అందరం కలిసి ముందుకు నడిపిద్దాం అని తెలియజేస్తూ మీరు ఇచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు చెపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః భోజన విరామం కొరకు సభను అర్ధగంటపాటు వాయిదా వేయడమైనది. ప్రెస్ మిత్రులు కూడా భోజనానికి రావాలి.

(The House, then adjourned at 1.35p.m. for Lunch Break)

(After Lunch Break, the House Re-assembled at 2.07 P.M. with the Hon'ble Chairman in the Chair)

2.00 మ.

శ్రీ యం. రంగారెడ్డిః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన నష్టానికి కొన్ని ప్రాంతాలను అడ్రస్ చేసే బాధ్యత మనపైన ఉన్నది. ముఖ్యంగా గోదావరి నది నుండి దాదాపుగా 10వేల టిఎంసిల నీరు సముద్రానికి వెళుతోంది. మన దురదృష్టం ఏమంటే మనం ఎలక్ట్రిసిటిని నీటి ద్వారానే తయారు చేయగలుగుతాం. ఈరోజు మన రాష్ట్రంలో నియోజకవర్గానికి లక్ష ఎకరాల సాగునీరు అందిస్తామని రైతులకు ఆశపెట్టాం. లక్ష ఎకరాలు కాదు, రెండు లక్షల ఎకరాలకు కూడా ఇవ్వవచ్చు. తవ్విన చెరువునే తవ్వుదాం, పూడిక తీసిన చెరువునే తీస్తాం అంటున్నారు. పూడిక తీయాల్సిన అవసరం లేదు. గోదావరి నది నుండి చెరువులకు అనుసంధానం చేసే వరకు ఎన్ని చెరువులు పూడిక తీసినా వృథానే అవుతుంది. చెరువుల పూడికవల్ల రూ.20వేల కోట్లు వృథానే తప్ప, ఏమి జరగదు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు లాంటివి రెండు ప్రాజెక్టులు వస్తే గాని ఈ రైతుల ఆత్మహత్యలు ఆగవు. మొత్తం ప్రపంచంలో చూస్తే, మన ప్రాంతం నుండే ఎక్కువ ఉద్యమకారులు వచ్చారన్నారు. ఎందుకంటే, ఇక్కడ పేదరికం ఎక్కువగా తాండవిస్తుంది. Land lords, feudal రాజకీయాలు నడవడం వల్ల ఇక్కడ పేదరికం ఎక్కువగా వచ్చింది.

కేజి నుండి పీజి అని స్లోగన్స్ పెట్టుకున్నారు గానీ దానిమీద పని ఏమీ జరగడం లేదు. మొదట ఈ ప్రభుత్వాన్ని చాలా అభ్యుదయ ప్రభుత్వమని అనుకున్నాం. పోరాటాల గురించి మాట్లాడినప్పుడు పోరాటాల గురించి మాట్లాడారు. ఎప్పుడైతే రాజ్యాధికారం మీకే వచ్చినప్పుడు మైనారిటీల విషయంలో గాని, నిరుద్యోగుల విషయంలో గాని, సామాన్యుల పక్షాన గాని అడ్రస్ చేసిన విషయాలు ఇందులో ఏమీ కనిపించడం లేదు.

నిజానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో 30లక్షల గృహ నిర్మాణాలు చేపట్టాము. ఇప్పుడేమో అల్లుడు వచ్చినప్పుడు ఎక్కడుంటారు, కొడుకు ఎక్కడుంటాడు అనే విషయాలు మనం మాట్లాడితిమి. మాట్లాడాము కానీ ఇప్పుడు ఏ పరిస్థితి వచ్చింది. రూపాయికి కిలో బియ్యం, రెండు రూపాయలకు కిలో ఇసుక ఎలా ఇల్లు నిర్మించుకుంటాడు. ప్రైవేటు గృహాలు కూడా మరమ్మత్తులు చేసుకునే పరిస్థితి లేదు. ప్రజలకు అవసరం లేని విషయాలన్ని గవర్నర్ గారి ప్రసంగంలో పెట్టి దీనిని పొగుడుమంటే ఏవిధంగా పొగుడుతాము.

తెలంగాణ పిల్లలందరికీ రెండు సంవత్సరాలు ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ ఇవ్వండి, వారు మిమ్మల్ని అందరినీ ప్రేమిస్తారు. ఈ విషయాన్ని గత బడ్జెట్ సమావేశంలో ఆర్థిక మంత్రి గారికి తెలియజేయడం జరిగింది. అలా కాకుంటే ఎస్సీ/ఎస్టీ, మైనారిటీ పిల్లలకు ఒక సంవత్సరమైనా ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ ఇవ్వండి. మీరు అవి కడుతామని, ఇవి కడుతామని idealistic formulas తెచ్చి ప్రజలను ఇబ్బంది పెట్టకండి.

ఇరవై ఐదు లక్షల మంది యూనివర్సిటీ పిల్లలు enterprising nature ఉన్నటువంటి విద్యార్థులు మనకున్నారు. కొంత భూమిని equity security క్రింద వారికి ఇవ్వండి. అలా ఇవ్వకుండా వారికి ఉద్యోగాలు ఇవ్వరు, వారి తెలివిని ఉపయోగించరు. వారు పోరాటం చేసిన దానిని గుర్తించరు. ఎలా అధ్యక్షా, కనీసం అమరవీరుల కుటుంబాలనైనా ఆదుకోండి.

ఎస్సీ/ఎస్టీలను, మైనారిటీలను, రైతులను సమాజంలోని పేదవారిని అడ్రస్ చేసే దానిలో ప్రభుత్వానికి ఏ ఒక్క దానిమీద కూడా క్లారిటీ లేదు. కాబట్టి దీనిని మెచ్చుకునేందుకు ఏ అవకాశం కూడా లేదు. ప్రస్తుతం పెద్ద, పెద్ద దేశాలైన అమెరికాలాంటి దేశాల్లోని కంపెనీల్లో మన విశ్వవిద్యాలయాల్లో చదువుకున్న పిల్లలని MD లుగా

పెట్టుకుంటున్నారు. అలానే రాజకీయ పార్టీలలో కూడా అందరిని కలుపుకొని, అందరి సలహాలు తీసుకొని ముందుకు పోతామని ప్రభుత్వం చెప్పింది. కానీ అలా ఇప్పుడేమి జరగడం లేదు. గవర్నర్ గారి ప్రసంగం మీద నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర్ గౌడ్ : అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగం మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మొట్టమొదటగా ఛైర్మన్ గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, ముఖ్యంగా తెలంగాణ 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిన సందర్భంలో సంక్షేమానికి, రైతులకు తొలి ప్రాధాన్యత ఇచ్చినటువంటి ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. గత పది సంవత్సరాల్లో సంక్షేమ రంగాన్ని ఏమాత్రం పట్టించుకునే పరిస్థితి లేకుండే. రూ.200/-ల పింఛన్లు ఇచ్చి చేతులు దులుపుకున్నది చూశాం. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక రూ.200/- నుండి రూ.1000/- ఇచ్చి అటు వృద్ధులకు, గీత కార్మికులకు ఇతరత్రా వారిని ఆదుకున్న పరిస్థితి ఈ ప్రభుత్వానిది. వికలాంగులకు కూడా జీవనం కొనసాగించుకోడానికి రూ.1500/- పింఛను ఇవ్వడం అభినందనీయం. గీత కార్మికుల్లో సొసైటీ సభ్యులకు ఏదైతే పింఛను ఇస్తున్నారో అలాగే టిఎఫ్‌టి సభ్యులకు పింఛను ఇవ్వడానికి కొన్ని ఆంక్షలు పెట్టినట్లుంది ప్రభుత్వం. వారికి ఆ ఆంక్షలు తొలగిస్తారని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎస్సీలకు మూడెకరాల భూమిని ఇవ్వడమనేది కూడా ఎంతో అభినందించదగ్గ విషయం. ఎందుకంటే గతంలో ఎస్సీలకు కనీసం అరఎకరం కూడా లేనటువంటి సందర్భాలున్నాయి. ఇప్పటికే 1600ఎకరాల భూమిని పంపిణీ చేసినట్లుగా తెలిసింది. రాబోయే రోజుల్లో కూడా కొనసాగించాలని కోరుతున్నాను. రాబోయే ఐదు సంవత్సరాల్లో ఎస్సీల అభివృద్ధికై రూ.50వేల కోట్లు, కేటాయించడం కూడా చాలా అభినందనీయం. ఎన్నికల్లో హామీ ఇవ్వనప్పటికీ ఎస్సీ/ఎస్టీ, మైనారిటీలకు కళ్యాణ లక్ష్మీ పథకం క్రింద రూ.51వేలు కేటాయించడం కూడా అభినందనీయం. ఈయొక్క కళ్యాణలక్ష్మీ పథకాన్ని బి.సి.లకు కూడా వర్తింప చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బి.సి.ల అభివృద్ధికై రాబోయే ఐదు సంవత్సరాల్లో రూ.25వేల కోట్లు కేటాయిస్తామని గవర్నరు గారి ప్రసంగంలో ఏదైతే సూచించారో దానికి కూడా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. బి.సి. కులస్థులైన వారు కులవృత్తులు చేసుకునే విధంగా ఆదుకునేందుకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. కాకతీయ మిషన్ ద్వారా 45వేల చెరువులను పునరుద్ధరించడం మరియు ఇంటింటికి నీరందించే వాటర్ గ్రిడ్ కార్యక్రమాలు కూడా అభినందించదగ్గవని తెలియజేస్తున్నాను.

మన తెలంగాణా, మన ప్రభుత్వం, మన టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినటువంటి సందర్భంలో ఇలాంటి కార్యక్రమాలన్ని చేయడమనేది రుజువులకు సాక్ష్యాలని తెలియజేయడం జరుగుతుంది. గతంలో ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు ఏ ప్రభుత్వం కూడా చేపట్టలేదు. అందుకని రాబోయే రోజుల్లో ప్రతిపక్ష పార్టీలు కూడా మన బడ్జెట్‌ని సమర్థించాల్సిన అవసరం ఉంది.

2.20 ప.
అధ్యక్షా, రైతులకి గతంలో ఏ ప్రభుత్వం కూడా ఈ రకంగా పదిహేడు వేల కోట్ల రూపాయల ఋణమాఫీ చేయడం జరగలేదు. ఆనాడు అ ప్రభుత్వం కేవలం పన్నెండువేల కోట్ల రూపాయలు మాత్రమే మాఫీ చేయడం జరిగింది. మన తెలంగాణలో పది జిల్లాలకు రూ. 3,500 కోట్లు మాఫీ అయింది అధ్యక్షా. గవర్నర్ గారి ప్రసంగాన్ని మనందరం మనస్ఫూర్తిగా అభినందించాలి. మొత్తం 17,500 కోట్లకి గాను, మొదటి విడతగా రూ. 4,500 కోట్లను విడుదల చేయడం జరిగింది. త్వరలోనే మిగతా మొత్తాలను కూడా విడుదల చేస్తారని ఆశిస్తున్నాం. సంక్షేమ, రైతు, బడుగు, బలహీన వర్గాలు, అలాగే హైదరాబాద్ అభివృద్ధితో పాటు, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పట్టణాలు, గ్రామాలు కూడా సస్యశ్యామలం చేసే కార్యక్రమం గురించి గవర్నర్ గారి ప్రసంగంలో ఉటంకించడం అభినందనీయం. ఈ ప్రభుత్వాన్ని నేను అభినందిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. రాజేశ్వర రావు (నామినేటెడ్) : అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రసంగంలో నాకు అవకాశం కల్పించినందుకు దన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ రోజు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుపుతున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర రావు గారికి నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ సభలో మొట్టమొదటిసారిగా వారు మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో బీదవారు 80% ఉన్నారు. వీరిలో SC లు, BC లు, S T లు ఉన్నారు. వీరి క్షేమం కొరకు, వీరి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, విద్య, ఇరిగేషన్, నీటి విషయంలోగాని, ఇంకా ఈ రాష్ట్ర అభివృద్ధి విషయంలో గాని, విద్యుచ్ఛక్తి విషయంలో గాని, అన్ని రంగాలలోను రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోయే కార్యక్రమాన్ని చేపట్టారు. గతంలో ఎన్నడూ, ఎక్కడ ఊహించని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. గతంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, చెప్పేదొకటి, చేసేది మరొకటిగా ఉండేది. కాని మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక ప్రణాళిక ప్రకారం, అట్టడుగున ఉన్న SC,ST,BC మరియు మైనారిటీ సోదరుల విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని, SC ల కోసం బడ్జెట్‌లో రూ.50వేల కోట్లు పొందుపరచడం, అదే రీతిగా ఎస్టీలకు రూ.4,400 కోట్లు కేటాయించారు. ఈ రోజు చూస్తాఉంటే

ఈ కార్యక్రమాలు చేపట్టడం ఎవరు కూడా ఊహించనటువంటి రీతి ఇది. ఎస్సీలకు మూడు ఎకరాల భూమి గురించి ఇదివరకు ఎప్పుడూ చూడలేదు, వినలేదు. ఇంతకుముందు వారికి భూములు ఇచ్చిన సందర్భాలు ఉన్నప్పటికి అవి గుట్టలు, రాళ్లు, రప్పలతో నిరుపయోగంగా ఉండేవి. అక్కడ నీటి వసతి ఉండేది కాదు. కాని ఈ ప్రభుత్వం మంచి సారవంతమైన భూమి, వ్యవసాయం చేసుకొని బతకడానికి వీలున్న భూమిని కేటాయించడం జరిగింది. ఎంత డబ్బు ఖర్చయినా సరే, మంచి వసతులు ఉన్న భూమి వారికి ఇచ్చి, తీరాల్సిందే అని ప్రకటించిన ఘనత ఈ ప్రభుత్వానిది.

ఆగస్ట్ 15, నాడు గోల్కొండ కోటలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ఈ బృహత్తర కార్యక్రమాన్ని మన ప్రభుత్వం ప్రారంభించడం అభినందనీయం. అంతేకాదు ఈ రోజు ST లకు 12% రిజర్వేషన్ కల్పించి, వారి కోసం ప్రత్యేకంగా గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది అని నేను మనవి చేస్తున్నాను. దేవుడి తరువాత ఈ బడుగు వర్గాలకి పెద్దదిక్కు ఎవరు అంటే మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ గారే అని తెలియచేస్తున్నాను. మన MLC లకు కోటి రూపాయలు ఉన్న ఫండ్‌ని కోటి ఏభై లక్షలకి పెంచిన ఘనత కూడా మన గౌరవ ముఖ్యమంత్రిగారికే చెందుతుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు ఇలా ప్రతి ఒక్కరి వాల్యూని పెంచే విధంగా మన గౌరవ ముఖ్యమంత్రిగారు చర్యలు చేపడుతున్నారు. నాయకత్వానికే విలువ పెంచుతున్నారు మన గౌరవ C.M. గారు. ఈ మాటలు నేను చెబుతున్నది ఎవరి మెప్పుకోసం కాదు. మా కష్టము, మా బాధ చెబుతున్నాను. ఎంత పోరాటం చేస్తే ఈ తెలంగాణా వచ్చిందో ఇక్కడ అందరికీ తెలుసు. బతుకు నేర్పుతున్న గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నో అద్భుత కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎస్సీ, ఎస్టీలు మాత్రమే కాదు, క్రైస్తవ సమాజాన్ని ఆదుకున్న గొప్ప వ్యక్తి మన గౌరవ ముఖ్యమంత్రిగారు. అలాగే మైనారిటీలకు షాదీ ముబారక్ అనే పేరు మీద ఆడపడుచుల కోసం ఒక మంచి కార్యక్రమం చేపట్టారు. మహిళల విషయంలో శ్రద్ధ తీసుకుని, ఒక కమిటీని వేసి, ఎన్నో అద్భుత కార్యక్రమాలు అమలు చేస్తున్న ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర రావు గారికి చెందుతుంది. ఇటు వ్యవసాయం, అటు పారిశ్రామిక రంగంలో కూడా వారు ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేస్తున్నారు. వాటినన్నిటిని గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరచడం చాలా సంతోషకరం. నా ప్రతిపక్ష మిత్రులకి కూడా లోపల చాలా సంతోషంగా ఉన్నప్పటికి, పైకి ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి, విమర్శిస్తూ మాట్లాడుతున్నారు. మరొక్కసారి ధన్యవాదాలు చెబుతూ, శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగించడానికి నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రెండవ సారి రేపు బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. దానికి సూచనగా గవర్నర్ గారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సాధించినటువంటి ప్రగతి, రేపు జరగబోయే అభివృద్ధి అలాగే సంక్షేమం గురించి కూడా వివరించారు. కొందరు పెద్దలు దీనిని టిఆర్ఎస్ పాంప్లెట్ అన్నారు. నేను అడుగుతున్నా, ఏ ప్రభుత్వం అయినా సరే వారు సాధించిన ప్రగతిని గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరిచి, వారిచేత సభలో చదివిస్తారు. ఇది వాస్తవంగా జరిగేటటువంటి పరిస్థితి. కాని దానికి భిన్నంగా, ఇవ్వాళ ఏదో కొత్తగా ఈ తెలంగాణ రాష్ట్రమే గవర్నర్ గారిచేత చదివించారు అనేటటువంటి మాట చెప్పారు. రాజ్యాంగంలో ఉన్నటువంటి గవర్నర్ గారిని, ప్రభుత్వం తన ప్రజలకు ఇచ్చేటటువంటి పథకాలు, వాటి అమలులో ఆ ప్రభుత్వం సాధించిన అభివృద్ధి గురించి ఈ ప్రసంగంలో పొందుపరచడం జరిగింది. అనేక సంవత్సరాల నుంచి నిరాదరణకి గురయిన చెరువులని, ఈ రోజు మిషన్ కాకతీయ అనేటటువంటి ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం ద్వారా వాటిని పునరుద్ధరించడం గొప్ప కార్యక్రమంగా చెప్పుకోవచ్చు. ఇంతకాలం చెరువుల బాగోగులని పట్టించుకున్న దాఖలాలు లేవు.

రాష్ట్రంలో ఉన్న మొత్తం చెరువులని నాలుగు సంవత్సరాలలో పూర్తిచేయాలనే కార్యక్రమాన్ని ఇరిగేషన్ శాఖ చేపట్టడం జరిగింది. ప్రతి పేదవాడికి సురక్షితమైన తాగునీరు ఇవ్వాలనే ఒక మంచి కార్యక్రమం, ఫ్లోరైడ్ బాధితులకి ఎంతో మేలు చేసే పథకం. దీనికి మనం ప్రభుత్వాన్ని అభినందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే ఎస్సీ, ఎస్టీ మరియు బిసీ వర్గాలవారి కోసం ఏ ప్రభుత్వం తలపెట్టని రీతిలో మంచి కార్యక్రమాలు ప్రారంభించారు. వారు ఉద్యమ నాయకుడిగా ఉన్నప్పుడు, బడుగు, బలహీన వర్గాల స్థితిగతులని దగ్గరగా చూసి ఉండటం వల్ల, ఈ రోజు ఇన్ని సంక్షేమ కార్యక్రమాలకి శ్రీకారం చుట్టడం జరిగింది. మరి ఈ కార్యక్రమాలన్నీ 8,9 నెలల్లోనే పూర్తయిపోతాయని చెప్పడానికి లేదు.

మిషన్ కాకతీయ గాని, సాగు నీరు గాని రాబోయే నాలుగేళ్ల వ్యవధిలో పూర్తిచేయడానికి సంకల్పించుకున్నారు. అలాగే ఆసరా పథకం గాని, కళ్యాణ లక్ష్మిగాని, షాది ముబారక్ గాని ప్రభుత్వం పేదల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలే. దీనికి ప్రతిపక్షాలు కూడా

స్వాగతించి, సహకరించవలసిన అవసరం ఉంది. ఇంకొక సంవత్సరం వేచి చూడాలి. ఎన్నో సంవత్సరాలు పోరాడి తెలంగాణా రాష్ట్రం సాధించుకున్నాం. ఎన్నో సమస్యలు ఉన్నాయి. దానిలో కరెంటు ఒకటి. మనకు బొగ్గు, నీరు సమృద్ధిగా ఉన్నప్పటికి, విద్యుత్ కొరత ఏర్పడిందంటే కారణం గత పాలకులు కాదా? అందులో భాగస్వాముల మయినటువంటి మనం కాదా? గౌరవ సభ్యులంతా ప్రభుత్వానికి సలహాలిస్తూ, సూచనలు చేస్తూ, బంగారు తెలంగాణా నిర్మాణంలో సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి.భానుప్రసాద రావు: అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి నా సంపూర్ణ మద్దతు తెలుపుతూ, మన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడం వెనుక దశబ్దాల సుదీర్ఘ పోరాటం ఉంది. ప్రజల ఆశయాలకు, వారు కన్న కలలకి సాకారం చేసే దృష్టితో ఈ ప్రభుత్వం వేస్తున్న తొలి అడుగు గవర్నర్ గారి ప్రసంగంలో ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. ఇంతకుముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చాలా విషయాలు ప్రస్తావించడం జరిగింది. వాటిని నేను మరల రిపీట్ చెయ్యకుండా మరికొన్ని అంశాల గురించి మాట్లాడతాను. Skill development గురించి కొంతమంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో 75% మంది వ్యవసాయాధారంగా జీవిస్తున్నారని చెప్పారు. కాని నాకున్న అవగాహన మేరకు ఈ దేశంలో మిగతా రాష్ట్రాలకంటే భిన్నంగా ఈ రాష్ట్రంలో 35 నుంచి 45 శాతం వరకు urban population ఉన్నటువంటిది మన తెలంగాణ రాష్ట్రం. ఇందులో ఒక్క హైదరాబాద్ GHMC పరిధిలోనే 25% మంది ఉన్నారు. ఇది కాక, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ వంటి పట్టణాలు కూడా అర్బన్ ప్రాంతాలే. వాటన్నిటిని మనం పరిగణన లోకి తీసుకుంటే దాదాపు 40% మనకు అర్బన్ పాపులేషన్ ఉంది. మిగిలిన 60% రూరల్ పాపులేషన్‌లో కూడా కొంతమంది వ్యవసాయం మీద కాకుండా, ఇతర వృత్తుల మీద ఆధారపడిన వాళ్లు ఉన్నారు. ఆ విధంగా చూసుకున్నట్లయితే ఈ రోజు మన రాష్ట్రంలో 50% మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారని తెలుస్తుంది. వ్యవసాయమే కాకుండా, ఇతర వృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్న మిగతా 50% మంది ప్రజలని కూడా అదే సమదృష్టితో చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది. వారి మీద కూడా ఈ రాష్ట్రం ప్రత్యేకమైన దృష్టి పెట్టాలి. అలాగే యువత కూడా ఈ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే KG to PG గురించి చెప్పడం జరిగింది.

ఆ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఏ రకమైన ఆలోచనా విధానంతో ముందుకు పోతున్నారో మనందరికి తెలుసు. వారు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం విషయంలో సుదీర్ఘమైన చర్చలు జరుపుతూ, ఒక ప్రగాఢమైన విశ్వాసంతో ఉన్నారు. ఆ ఫలాలు ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికి అందుతాయన్నది నా పూర్తి విశ్వాసం. అలాగే బడుగు, బలహీన వర్గాలు, మైనారిటి సోదరుల సంక్షేమ కొరకు గతంలో కేటాయించిన నిధులు, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వారికి ఇస్తున్న ప్రాధాన్యత విషయంలో గానివ్వండి, అది కూడా కేవలం మాటల్లోనే కాకుండా, బడ్జెట్ కేటాయింపుల్లో, ఖర్చు పెట్టే విషయంలో కూడా ప్రభుత్వం తీరుతెన్నులని ఈ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు అధ్యక్షా.

2.40 మ.

ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే వ్యవసాయం మీద ఆధారపడిన 50శాతం మంది రైతుల జీవన పరిస్థితులు మెరుగుపరచాలి. వర్షాభావ పరిస్థితులు కంటిన్యూగా నెలకొంటున్న పరిస్థితుల్లో, వర్షాలు రావాలంటే అటవీ సంపదని పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రాష్ట్రంలో 25.4శాతంగా ఉన్న అటవీ సంపదకి పూర్వ వైభం తీసుకురావడానికి దాన్ని 33శాతానికి చేర్చాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ముందుకు పోతోంది. కోట్లాది మొక్కలను వివిధ నర్సరీలలో పెంచుతున్నారు. హరిత హారం పేరిట గ్రీన్ రెవల్యూషన్ తీసుకరావాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారు చేస్తున్న ప్రయత్నం అందరికీ తెలిసిందే. స్కిల్ డెవలప్‌మెంటు ద్వారా మానవ వనరులను పెంచుకోవడానికి, తద్వారా ఈ రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం అడుగులు వేస్తున్న విషయాన్ని మనం చూస్తున్నాం. దేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ, ప్రతి అంశంలో కూడా నూతన ఒరవడితో ముందుకెళుతూ, జనాభా మరియు అభివృద్ధి విషయంలో 12వ స్థానంలో ఉంది. రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని మూడు, నాలుగో స్థానానికి చేర్చాలంటే పటిష్టమైన ప్రణాళిక ఒక్కటే సరిపోదు, దాన్ని ఆచరణలో కొనసాగించాలి. ఈ తొమ్మిది నెలలో ఒక్క చిన్న అవినీతి ఆరోపణ రాకుండా, చిన్న మచ్చ లేని ప్రభుత్వంగా పని చేస్తూ వచ్చాం . నేను కూడా గత ఆరుసార్లుగా గవర్నర్ ప్రసంగాన్ని వింటూనే ఉన్నాను. ఇది ఆరోసారి గవర్నర్ ప్రసంగం వినడం . నూతన రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఒక దశ, దిశ ఉండేలా ఈరోజు కొనసాగిన గవర్నర్ ప్రసంగం, ఈ రాష్ట్రం సాధించబోయే ప్రగతికి ఖచ్చితంగా ఉపయోగపడే విధంగా ఉందని తెలియజేస్తూ, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి నా సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తూ మీ ఆదేశం ప్రకారం ముగిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు(స్థానికసంస్థలు –ఖమ్మం): అధ్యక్షా, ఈ ఆరు నెలల్లో చాలా పెద్ద పెద్ద మార్పులు చూస్తున్నాం. పోయినసారి ఈప్రభుత్వం తరపున గవర్నర్‌గారు చేసిన ప్రసంగం బాగా లేదని

అన్నవారే ఈరోజు చాలా బాగుందనే పరిస్థితి వచ్చింది. సార్, నేను కొంచెం డిఫరెంటుగా మాట్లాడుతాను. ఈ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ఇచ్చి ఒకరు లబోదిబో అంటుంటే, తీసుకొచ్చిన వాళ్లు సంబరాలు చేసుకుంటున్నారు. 14 సంవత్సరాల పాటు ఉద్యమాన్ని ఉధృతంగా చేసి చాలా మంది ఉద్యమాల నుంచి రిటైర్ అయిపోయారు. ఉద్యమం చేసిన వాళ్లముఖాలు వెలవెల బోతుంటే, ఏరోజున తెలంగాణ గురించి మాట్లాడని వాళ్లముఖాలు మాత్రం వెలిగిపోతున్నాయి. నిన్న కూడా నేను ఒకటి గమనించాను. పెద్దలు, మంత్రులందరూ నిన్న అమరవీరుల స్థూపం దగ్గర ఉన్నారు, మంత్రి నాయిని నర్సింహారెడ్డి గారిని అక్కడ చూశాను. కానీ ఉద్యమ నేపథ్యమే లేనటువంటి వాళ్లు అక్కడ నిలబడి వేరే మాటలు మాట్లాడుకుంటున్నారు. గీతాలాపన చేయడం లేదు . అంటే తెలంగాణ అమరవీరుల త్యాగాలు ఎక్కడికి పోయాయన్నది ఒకసారి గుర్తు చేసుకోవాలని చెబుతున్నాను. నేను తెలంగాణ కోసం పోరాడిన వాళ్ల గురించి కానీ, లేకపోతే వాళ్లెవరినీ తప్పు పట్టడం లేదు. వాళ్ల త్యాగాలున్నాయి, పోరాటాలున్నాయి. అయితే ఈ తెలంగాణ వచ్చిన తర్వాత కూడా చాలా మంది నోట్లో నుంచి మేము ఏమి వింటున్నామంటే – బంగారు తెలంగాణ సాధించడానికి పార్టీ మారాం, మీకు వద్దా బంగారు తెలంగాణ? అని నాతో అంటున్నారు. బంగారు తెలంగాణ ఎప్పటికవుతుందో అవుతుంది, కానీ ఉద్యమ తెలంగాణ పోయింది, బంగారు తెలంగాణ వచ్చింది, పదవుల తెలంగాణ ప్రాధాన్యత పెరిగింది. ఇదెక్కడి వరకు పోయిందంటే – నా ముందు కూర్చున్న పెద్దలు నర్సారెడ్డి గారి ఉనికి, నా ఉనికినీ ప్రశ్నించే దాకా వెళ్లింది.

శ్రీ టి.హరీష్ రావుః అధ్యక్షా, అసలు ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ఎక్కడుంది? ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే .. గంటా శ్రీనివాసరావు.. వారెవరు? మొన్ననే చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ – వాళ్లంతా మన స్కూలే అన్నారు. అసలు వాళ్ల నాయకుడిది(చంద్రబాబు నాయుడు) ఏ స్కూలు? 1982లో యన్‌టిఆర్ పార్టీ పెడుతున్నపుడు, వీళ్లనాయకుడు కాంగ్రెస్ పార్టీలో ఉండి, మామగారి మీదే పోటీ చేస్తానని చెప్పి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి.. వాళ్లే ఇప్పుడు వీళ్లంతా మా స్కూలే అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు – జెసి. దివాకర్ రెడ్డి, రాయపాటి సాంబశివరావు, గంటా శ్రీనివాసరావు... అక్కడ కాంగ్రెస్ పార్టీ అంతా ఈరోజు చంద్రబాబు నాయుడి గారితో ఉంది. గురివింద గింజ తన క్రింది నలుపు ఎరగనట్లుగా.. గౌరవ ఎమ్మెల్సీ గారు మాట్లాడారు. ఎదుటి వారిని ప్రశ్నించేటప్పుడు అసలు తెలుగుదేశం పార్టీ జెండా మోసిన వాళ్లు ఎక్కడికి పోయారు, టిడిపి కోసం పని చేసిన కార్యకర్తలు ఎక్కడికి పోయారో తెలుసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ నుంచి రాత్రికి రాత్రే తీసుకొచ్చి వారికి మంత్రి పదవులు ఇచ్చుకున్నారు. ముందు మీ నాయకున్ని ప్రశ్నించండి. ఎవరినైతే మీనాయకుడని చెప్పుకుంటున్నారో ఆ నాయకుని నీతి, నిజాయితీ, సూత్రాలు ఏమిటో ఆత్మ విమర్శ చేసుకోండి. మీ నాయకుని విధానాలు సరిగా లేనపుడు, మీ నాయకుడు చేసే పని అదే అయితే, ఎదుటి వారిని ప్రశ్నించే హక్కు మీకెక్కడ ఉంటుందో ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోండి.

శ్రీ యం. రంగారెడ్డి ః నిజమే, మా కాంగ్రెస్ పార్టీ నుంచే చంద్రబాబు పోయాడు, కెసిఆర్ కూడా పోయాడు, అన్నీ మా విత్తనాలే అని చెబుతున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వరరావుః అధ్యక్షా, నేను చివరి సమావేశంలో పాల్గొంటున్నాను. సభలో ఏదైతే గవర్నర్ గారి ప్రసంగం పెట్టారో అది ప్రభుత్వ పాలసీ. ప్రభుత్వ పలుకులు ఏవైతే ఉన్నాయో వాటిని చిలుక పలుకుల్లాగా గవర్నర్‌గారి నోట్లోంచి మాట్లాడిస్తున్నారు. ఎక్కడైనా ఆనవాయితీ అదే. ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో చెప్పిన విషయాలలో చాలా వాటిని ప్రభుత్వం తరపున గవర్నర్ ప్రస్తావించలేదు. గవర్నర్ గారు ప్రస్తావించ లేదంటే, కారణాలేమంటే.. ప్రభుత్వ ఆలోచనే గవర్నర్ ప్రసంగం. కొన్ని మీరు విస్మరించారని గుర్తు చేయదలుచుకున్నాను. ఈరోజు నీటిపారుదల రంగంలో ఒకవైపు రూ.2500, రూ.3000కోట్లు ఖర్చు పెట్టి పైపులు రోడ్ల మీద పడేసి, ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ ఎత్తిపోతల పథకాలకు దిక్కూమొక్కూ లేకుండా non-performing assets గా మిగిలిపోతున్నాయి. వాటికి పోయినసారి బడ్జెటులో కూడా కేటాయింపులు లేవు. వందల వేల కోట్లు ఖర్చు పెట్టి వాటి ప్రస్తావన చేయకుండా, రేపు మీ బడ్జెటులో మీరు కేటాయింపులు చేయలేకపోతారేమోననే అనుమానాలు వచ్చే విధంగా గవర్నర్ ప్రసంగం వుంది. తెలంగాణానికి అత్యున్నతమైన ప్రాజెక్టు ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు, దాని ప్రస్తావన లేదు. మీరు ఈరోజు రెండే రెండు పథకాలను తెలంగాణ ప్రజల ముందు పెట్టారు. ఒకటి – వాటర్ గ్రిడ్, రెండు –మిషన్ కాకతీయ. మిషన్ కాకతీయ మంచిదే. కానీ అరకొరగా వర్షాలు పడితే, ఈ సంవత్సర వచ్చిన విధంగా తక్కువ వర్షాలు పడితే, మీరు ఏదైతే పూడిక తీస్తున్నారో అంత వరకే నీరు వచ్చి ఆగిపోయే ప్రమాదం ఉంది. అంటే sufficient rainfall లేకపోతే, చెరువులో ఒక తూము నుంచి కూడా బయటికి నీళ్లు వచ్చే పరిస్థితి ఉండదని తెలియజేస్తున్నాను. సంతృప్తికరంగా వర్షాలు పడితే, అదనపు నీరు నిల్వ చేసుకునే అవకాశం వాటికి ఉంటుంది. కానీ మనకి వర్షం 40శాతం షార్ట్‌ఫాల్ ఉంది. ఇంతవరకు

ఈ రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించలేదు. ప్రకటించకపోవడం వల్ల కేంద్రం నుంచి మీకు వచ్చే నిధులు కొన్ని ఆగిపోయాయి. 36శాతం ఏదైతే విత్తనాలు వేయాలని మీరు గవర్నర్ ప్రసంగంలో చెప్పారో ...

మిస్టర్ ఛైర్మన్: దయచేసి కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు: కన్‌క్లూడ్ కాదు సార్, కూర్చోమంటే కూర్చుంటాను.

(ఈసందర్భంగా కాంగ్రెస్ సభ్యులు శ్రీ యం. రంగారెడ్డి లేచి .. ఇంకా కొంత సమయం ఇవ్వమని కోరారు.)

మిస్టర్ ఛైర్మన్: అయితే కూర్చోండి. అందరికీ ఐదు నిముషాలు ఇచ్చాను, మీకు మధ్యలో అంతరాయం కలిగింది కాబట్టి మరో ఐదు నిముషాలు అదనంగా మొత్తం పది నిముషాల సమయం ఇచ్చాను. కాదు, కూర్చోమంటే కూర్చుంటానంటే, కూర్చోమన్నాను. రంగన్నా, దానికి మీరు లేచి సపోర్టు చేయడం ఏమిటి? ఉన్న సమయంలో సభను నడపాలన్నదే నా ఉద్దేశ్యం . నాకెటువంటి వివక్షత ఉండదు. నాగేశ్వరరావు గారూ, దయచేసి తొందరగా ముగించండి.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు: అలాగే సార్. ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించలేదు. అంటే తెలంగాణ రాష్ట్రంలో కరువు లేదని ప్రభుత్వం చెప్ప దలుచుకుందా? కరువు లేదంటే లేదని చెప్పండి. కరువు ఉందంటే దానికి చాలా పని ఉంది. Financial institutions కరువు ప్రాంతాలలో చేయవలసిన పని చాలా ఉంటుంది. దాని మీద ప్రభుత్వం ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదు, దీంట్లో వీళ్లు వెనకబడిపోయారు.

ఎనిమిది గంటల కరెంటు ఇస్తామని మీరు ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పారు. అది అమలు కావడం లేదు. ప్రజలుగా మేము ఏమి కోరుకుంటున్నామంటే – ఇంటరప్షన్ లేకుండా నాలుగు గంటలు ఇవ్వమని కోరుతున్నాం. ఇప్పుడు మూడు గంటలు ఇస్తున్నారు. ఇంటరప్షన్ లేకుండా నాలుగు గంటలు ఇవ్వండి. ఇప్పుడున్న గ్రౌండ్ వాటర్‌తో నాలుగు గంటలతో సరిపెట్టుకునే పరిస్థితి రైతుల దగ్గర ఉంది.

(ఈదశలో పాలకపక్ష సభ్యులు – రెండేళ్ల తర్వాత అది సాధ్యమవుతుందని అన్నారు.)

సార్, ఆకలైన వాడికి వెంటనే వంట చేసి పెట్టాలి, రెండేళ్ల తర్వాత పెడతామంటే కుదరదు. రెండేళ్లవరకు మీరు పవర్ ఇవ్వలేమనుకుంటే, కొనుగోలు చేసైనా ఇవ్వాలి. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని sustain చేయాలి. జియస్‌డిపి కి వ్యవసాయం నుంచి వచ్చే కంట్రిబ్యూషన్ తగ్గిపోతోంది. అది 20 శాతం నుంచి 15శాతానికి వచ్చింది. ఇది చాలా alarming stage అనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. వ్యవసాయం మీద ఆధారపడి బతుకుతున్న 69 నుంచి 70 శాతం ప్రజలకు జియస్‌డిపిలో 15శాతం షేర్ ఉందంటే గ్రామీణ పేదరికం ఎంత ఉందో అర్థం చేసుకోవాలి. గ్రామీణ పేదరికం పెరిగిపోయింది. అలాగే అర్బనైజేషన్ కూడా పెరుగుతోంది. ఇది పెరగడానికి కారణం గ్రామీణ రైతాంగం సఫర్ కావడం, గిట్టుబాటు ధరలు లేకపోవడం, సరైన విత్తనాలు అందకపోవడం, దిగుబడులు సాధించలేకపోవడం, వర్షాభావ పరిస్థితులు రైతాంగాన్ని బాగా కుంగదీశాయి. వ్యవసాయానికి సంబంధించి మీరు చెబుతున్న యాంత్రీకరణ పెద్ద ఎత్తున చేపట్టండి. మీరు మండలానికి అరకొరగా రెండు, మూడు యూనిట్లు ఇస్తున్నారు. మండలానికి రెండు పవర్ స్ప్రేయర్లు ఇస్తారు, పరిస్థితి ఈవిధంగా ఉంటే ఎంతమంది రైతుకు ఇస్తారు? మండలానికి రెండు ట్రాక్టర్లు ఇస్తున్నారు. Mechanisationని ప్రోత్సహించడంలో ప్రభుత్వం ముందుండాలని కోరుతున్నాను.

ఇక ఆరోగ్యం విషయానికి వస్తే – స్వైన్ ఫ్లూ పై పోరాటం చేయడంలో ఈ ప్రభుత్వం కూడా అలసిపోయింది. పేషంట్లు చనిపోవడమే కాదు, ఈరోగ్యాన్ని నివారించడంలో ప్రభుత్వం కూడా సక్సెస్ కాలేదు. చాలా కంటిన్యుయస్‌గా పోరాటం జరిగింది. వైద్యం కోసం పేదలు చేరుతున్న ఆసుపత్రులు కునారిల్లుతున్నాయి. ప్రతి మండలంలో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని మీరు హామీ ఇచ్చారు. అలాగే ప్రతి నియోజకవర్గానికి వంద పడకల ఆసుపత్రిని ఇస్తామని హామీ ఇచ్చారు. ఆవిషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. గ్రామాలలో ఉన్న పేదలకు వైద్యం చాలా costly అయిపోయింది. ప్రభుత్వ వైద్యాన్ని పేదలకు అందుబాటులోకి తేవాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అది గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించలేదని బాధ పడుతున్నాను. ఇండస్ట్రీస్‌కి సంబంధించి మహిళా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాకు ఒకటి ఏర్పాటు చేయండి. మహిళలను ప్రోత్సహించండి. వాళ్లకి financial institutions నుంచి సపోర్టు ఇప్పించండి. మహిళలను గౌరవించే విధానం ఈ ప్రభుత్వంలో రావాలని కోరుకుంటున్నాను. ఇంకా మాట్లాడవలసింది చాలా వుంది కానీ మీరు ముగించమని అంటున్నారు కాబట్టి నేను ఇంతటితో ముగిస్తున్నాను.

3.00 ప.

శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి (స్థానికసంస్థలు –మహబూబ్‌నగర్): అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపేందుకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేసి సాధించుకున్నటువంటి తెలంగాణ రాష్ట్రం. తెలంగాణాలో ఉన్నటువంటి కార్మికులు గాని, కర్షకులు గాని, నిరుద్యోగులు గాని, ఉద్యోగులు గాని, విద్యార్థులు గాని, మైనారిటీలు గాని, బీసీలు గాని, ఎస్సీలు గాని ఎందుకొరకైతే తెలంగాణ రాష్ట్రం కావాలని ఆకాంక్షించారో, ఆ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రణాళికలు రచించి ముందుకు పోతున్నటువంటి తరుణం. చాలామంది పెద్దలు ప్రభుత్వం తీసుకున్నటువంటి అనేక కార్యక్రమాల గురించి వివరంగా చెప్పడం జరిగింది.

స్థూలంగా, పెద్దలు శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారి ప్రభుత్వం బూజు పట్టినటువంటి పాత విధానాలను ప్రక్కన పెట్టి ఈరోజు అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో ఒక విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి కొత్త విధానాలతో, కొత్త పోకడలతో సమాజంలో ఉన్నటువంటి అన్ని వర్గాలకు కూడా న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తుంది. ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాల్ని, ఒక వైపు సంక్షేమ కార్యక్రమాల్ని అమలు చేస్తూ ఈ ప్రభుత్వం ముందుకు పోతోంది. ఇదంతా కూడా గవర్నరు గారి ప్రసంగంలో మనకు ప్రస్ఫుటంగా కనిపించింది.

సమాజంలో ఉన్నటువంటి వర్గాలతోపాటుగా అభివృద్ధి కార్యక్రమంలో పెద్దలు చెప్పినట్లుగా మిషన్ కాకతీయ గానీ, వాటర్ గ్రిడ్ గానీ, మైనారిటీల సంక్షేమం గానీ, ఎస్సీ/ఎస్టీల సంక్షేమం గానీ, కళ్యాణ లక్ష్మీ పథకం గానీ ఇలాంటి చాలా పథకాలు ఈరోజు ప్రవేశ పెట్టి అందరికీ న్యాయం చేయడానికి ప్రయత్నిస్తున్నటువంటి సంగతి మనందరం చూస్తున్నాము. ప్రతిపక్షాలను నేను కోరేదొక్కటే, ఈ ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలు గడిచింది. తొమ్మిది నెలల కాలంలో అధికారుల పంపిణీ ఇంకా జరుగుతూనే ఉంది. అప్పుడే మీరు ఫలితాలను ఆశిస్తున్నారు. ఇది చాలా దురదృష్టకరమని భావిస్తున్నాను. ఇంకా అధికారులు పూర్తిస్థాయిలో రావాల్సినటువంటి అవసరం ఉంది. వేసుకున్నటువంటి ప్రణాళికలన్నింటినీ ముందు, ముందు సమర్థవంతంగా అమలు చేయాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వం పైన ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. విపక్షాలు అప్పుడే విమర్శలు చేస్తున్నారు. కేవలం విమర్శల కొరకే విమర్శలు చేయకుండా అవతల ఉన్నటువంటి ప్రక్క రాష్ట్రంలో జరుగుతున్నటువంటి పరిస్థితులను చూసి మీరు అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. ప్రక్క రాష్ట్రంలో ఏ సమస్య వచ్చినా, అన్ని పక్షాలు కలసి వాటిని తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు అదే దారిలో ఇక్కడున్నటువంటి తెలంగాణ సమాజం మొత్తం కూడా కొత్త రాష్ట్రాన్ని పునర్ నిర్మించడంలో, బంగారు తెలంగాణ చేయడంలో అందరూ కలసి వస్తే బాగుంటుంది తప్ప, విమర్శల కొరకు విమర్శలు చేస్తే బాగుండదని చెప్పి తెలియజేస్తున్నాను.

ఈ సమయం, సందర్భం కాకపోయినా ఒక విషయాన్ని నేను ప్రస్తావించదలచుకున్నాను. గవర్నరు ప్రసంగం అనేది ఒక రాజ్యాంగ ప్రక్రియ. గవర్నరు గారు Constitutional Head. కాబట్టి, దానిమీద ఉభయ సభల్లో మాట్లాడడం ఒక రాజ్యాంగ ప్రక్రియ. ఈ ప్రక్రియను భంగపరచడానికి చాలామంది ప్రయత్నం చేస్తుంటారు. అది కేవలం తమ పబ్లిసిటీ కొరకు, మీడియా దృష్టిని ఆకర్షించుకోడానికి ప్రయత్నం చేస్తూ వ్యక్తిగతంగా పబ్లిసిటీ పొందుతూ, మొత్తం సభను భంగం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది మన రాష్ట్రంలోనే జరుగుతున్నది కాదు. ఇది ఇతర రాష్ట్రాల్లో కూడా జరుగుతోంది. దీనికొక అంతం పలకాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అప్పుడప్పుడు ఇతర రాష్ట్రాల్లో గాని, ఇతర దేశాల్లో గాని సమావేశాలు జరుగుతాయి. ఈమధ్య కాలంలో ఆస్ట్రేలియాలో, ఢిల్లీలో, గోవాలో జరిగాయి. ఈవిధంగా జరుగుతున్నటువంటి ప్రెసైడింగ్ అధికారుల సమావేశాల్లో తమరు(ఛైర్మన్) ప్రెసైడింగ్ అధికారి హోదాలో వివిధ సమావేశాల్లో పాల్గొంటుంటారు. అందుకని ఈ అంశానికి ఎక్కడో, ఒకచోట ఫుల్‌స్టాప్ పెట్టాల్సిన అవసరముందని మీద్వారా కోరుతున్నాను. కాబట్టి, ఈవిధంగా Constitutional Head చేస్తున్నటువంటి ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నటువంటి సభ్యులపైన కఠినమైనటువంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని, దీనిని ఒక ప్రాక్టీస్‌గా తీసుకురావాల్సిన అవసరముందని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. దీనిపైన తమరు దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

ప్రభుత్వం యొక్క విధానాన్ని ప్రజలందరికీ కూడా వివరించినందుకు గవర్నర్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ నాగపురి రాజలింగం (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగం మీద మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ఛైర్మన్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో కష్టే ఫలే అనే నానుడి మనకు ప్రచారంలో ఉంటుండేది. ప్రస్తుత మన రాష్ట్ర నవ తెలంగాణ నిర్మాత నిరంతరం పోరాటం చేసి, తెలంగాణ కొరకు అహర్నిశలు పాటుపడినటువంటి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు గవర్నరు గారి ప్రసంగం ద్వారా సర్వజన హితాయ, సర్వజన సుఖాయా అనే విధంగా చేశారు. సమైక్యాంధ్రాలో దాదాపు 60 సంవత్సరాలుగా ఆంధ్రపాలకుల యొక్క దోపిడి, అభివృద్ధి నిరోధక చర్యలతో లూటీ అయిపోయినటువంటి తెలంగాణ ప్రాంతం. ఇంకా విద్యా, ఉద్యోగ, ఉపాధి, జలసంపద, వనసంపద, ఖనిజసంపద లాంటి అన్నింటిని దోచుకుతిన్న పరిస్థితుల నుంచి బయట పడేయడానికి ఈ ఉద్యమం

నిరంతరంగా కొనసాగించడం జరిగింది. ఉద్యమం గురించి నాకు కూడా తెలుసు. మొదట్లో నేను శాసనసభ్యుడిగా ఉన్నాను. అప్పుడు తెలంగాణ కొరకు 40మంది తెలంగాణ శాసన సభ్యుల సంతకాలు సేకరించాను. దానిలో నాది మొదటి సంతకం.

అప్పుడు మానుంచి కాలేదు ఈ తెలంగాణ తేవడం. ఆ సమయంలో శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు రాజీనామా చేసి చేర్యాల నియోజకవర్గానికి హెలీకాప్టర్‌లో రావడం జరిగింది. అప్పుడు మా ప్రక్క మిత్రుడు వద్దన్నా కానీ, వారికి నేను స్వాగతం పలకడం జరిగింది. అయ్యా కేసిఆర్ గారు మీరు దేవుడు పంపిన దూతగా వచ్చారు. మీరు తప్పకుండా విజయవంతం అవుతారు, తెలంగాణ సాధన ఖచ్చితంగా జరుగుతుందని తెలపడం జరిగింది. దేవదూత, దేవదూత అన్నదానిమీద అప్పటినుండి నామీద ఎన్నో ఆంక్షలు విధించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలనే ఆలోచనతో అవన్నీ భరించడం జరిగింది. కాంగ్రెస్‌తో కాదనేది తేలిపోయిన సత్యం. లోలోపల పోరాటమైతే జరుగుతుండేది. మామూలుగా 2009లో వస్తే తప్పకుండా అన్నీ సవ్యంగా ఉండేటివే. కానీ, అప్పుడు ఢిల్లీలో ఆంధ్రపాలకుల యొక్క పెత్తనం ఉండడంతో అప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడకుండా చేసిన తరుణంలో ఆత్మహత్యల పర్వం ఏర్పడి, కేసిఆర్ గారి ఆమరణ నిరాహార దీక్ష చేయడం వంటి పరిస్థితుల్లో తెలంగాణ ఏర్పడడానికి మంచి పునాదులు పడ్డాయి.

శ్రీమతి సోనియాగాంధీ గారు కూడా ఆత్మహత్యల పర్వం చూసిన తరువాత తెలంగాణ రాష్ట్రం ఇవ్వడానికి వెనుకాడకుండా తక్షణం చర్య తీసుకోవాలని నిర్ణయానికి రావడం జరిగింది. బాహ్యంగా సైద్ధాంతిక పోరాటమే మూలకారణంగా ఉన్నది. గజ్జికుక్కతోనైనా పొత్తు ఉంటాం. కానీ, మాకు కావాల్సింది తెలంగాణ రాష్ట్రం అని కేసిఆర్ గారు చాలాసార్లు చెప్పడం జరిగింది. తెలంగాణ ఏర్పడ్డ తరువాత అయోమయంగా ఉంటుందనే భావనతో రెండుకళ్ల సిద్ధాంతానికి అప్పజెప్పే పరిస్థితి వస్తుందని కేసిఆర్ గారు మంచి నిర్ణయం తీసుకొని ముందుకు నడిచారు. దానిలో భాగంగానే ప్రజలు తీర్మానం ఇచ్చారు. కేసిఆర్ గారి నాయకత్వాన్ని బలపరిచారు. తెలంగాణ, నవతెలంగాణ కావడానికి ప్రజలు ఇచ్చినటువంటి తీర్పు చాలా హర్షదాయకం. సుదీర్ఘమైన 14సంవత్సరాల పోరాటంలో తెలంగాణాలోని ప్రతి ప్రాంతాన్ని తిరుగుతూ, ఈ రాష్ట్ర ప్రజలు సాంఘికంగా, ఆర్థికంగా ఎలా నష్టపోయారనేది ఆలోచించి ఆయన ముఖ్యమంత్రి అయిన తరువాత నవతెలంగాణ నిర్మాణం కొరకు, నవ తెలంగాణ ఏర్పడటానికి, దోపిడి అభివృద్ధి నిరోధక శక్తుల భారినుండి, రెండు కళ్ల సిద్ధాంతం నుండి ఇద్దరు నాయుడుల పరిస్థితి నుండి కాపాడటానికి చాలా ఎత్తుగడలు వేసి కార్యక్రమాలు చేస్తున్నారు.

మొక్కజొన్న విత్తనం నాటంగానే కంకి కాదు. నాలుగు నెలలైతేనే వివిధ దశలు దాటి ఫలితం ఇస్తుంది. ఇన్ని అవాంతరాలు ఉండగా కూడా కొందరు మిత్రులు విద్యుత్తు ఇస్తామన్నారు ఇవ్వడం లేదని అంటున్నారు. రాష్ట్రపునర్విభజన చట్టం ప్రకారం కృష్ణపట్నం విద్యుత్ కేంద్రం నుండి రావాల్సినటువంటి విద్యుత్ గురించి అడగడం లేదు. కానీ, ప్రక్క రాష్ట్రముఖ్యమంత్రిని మన రాష్ట్రంలోకి తీసుకువచ్చి వివిధ సన్మానాలు చేస్తున్నారు. జాతీయ పార్టీ అనిపించడానికి ఇలా చేస్తున్నారు. ఇది చాలా దురదృష్టకరం. అటువంటి పరిస్థితులన్నీ దాటేసి మనందరం పార్టీలకతీతంగా ఒకరిద్దరు మన గౌరవ సభ్యులు శ్రీ అరికెల నర్సన్న గారు ఇప్పుడు అలకలు పెడుతున్నాడు, కానీ ఇప్పుడు అలకలు పెట్టద్దు. తప్పకుండా నవతెలంగాణ నిర్మాణానికి రైతు బిడ్డగా మీరు తోడ్పడాలి. తెలంగాణాకు అరిష్టదాయకంగా మారినటువంటి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు మరియు శ్రీ వెంకయ్య నాయుడు గారి కబంధ హస్తాల నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. కనుక, పార్టీలకతీతంగా .........

మిస్టర్ ఛైర్మన్ : ముగించండి, ముగించండి.

శ్రీ నాగపురి రాజలింగం : అధ్యక్షా, ముగిస్తాను, కొద్దిగ ఓపిక పట్టండి, పోరాటం చేసిన యోధుణ్ణి. నేను కూడా చాలా ఇబ్బందుల పాలయ్యాను. ఆరు మంది సిట్టింగ్ ఎమ్మెల్యేల వల్ల నాకు టికెట్ రాలేదు. ఎందుకంటే నేను గరిబోణ్ణి కాబట్టి. నేను శాసనసభ్యుడిగా పాలకపక్షంలో ఉండి కూడా ప్రతిపక్షంగా చాలా కష్టపడ్డాను, నష్టపోయాను.

తెలంగాణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, నవ తెలంగాణ కావాలనే ఆలోచనతో సర్వజన హితాయా, సర్వజన సుఖాయా అనేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు అన్ని వర్గాలను సమానంగా చూస్తూ, కూడూ, గుడ్డ మరియు గృహ వసతికి లోటు లేకుండా దోపిడి, అభివృద్ధి నిరోధకుల నుండి విముక్తి చేయడానికి కంకణదారిగా పోరాడుతున్నాడు గనుక కనీసం ఒక్క సంవత్సరమైనా ఓపికగా ఉండాలని కోరుతున్నాను. గవర్నరు గారు చెప్పినట్లుగా అధికార యంత్రాంగం విభజన కూడా ఇంకా పూర్తిగా జరగలేదు. ఇవన్నీ పరిస్థితులున్నాయి. కనుక మనకుండే వనరులు దోపిడీకి గురైనా, అడ్డంకులను దాటవేసి కార్యక్రమాలు చేస్తున్నారు. కేంద్ర నిధుల కొరకై ఆంధ్ర పాలకులూ అన్ని విధాల ఉండి కూడా ఏదీ లేనట్టు నటిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ నుండి కాంగ్రెస్ పార్టీని బలపరిచే వారు ఒక్కరైనా ఉన్నారా. శ్రీమతి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చినందుకు ఆంధ్ర రాష్ట్రంలో మొత్తం కాంగ్రెస్ పార్టీనే పాతిపెట్టేశారు. మనదగ్గర దౌర్భాగ్యమేమంటే, తెలంగాణా ఇచ్చినందుకు ఇక్కడ కాంగ్రెస్‌ను రాకుండా చేసిన దుర్మార్గులున్నారు. మన దగ్గర రెండుకళ్లసిద్ధాంతాలకు ఇంకా కొట్లాడేవారున్నారు. ఎందుకంటే అది జాతీయ పార్టీ అనిపించడానికి శాంపిల్‌గా మిగిలి, బలౌదామని చూస్తున్నారు. అది దురదృష్టకరం. వాళ్లు కూడా మనస్సు మార్చుకుంటే మంచిది, అందరం తెలంగాణాను బలపరిచేవాళ్లుగా ఉంటాము.

తెలంగాణాలో సర్వజన హితాయా సర్వజన సుఖాయా తప్పకుండా జరుగుతుంది. గవర్నరు గారు వివిధ రంగాలను ప్రస్తావించారు. అందరు చెప్పారు, నేను ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. నవ తెలంగాణ తప్పకుండా జరుగుతుంది. గవర్నరు గారు ఇందులో పేర్కొన్న ప్రతిదానిమీద సంతోషిస్తూ, ఆయన ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ అవకాశం ఇచ్చిన మీకు, ఓపికగా విన్న మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.వెంకట్రావుః అధ్యక్షా, రాష్ట్ర గవర్నరు గారు ఈనెల ఏడవ తేదీన ఉభయ సభలనుద్దేశించి చేసిన ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో నాకు అవకాశం ఇచ్చినందుకు మొట్టమొదట మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరాలను, ఆకాంక్షలను, రాష్ట్ర దీర్ఘకాలిక ప్రగతిని, రాష్ట్ర అభివృద్ధిని, వెనుకబడిన తరగతుల ప్రజల యొక్క ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర గవర్నరు గారు ప్రసంగించడం జరిగింది. గౌరవనీయ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారి నాయకత్వంలో రాష్ట్రప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్ని ఇప్పటికే ప్రకటించింది. అవి ఒకదాని తరువాత ఒకటి అన్నీకూడా పూర్తవుతాయని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఖచ్చితంగా మెరుగుపడుతుందని, రాష్ట్రప్రజల యొక్క ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుందనే నమ్మకం ఉంది. దానిలో కొన్ని ముఖ్యంగా భూమి లేని ప్రతి పేద దళిత కుటుంబానికి, ఆ కుటుంబంలోని మహిళల పేరు మీద వ్యవసాయానికి పనికి వచ్చే మూడెకరాల భూమిని ఇచ్చేటువంటి నిర్ణయం చేయడం దాని అమలు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. వచ్చే ఐదు సంవత్సరాల్లో ఎస్సీల అభివృద్ధి కోసం రాష్ట్రంలో రూ.50వేల కోట్లు ఖర్చు చేయాలనే నిర్ణయం కూడా అందరు హర్షించదగిన నిర్ణయం. రాష్ట్ర జనాభాలో అధికంగా ఉన్నటువంటి వెనుకబడిన తరగతుల వారి అభివృద్ధి కోసం వచ్చే ఐదు సంవత్సరాల్లో రూ.25వేల కోట్లు ఖర్చుపెట్టడానికి తీసుకున్న నిర్ణయం కూడా ప్రతి ఒక్కరు హర్షించదగినటువంటిది.

మైనారిటీల సంక్షేమం కోసం ప్రతి సంవత్సరం కూడా వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి తీసుకున్న నిర్ణయం కూడా చాలా సంతోషించదగినటువంటి విషయం. ఎస్టీలకు విద్యా, ఉపాధిలో 12శాతం రిజర్వేషన్స్ ఇవ్వడం కూడా చాలా మంచి నిర్ణయం. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య ఇస్తామనే హామీ ఇవ్వడం కూడా రాష్ట్రంలో విద్య పేద ప్రజలందరికీ కూడా అందుబాటులో ఉండి అందరికీ చదువుకునేటటువంటి అవకాశం కల్పించినటువంటి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

మిషన్ కాకతీయ అనే పథకం క్రింద చిన్నతరహా సాగునీటి చెఱువుల పునరుద్ధరణ కోసం వచ్చే ఐదు సంవత్సరాల్లో రూ.20వేల కోట్లతో 46,447 చిన్నతరహా సాగునీటి చెఱువులను పునరుద్ధరించడానికి తీసుకున్న నిర్ణయం కూడా చాలా మంచిది. నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఒక కోటి రూపాయలు ఉంటే, దానిని కోటిన్నర రూపాయల వరకు పెంచడం కూడా చాలా మంచి నిర్ణయం. స్థానికంగా ఉండేటువంటి ఎమ్మెల్యేలు కానివ్వండి, ఎమ్మెల్సీలు కానివ్వండి గ్రామాలు పర్యటించేటప్పుడు రహదారులు లేవని కొందరు, సైడ్ డ్రైయిన్స్ లేవని కొందరు, త్రాగునీరు అందడం లేదు బోర్లు వేయించమని కొందరు, పాఠశాలలకి ప్రహరీ గోడలు లేవని కొందరు ఇంకా విద్యార్థులకి బాత్‌రూములు లేవని అనేక రకాలుగా చెప్పుకుంటూ ఉంటే అటువంటి కార్యక్రమాలకి వారి కోరికలు తీర్చాలంటే స్థానికంగా ఉన్నటువంటి ప్రజాప్రతినిధులకి ఎమ్మెల్యేలకు కానివ్వండి, ఎమ్మెల్సీలకు కానివ్వండి సంవత్సరానికి కోటిన్నర ఇచ్చేటటువంటి నిధులు సద్వినియోగం అవుతాయని నమ్మడం హర్షించదగిన విషయమని తెలియజేస్తున్నాను.

ఆసరా పథకాన్ని తీసుకుంటే, మొదట్లో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెలకు కేవలం రూ.75/- మాత్రమే ఇచ్చేవారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నెలకు కేవలం రూ.200/- మాత్రమే ఇచ్చేవారు. అవి ఏరకంగా కూడా సరిపోయేవి కాదు. వృద్ధులు కానివ్వండి, వికలాంగులు కానివ్వండి ఇతరత్రా ఏవరైనా చాలీ, చాలని పింఛను డబ్బులతో ఒక్క పూట కూడా తిండితినడానికి అవకాశం దొరికేది కాదు. కొడుకులు గానీ, కోడళ్లు కాని సరిగా చూసే వారు కాదు. శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత తీసుకున్నటువంటి పథకాల్లో, అనేకమంది ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల్లో అతి ముఖ్యమైంది ఈ ఆసరా పథకం. దీనివల్ల 65 సంవత్సరాలు నిండిన వృద్ధులకు

కానివ్వండి, వితంతువులకు కానివ్వండి, ఇతరత్రా వారికి నెలకు వెయ్యి రూపాయలు, అంతే కాకుండా వికలాంగులకు నెలకు పదిహేను వందల రూపాయలు ఇవ్వడం చాలా హర్షించదగినటువంటి విషయం.

3.20 మ. అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టిన అతి ముఖ్యమైన కార్యక్రమం ఆసరా పథకం. దీని వల్ల వృద్ధులకు గాని, వితంతువులకి గానివ్వండి, 65 సంవత్సరాల వయసు పైబడిన వారందరికి నెలకు వెయ్యి రూపాయలు పెన్షన్ అందుతుంది. దీని వల్ల కుటుంబంలో వారిని ఎవరు చూసినా, చూడకపోయినా, బాగోగులు పట్టించుకోక పోయినా, ఆ డబ్బులతో వారు హాయిగా జీవిస్తున్నారు. ఎవరైతే పెన్షన్లు పొందుతున్నారో వాళ్లంతా అభినందిస్తున్నారు. ప్రశంసిస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రసాధన కోసం ప్రభుత్వోద్యోగులు కూడా ఉద్యమం చేసారు. సకల జనుల సమ్మెలో పాల్గొన్నారు. వారు గణనీయమైన పాత్రని పోషించారు. దానిని గుర్తించి, వారిని సముచితంగా గౌరవించే రీతిలో PRC ప్రకటించి, వారికి 43% fitment ఇస్తూ, వేతన సవరణని ప్రభుత్వం అమలు పరిచింది. అంతేకాకుండా వారికి Health Cards తో పాటు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఇంక్రిమెంటు కూడా ఇవ్వడం జరిగింది. అనేక పరిశ్రమలలో పనిచేసేవాళ్లు, ఎవరైతే ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారో వాళ్లందరికి తెలంగాణ ఇంక్రిమెంటు ఇవ్వడం జరిగింది. ఉదాహరణకి తెలంగాణాలో ఉన్నటువంటి నాలుగు జిల్లాలలో ఉన్న సింగరేణి కాలరీస్‌లో అరవైవేల మంది పని చేస్తున్నారు. వాళ్లందరూ కూడా సకల జనుల సమ్మెలో పాల్గొని, ఒక్క బొగ్గు బిళ్ల కూడా రాకుండా చేయడం వల్లనే ఆ నాడు రాష్ట్రంలో కరెంటు ఉత్పత్తి నిలిచిపోయింది. తద్వారా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిచింది. అటువంటి సింగరేణి కాలరీస్ ఉద్యోగస్తులందరికి తెలంగాణ ఇంక్రిమెంటు ఇచ్చి, వాళ్లందరినీ కూడా గౌరవించుకోవడం జరిగిందని తెలియచేస్తున్నాను.

గౌరవ మంత్రి శ్రీ టి. హరీష్ రావు గారు కరెంటు విషయం గురించి మాట్లాడుతూ ఒక సంవత్సరం లోపల ఇబ్బందులు తీరిపోతాయని చెబితే, ఇవన్నీ వట్టిమాటలే అన్నారు. ఎలా తీరుతాయి, ఎక్కడనుంచి వస్తుంది కరెంటు అని అన్నారు. ఆదిలాబాద్ జిల్లా శ్రీరాంపురం ఏరియాలో రెండు పవర్ ప్రాజెక్ట్స్ సుమారు మూడున్నర సంవత్సరాల క్రితం మొదలు పెట్టారు. 600 MW చొప్పున ఈ సంవత్సరం డిసెంబరు నాటికి ఆ రెండు ప్రాజెక్టులలో ఉత్పత్తి మొదలవుతుంది. పవర్ డిస్ట్రిబ్యూషన్ స్టార్ట్ అవుతుంది. అదే రకంగా వరంగల్ జిల్లా భూపాలపల్లి దగ్గర ఇంకో 600 మె పవర్ ఉత్పత్తి కూడా త్వరలోనే మొదలు కాబోతున్నది. ఈ రకంగా వచ్చే సంవత్సరం లోపల 3000 MW పవర్ ఉత్పత్తి మన రాష్ట్రంలో ప్రారంభం కాబోతున్నది. అలాగే మన గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు రాబోయే మూడేళ్లలో 6000 MW ఉత్పత్తి మన రాష్ట్రంలో జరుగుతుంది. ఇది అందరూ హర్షించవలసిన విషయం.

ఎస్సీ, ఎస్టీ వర్గాల వారి బాధలు చూసి, వారి ఆర్థిక భారాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో, అదే విధంగా ముస్లిం మైనారిటీ వారి పిల్లలకి వివాహ సమయంలో, షాదీ ముబారక్ పేరుతో మరియు కళ్యాణ లక్ష్మి పథకం క్రింద రూ.51,000 ఇచ్చేటట్లు, అమలు చేస్తున్న కార్యక్రమం ఆయా వర్గాల వారికి ఎంతో ఊరటని కలిగించింది. ఆడపిల్ల పుట్టినందుకు ఆ నాడు బాధపడినా, ఈ రోజు మన గౌరవ ముఖ్యమంత్రిగారు అందిస్తున్న సహాయంతో సంతోషంగా ఉన్నారు. ఈ రాష్ట్రప్రభుత్వం పేద ప్రజలకు, మధ్య తరగతి ప్రజలకు, రైతులకి, కార్మికులకు అందరికి అవసరమైన ఏర్పాట్లు చెస్తున్నది. అందరి కష్టాలను దృష్టిలో పెట్టుకొని అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది. రాష్ట్రప్రభుత్వ ఆలోచనా విధానాన్ని ప్రతిబింబించే విధంగా రాష్ట్ర గవర్నర్ గారు ప్రసంగం చేసారు. ఇది చాలా మంచి ప్రసంగం. దీనిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తూ, ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు: అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. సామాన్యంగా గవర్నర్ గారి ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వానికి ఒక దశ, దిశ చూపుతాయి. కాని ఆ ప్రసంగం విన్న తరువాత ఈ రోజు రాష్ట్ర ప్రజలందరూ బాధపడుతున్నారు. ఇందులో ఎక్కడా వాస్తవం లేదు. ప్రజల బాధల గురించి చెప్పలేదు. అరవై సంవత్సరాల నిరంతర పోరాట ఫలితమే ఈ నాటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం. ఈ పోరాటంలో కవులు, కళాకారులు, విద్యార్థులు, రాజకీయనాయకులు, మేధావులు, ముఖ్యంగా సకల జనుల సమ్మె ఈ ఉద్యమానికి ఒక ఊపు తీసుకువచ్చింది. అధ్యక్షా, ఆ నాడు మీరు కూడా ముందు నిలబడి, ఉద్యమాన్ని నడిపించారు. ఆ నాడు మనం ఎన్నో బాధలు పడి, పోలీసు లాఠీ దెబ్బలు కూడా తిన్నాం. చివరికి సాధించుకున్నాం. కాని మనం ఎలాంటి తెలంగాణాను కోరుకున్నాం? అసలు మనం తెలంగాణ కోరుకోవడానికి గల కారణం ఏమిటి? ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకి అన్యాయం జరిగిందని. ఇక్కడ జరగవలసిన అభివృద్ధి జరగడం లేదని, మనకు రావలసిన ఉద్యోగాలు ఆంధ్రపాలకులు లాక్కుని, తీసుకువెళుతున్నారని, ప్రతి రంగంలో కూడా మనకు నష్టం జరుగుతుంది కాబట్టి తెలంగాణ రావాలని మనం కోరుకున్నాం. మనకు నిధులలోకాని, నీళ్లలో కాని, కరెంటులో కాని, అన్ని రంగాలలోను

అన్యాయం జరిగింది. అందుకే పార్టీలకు అతీతంగా మనం పోరాటం చేసాం. ఇందులో మా కాంగ్రెస్ పార్టీ యొక్క పాత్ర చాలా గొప్పది. మన గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా పెద్ద మనసుతో చెప్పారు. శ్రీమతి సోనియాగాంధీగారి దయవల్లనే తెలంగాణా రాష్ట్రం సాధ్యమయ్యిందని. దానిని మేము స్వాగతిస్తున్నాం. ఆ రకంగానే మిగతా మంత్రులు కూడా చెబుతారని మేము ఆశించాం.

పెద్దలు శ్రీ నాయని నర్సింహారెడ్డి గారు కూడా చెప్పారు. సంతోషం. కొంచెమైనా గుర్తించారు. సంతోషం. మాకు రాజకీయంగా చాలా నష్టం జరిగినప్పటికి, శ్రీమతి సోనియా గాంధీగారు అవన్నీ పక్కకు పెట్టి, తెలంగాణ పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, తెలంగాణ భావన చాలా గట్టిది, మేము మాట ఇచ్చాం కాబట్టి వెనకడుగు వేసే ఆలోచన లేదు అని భావించి ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. దానివల్ల మనం తెలంగాణ సాధించుకోగలిగాం. తెలంగాణ వస్తే ప్రతి ఇంట్లో ఉద్యోగాలు వస్తాయనుకున్నాం, రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందనుకున్నాం, అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందనుకున్నాం, కాని ఈ రోజు మనం ఏం చూస్తున్నాం అధ్యక్షా? మన రైతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఒక్కటి మాత్రం చాలా రికార్డు సృష్టించినారు. ఆరు మాసాలలో 850 మంది రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఎప్పుడు కూడా గతంలో ఇంత దారుణం జరగలేదు. ఆ చరిత్ర ఈ ప్రభుత్వానికి దక్కింది. మనం కోరుకున్న బంగారు తెలంగాణ ఇదేనా? పొలంలో ఉండవలసిన రైతన్న ఈ రోజు రోడ్డు మీదకు వచ్చి, ధర్నాలు చేస్తున్నాడు. కాలేజీలలో చదువుకోవలసిన ఉస్మానియా యూనివర్సిటి విద్యార్థులు రోడ్లమీదకు వచ్చి ధర్నాలు చేస్తున్నారు.

ఆసుపత్రిలో ఉండే డాక్టర్లు రోడ్లమీదకు వచ్చి, ధర్నాలు చేస్తున్నారు. రాష్ట్రం ఉమ్మడిగా ఉన్నప్పటి కంటే పరిస్థితి ఇంకా అధ్వాన్నంగా మారింది. రైతులకి మా తెలంగాణ ప్రభుత్వం వచ్చింది, కొత్త ముఖ్యమంత్రిగారు కొత్త ఆలోచనలతో, కొత్త విధానాలతో వస్తున్నారు. మాకు ఋణ మాఫీ ప్రకటిస్తారు అని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మేము ఉన్నాము, ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దు అని చెప్పారు. కాని ఆచరణలో ఈ ప్రభుత్వం వారికి చేసిన మేలు ఏదీ లేదు. రైతులకి సరి అయిన సమయంలో విద్యుత్తుని ఇవ్వలేకపోతున్నారు. విత్తనాలు, ఎరువులు పంపిణీ జరగడం లేదు. ఫలితంగా వారు ఆత్మహత్యలకి పాల్పడుతున్నారు. ఎస్సీ, ఎస్టీ మరియు సన్నకారు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నవారిలో అధిక శాతం ఉన్నారు. ఇది ఈ ప్రభుత్వం సాధించిన ఘనత. ఇది వీరు చేసిన అభివృద్ధి. (సభలో అలజడి ఏర్పడింది.) ఒక విధంగా ఈ ప్రభుత్వం రైతాంగాన్ని వేరే గత్యంతరం లేక, ఆత్మహత్యలకి పాల్పడే విధంగా చేసింది. ఇది వాస్తవం అధ్యక్షా. నేను చెప్పేది తప్పయితే చెప్పండి రైతులు చనిపోయింది నిజం కాదా? కరెంటు విషయం వాస్తవం కాదా? నిన్న మా డిప్యూటి లీడరు గారు మాట్లాడుతూ జి.ఓ.నెం.421 గురించి ప్రస్తావించడం జరిగింది. మనం రైతన్నలకి అన్ని విధాలుగా సహకరించాలి, ఆదుకోవాలి అనే ఉద్దేశంతో ఆ జి.ఓ.ని జారీ చేయడం జరిగింది. కాని కనీసం ఆ జి.ఓ.ని ఇంతవరకు అమలు చేయడమే జరగలేదు.

ఆ నాడు అప్పటి గౌరవ ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ గారు మన రాష్ట్రంలో కరువు ప్రాంతాల పర్యటనకి విచ్చేసినప్పుడు , కరువు పరిస్థితులను కళ్లారా చూసి, తొమ్మిది జిల్లాలకు జిల్లాకు ఏభై వేల రూపాయల చొప్పున కేటాయించడం జరిగింది. ఈ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఏం సాయం అడిగినారు చెప్పండి? మీరు రైతులకి సాయం చెయ్యరు. కేంద్రాన్ని సహాయం కోరరు. ఇక్కడున్న వాస్తవ పరిస్థితిని కేంద్రానికి విన్నవించారా? అధ్యక్షా. నేను ఈ రోజు total proof గౌరవ మంత్రిగారికి ఇచ్చాను. జిల్లా వారిగా, మండల వారిగా సమాచారం మొత్తం ఇచ్చాను. అందులో ఒక్కటన్నా తప్పుంటే చూపించండి. రైతులు ఈ పరిస్థితిలో ఉంటే, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి వీళ్లు ఎలాంటి సహకారం తీసుకోలేదు. హిందుస్థాన్ టైమ్స్ అనే దినపత్రిక తెలంగాణ రైతుల గురించి ఒక కథనం వ్రాసింది. అక్కడ రైతులు పిట్టలు చనిపోయినట్లు చనిపోతున్నారని రాసింది. రైతులు ఎందుకు చనిపోతున్నారు, దేనికోసం చనిపోతున్నారని వాళ్లు ఒక సర్వే నిర్వహించారు. ఒక పెద్ద ఆర్టికల్ పబ్లిష్ చేయడం జరిగింది. అది చూసి, స్పందించి, NHRC వారు suo-moto గా కేసు టేకప్ చేసారు. మన రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు కూడా ఇచ్చారు. సిగ్గు చేటు కాదా అధ్యక్షా ? మన బాధ్యత కాదా అధ్యక్షా? మనకు మంచి ముఖ్యమంత్రిగారు ఉన్నప్పటికి, మీరు దాన్ని మంచిగా ఉపయోగించుకోవడం లేదని నా బాధ. ఇక్కడి అధికారులు సరి అయిన సమాచారం ఇవ్వడం లేదు.

ఈ రోజు అందరూ ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి గురించి మాట్లాడుతూ, అది చేస్తాం, ఇది చేస్తాం అని చెబుతున్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ప్లాన్ గురించి కనీసం ఒక మాట కూడా ఇక్కడ ప్రస్తావించలేదు. ఈ వర్గాలంటే అంత చులకనా? చెప్పడానికి గొప్పగా చెబుతారు. అసలు ఈ చట్టం ఎందుకు వచ్చింది? గతంలో కూడా నిధులు బాగానే కేటాయించినప్పటికి, ఖర్చు కాకుండా మురిగి పోయాయి. దుర్వినియోగం కూడా జరిగింది. అవన్నీ కావద్దని ఈ చట్టం

తీసుకురావడం జరిగింది. చట్టం తెచ్చిన తరువాత కూడా దానిని అమలు చేయకుండా, విధివిధానాలు రూపొందించకుండా ఉంటే ఏమి లాభం? ఇది ఎవరికి ఉపయోగపడాలని? పేదప్రజలని పైకి తీసుకువచ్చేది ఎవరు? ఈ రోజు వాళ్లు స్మశానవాటికలో నివసిస్తూ, తాగడానికి నీరు దొరక్క, పశువులు తాగే నీరు తాగుతున్నారు. అంటరానితనం ఇంకా ఉంది, అట్రాసిటీస్ పెరిగిపోయాయి. గత ఆరునెలల్లోనే అట్రాసిటీస్ పెరిగిపోయాయి. నా దగ్గర RTI ద్వారా సేకరించిన సమాచారం కూడా ఉంది. ఇవన్నీ చూస్తుంటే అభివృద్ధి ఎక్కడ జరుగుతున్నట్లు? ఎందుకు మీరు గవర్నర్ గారి ప్రసంగంలో ఎస్సీ, ఎస్టీల గురించి ప్రస్తావించలేదు? చిత్తశుద్ధి ఎందుకు లేదు? విధివిధానాలు ఇప్పటివరకు ఎందుకు రూపొందించలేదు? మిషన్ కాకతీయగాని, వాటర్‌గ్రిడ్ పథకాలకి గాని క్షణంలో శాంక్షన్ లభిస్తుంది. మరి ఎస్సీ, ఎస్టీలకు ఎందుకు శాంక్షన్ చెయ్యరు? ఇది వాస్తవం కాదా చెప్పండి? మీరు విధివిధానాలు ఎందుకు రూపొందించరు? ఏ శాఖకి ఎంత కేటాయించారు? ఎంత ఖర్చు పెట్టారు?

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, నేను ఒక విషయం క్లారిఫై చెయ్యదలచుకున్నాను. నిజానికి ఈ రోజు ఎస్సీల గురించి ఎవరూ ఆలోచించడం లేదు. మేము ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టకపోయినా, ఆడపిల్ల పెళ్లి గురించి అట్టడుగు వర్గాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు గమనించి, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు కళ్యాణ లక్ష్మి పేరుతో రూ.51,000 ఇచ్చి, ఇప్పటికే దాదాపు మూడు వేల మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు సహాయం అందించడం జరిగింది. మొత్తం నాలుగు వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. అందులోంచి మూడు వేలకి పై చిలుకు ఎస్సీ, ఎస్టీలకు, మైనారిటీలకు సహాయం అందించాం. ఇది ఎస్సీ, ఎస్టీల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న కమిట్‌మెంట్.

3.40 మ. యస్సీలకు రాళ్లు, గుట్టలు, పనికి రాని భూములిస్తే అవి పనికి రాకుండా పోయిన పరిస్థితి గతంలో ఉండేది. కానీ నేడు .. ఏదో పేపర్లో రాసుకోవడానికో, లెక్కలు చూసుకోవడానికో భూములు ఇవ్వడం కాదు, బతుకు తెరువు కోసం భూములు ఇవ్వాలి, తన కాళ్ల మీద తాను నిలబడి ఒక రైతు వ్యవసాయం చేసుకుని కుటుంబాన్ని ముందుకు తీసుకుపోవడానికి ఈరోజు భూములివ్వాలనే ఉద్దేశ్యంతో – సాగునీటి సౌకర్యం కలిగిన, విద్యుత్ సౌకర్యం కలిగిన, వ్యవసాయానికి యోగ్యమైన భూమిని మాత్రమే ఇవ్వాలని మా ముఖ్యమంత్రి గారు చెబితే, తెలంగాణాలో ఇప్పటికే 643 మంది రైతులకు1700ఎకరాలకు పైగా భూమిచ్చిన విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇంకా ఆ కార్యక్రమం జరుగుతోంది. నిన్న నేనొకరివ్యూ చేస్తుంటే, భూములు కొనుగోలు చేయడానికి ఇంకొక రూ.100కోట్లు కావాలి, ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు చెబితే, నేను వెంటనే ఫైనాన్స్ సెక్రటరీగారితో మాట్లాడి ఇంకొక వంద కోట్ల రూపాయలు విడుదల చేయమని చెప్పడం జరిగింది. ప్రభుత్వానికి యస్సీ, యస్టీలపై చిత్తశుద్ధి ఉందని తెలియజేస్తున్నాను. లేదనే ధోరణిలో చెప్పడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావుః అధ్యక్షా, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే....

(ఈదశలో అధికార పక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, దళితుల విషయం వచ్చినపుడు ఇంత ఎజిటేట్ చేస్తారా? ఇది సిగ్గు చేటు. వాళ్ల మనసులో అంత కసి ఉందా? దళితున్ని మాట్లాడనీయనందుకు గర్వపడుతున్నామని అంటారా? యస్సీ జాతినే మీరు అవమానిస్తున్నారు, దళితులంటే మీకెందుకు ఇంత చులకన?

శ్రీ టి.హరీష్ రావుః ప్రభాకర్ రావు గారూ, మావాళ్లు అవమానించలేదు. దళిత సంక్షేమం కోసం ఇంత బాగా పని చేశాం కాబట్టి గర్వపడుతున్నామన్నారు. కొత్త పిసిసి ప్రెసిడెంటు అయిన మీ మనిషి, డిఫెన్స్‌లో పని చేసిన వ్యక్తి మొన్న దళితులను అవమానపరిచారు. తన ప్రమాణస్వీకారం సందర్భంగా జరిగిన మొట్టమొదటి మీటింగులో నిషేధించబడిన హరిజన పదాన్ని వాడి దళితులను అవమానపరిచిన ఘనత మీ పిసిసి అధ్యక్షుడు, మీ నాయకుడు ఉత్తమ కుమార్ రెడ్డి గారికే దక్కింది. మేము ఎప్పుడూ గౌరవించాలనే కోరుకుంటున్నాం. మేము అందరమూ కలిసి పని చేయాలనే కోరుకుంటున్నాం, మేము దానికి కట్టుబడి ఉంటామని ప్రభాకర్ రావు గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావుః అధ్యక్షా, మీద్వారా మేము అడుగుతున్నదేమంటే – యస్సీ యస్టీ సబ్‌ప్లాన్‌కి సంబంధించిన విధివిధానాలు తయారు చేశారా? లేదా? చేయకపోతే ఎందుకు చేయలేదు? వేరే విషయాలకు సంబంధించిన పనులు సెకండ్సులో అయిపోతాయి గానీ ఈ సబ్‌ప్లాన్ మీద ఎందుకు చేయలేదు? దీన్ని బట్టి యస్సీ, యస్టీలపై మీకెంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోంది. భారీగా నిధులున్నాయి కానీ మురిగిపోతున్నాయి. ఈనిధులన్నీ ల్యాప్స్ గాకుండా carry forward అయ్యే విధంగా ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా? అది చట్టంలో ఉందో లేదో నాకు తెలియదు. అది carry forward కాకపోతే మీరు మొత్తం దళితులకు అన్యాయం చేసినవాళ్లవుతారు. అది చాలా ప్రమాదకరమైన పరిస్థితి దారితీస్తుంది.

కేజీ టు పీజి గురించి మాట్లాడారు. సియం గారి పెట్ సబ్జెక్ట్ అది. దానికి విధివిధానాలు లేవు. అకాడమిక్ ఇయర్ అయిపోయింది, వచ్చే అకాడమిక్ ఇయర్‌కైనా వస్తుందో లేదో తెలియదు. దళితులకు భూములు ఇచ్చామని అంటున్నారు. ఎంతమంది దరఖాస్తులు పెట్టుకున్నారు, ఎంతమందికి ఇచ్చారు, ఎంత భూమిని గుర్తించారు? గోల్కొండలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినపుడు కేవలం ఐదు వందల మందికి ఇచ్చారు. ఆ తర్వాత ఎంత మందికి ఎన్ని ఎకరాల భూమి ఇచ్చారో తెలియదు.

హైదరాబాదు విశ్వ నగరమని గొప్పగా చెప్పుకుంటున్నాం. హైదరాబాదుకి చెందిన వ్యక్తిని కాబట్టి ఆవిషయం గురించి మాట్లాడదలుచుకున్నాను. హైదరాబాదులో మంచినీటి కొరత ఉంది. హైదరాబాదులో కరెంటు కోత ఉంది. హైదరాబాదులో సరైన రోడ్లు లేవు, సరైన డ్రెయినేజీ సిస్టం లేదు, సరైన లైట్లు లేవు. మాదాపూర్ లాంటి ప్రాంతాలలో మూడు రోజులకు ఒకసారి మంచినీళ్లు వస్తున్నాయి. కాప్రా, మల్కాజిగిరి ప్రాంతాలలో కూడా మూడు రోజులకు ఒకసారి తాగునీరు వస్తోంది. కేవలం ఒక గంట మాత్రమే ఇస్తున్నారు, అందులో మొదటి ఐదు నిముషాలు కలుషిత నీరు వస్తోంది.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: మీరు పదేళ్లు అధికారంలో ఉన్నారు, మీరు హైదరాబాదుని ఏమి చేశారు? మీరు హైదరాబాదుని సర్వనాశనం చేశారు.

(అంతరాయం)

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు: హైదరాబాదుని విశ్వ నగరమని చెప్పారు, చాలా సంతోషం. ఈరోజు ఫారినర్స్ .. కొత్త రాష్ట్రం ఏర్పడింది, కొత్త ముఖ్యమంత్రిగారు వచ్చారు, ఎన్నో విధానాలు చెప్పారు కదా చూద్దామని హైదరాబాదుకి వస్తే ప్రతి చౌరస్తాలో ఈరోజు బెగ్గర్స్ దర్శనమిస్తున్నారు. బిచ్చగాళ్ల సంఖ్య బాగా పెరిగిపోతోంది. హైదరాబాదులో ఇలాంటి సీన్స్ కనిపించకూడదు, వీళ్లని రిహాబిలిటేట్ చేయాలని హైకోర్టు ఒక డైరెక్షన్ కూడా ఇచ్చింది. ఆ దిశలో వీళ్లు పని చేస్తున్నారా? బిచ్చగాళ్లకి రిహాబిలిటేషన్ సెంటర్‌ని ఏర్పాటు చేశారా? ప్రతి చౌరస్తాలో బిచ్చగాళ్లు కనిపిస్తున్నారు. పరిస్థితి ఇలా ఉంటే, హైదరాబాదుని విశ్వ నగరమంటే ఎలా?

ఈరోజు హైదరాబాదులో లా అండ్ ఆర్డర్ టోటల్‌గా ఫెయిల్యూర్ అయిపోయింది. విపరీతంగా దొంగతనాలు జరుగుతున్నాయి, అత్యాచారాలు జరుగుతున్నాయి, డే టైములో robberies జరుగుతున్నాయి. కనీసం శాసన సభ్యులకి కూడా రక్షణ లేకుండా పోయింది ఈ ప్రభుత్వంలో. నేను చింతిస్తున్నాను, బాధ పడుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: ప్రభాకర్ గారూ, మీరు మేము ప్రజల్లోకి వెళదాం. హైదరాబాదులో లా అండ్ ఆర్డర్ బాగా లేదని, శాంతిభద్రతలు హైదరాబాదులో లేవని ప్రజలు చెబితే నేను రిజైన్ చేస్తాను. బాగుందని ప్రజలు చెబితే మీరు రిజైన్ చేస్తారా? ఛలో, నేను రెడీ.

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఆ పెద్ద మనిషి ఆవిధంగా ఛాలెంజ్ చేస్తే ఎలా?

మిస్టర్ ఛైర్మన్: ఆయన పెద్ద మనిషి, అలాగే మాట్లాడుతారు, ఆయన గురించి మీకు తెలియక మాట్లాడుతున్నారా? మీరు దయచేసి కూర్చోండి.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పడానికి అవకాశం ఇచ్చిన తమరికి ముందుగా ధన్యవాదాలు. చాలా అనుభవం ఉన్న, గతంలో మంత్రి పదవులు నిర్వహించిన పెద్దలు చాలామంది ఈ చర్చలో పాల్గొని అనేక విలువైన సూచనలు, సలహాలు ఈ ప్రభుత్వానికి అందించినందుకు వాళ్లందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ పక్షాన మొట్టమొదటగా గౌరవనీయులు పాతూరి సుధాకర్ రెడ్డి గారు, గౌరవనీయులు రాములు నాయక్ గారు మాట్లాడారు. గౌరవనీయులు, పెద్దలు శ్రీ డి.శ్రీనివాస్ గారు, అపార అనుభవం గల మేధావి డాక్టర్ కె. నాగేశ్వర్ గారు, గౌరవనీయులు శ్రీ అరికెల నర్సారెడ్డి గారు, గౌరవనీయులు శ్రీ సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ గారు, గౌరవనీయులు శ్రీ కర్నె ప్రభాకర్ గారు, గౌరవనీయులు, మాజీ మంత్రివర్యులు శ్రీ షబ్బీర్ అలీగారు, గౌరవనీయులు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు గారు, గౌరవనీయులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు, పెద్దలు మా అన్న రంగారెడ్డి గారు, పెద్దలు శ్రీ గంగాధర్ గౌడు గారు, పెద్దలు శ్రీ రాజేశ్వర్‌రావు గారు, పెద్దలు శ్రీ బలసాని లక్ష్మీనారాయణ గారు, పెద్దలు శ్రీ భానుప్రసాదరావు గారు, గౌరవనీయులు శ్రీ పొట్ల నాగేశ్వరరావుగారు, గౌరవనీయులు శ్రీ జనార్ధన్‌రెడ్డి గారు పెద్దలు, గౌరవనీయులు శ్రీ రాజలింగం గారు, గౌరవనీయులు, పెద్దలు శ్రీ బి. వెంకట్రావ్ గారు, గౌరవనీయులు శ్రీ జగదీశ్వర్ రెడ్డి గారు, మా అన్న యం.యస్. ప్రభాకర్ రావు గారు మాట్లాడారు.

అధ్యక్షా, ఎవరెన్ని మాట్లాడినా ఒక విషయంలో మాత్రం అందరికి ఐక్యత ఉందని నేను భావిస్తున్నాను. తెచ్చుకున్న తెలంగాణ గొప్పగా

నిర్మాణం కావాలి, గత 57 సంవత్సరాల సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు దేనికి దూరం అయ్యారో , దేన్ని కోల్పోయారో అవన్నీ అందించాలనే తపన వాళ్లిచ్చిన సూచనలు, సలహాలలో, చర్చలో ఉన్నట్లుగా నేను భావిస్తున్నాను. ప్రతిపక్షంలో ఉన్న పెద్దలు constructiveగా, concreteగా ప్రజల గొంతుకై ప్రజల సమస్యలను ప్రస్తావన చేయవలసిందే. కానీ ఆవిధంగా చేసే క్రమంలో ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడితే హుందాగా, గౌరవంగా, ప్రజలు హర్షించే పద్ధతిలో ఉంటుందన్నదే మా తపన తప్ప వ్యక్తిగతంగా మాకేమీ లేదు. ప్రజాస్వామ్యంలో సమస్యలన్నీ ఒక సంవత్సరంలోనే పరిష్కరించే సత్తా ఏ ప్రభుత్వానికీ ఉండదు. సమస్యల పరిష్కారం గురించి ఆలోచించినంత మాత్రాన, డబ్బులు పెట్టగానే తక్షణమే సమస్య పరిష్కారం అవుతుందనే భావన మనందరికీ లేదు. ఇది ప్రభుత్వం, దీనికి ఒక పద్ధతి, దీనికి ఒక పాలసీ, దీనికి ఒక నియమం, దీనికొక పని విధానమంటూ ఉంటుంది కాబట్టి, అవన్నీ చూసిన వాళ్లం, అవన్నీ ఎరిగిన వాళ్లం కాబట్టి, అవన్నీ బేరీజు వేసుకుని మాట్లాడవలసిందిగా మాత్రమే కోరుతున్నాను.

గౌరవనీయులు ప్రభాకర్ రావు గారు చెప్పినట్లుగా రైతు కన్నీరు పెట్టకూడదు. మా విధానం కూడా అదే. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడదని, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని చెప్పిన వాళ్లం. ఒక విషయం మరచిపోకూడదు. టిఆర్‌యస్ పార్టీ ఊరకే అధికారంలోకి రాలేదు. అధికార మార్పిడిలో భాగంగా రాలేదు. 14సంవత్సరాలుగా తెలంగాణ యావత్ జాతికి, అనేక వర్గాల ప్రజానీకానికి, వాళ్ల చేసే ఉద్యమాలకి మాలాంటి గొంతులు కూడా యాడ్ అయ్యాయి. ఆ పోరాటాలకు సంఘీభావం తెలపడమే కాదు, ఆ పోరాటంలో పాల్గొన్న వాళ్లుగా, ఆ సమస్య పరిష్కారం కోసం పాలకులను సభలలో నిలదీసే వాళ్లుగా మేము ఉన్నాం. అందుకే ప్రశ్నించే వాళ్లకి అధికారం వచ్చిన తర్వాత, మళ్లీ ప్రశ్నించే అవకాశాన్ని తెచ్చుకోకూడదనే మా భావన, మా తపన, ఆ కమిట్‌మెంటు, ఆ కన్విక్షన్ మాకు ఇంకా పోలేదు. ఆ సెన్సిటివిటీ, ఆ సెన్సిబిలిటీ మాకుందని మాత్రమే పెద్దలు, మా అన్న ప్రభాకర్‌గారికి చెప్పదలుచుకున్నాను. టిఆర్‌యస్ తరఫున మేము మూడు ప్రయారిటీలు మాత్రమే చెప్పాం, ఎక్కువ చెప్పలేదు. సంక్షేమం మా ప్రధానమైన బాధ్యత . నూటికి యాభై శాతం పైబడి గ్రామీణ ప్రాంతాలలో ఏ కులమైనా, ఏ మతమైనా కావచ్చు, వాళ్లను అక్కున చేర్చుకుని అన్నం పెట్టే తల్లి భూతల్లి అని నమ్మి చెప్పిన మా టిఆర్‌యస్ పార్టీ నేడు అధికారంలో కొనసాగుతోంది. మాది మానీళ్ల మాకు కావాలని రాసుకున్న తెలంగాణ ఉద్యమం, మా నిధులు మాకు కావాలని రాసుకున్న తెలంగాణ ఉద్యమం, మా ఉద్యోగాలు మాకు కావాలని రాసుకున్న తెలంగాణ ఉద్యమం.

ఆరోజు ఉపాధి కల్పనే మా ఎజెండా అని రాసుకున్నాం . ఈ ప్రభుత్వం ఏమి తప్పు చేసిందని, ఏమి నెగటివ్ చేసిందని, ఏ మాట ఇచ్చి తప్పిందని ఈరోజు విమర్శలు చేయవలసి వచ్చిందో దయచేసి ఒకసారి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

మీరంతా కూడా గతంలో పరిపాలనలో ఉన్న వారే. పెద్దలు డి. శ్రీనివాస్ గారు, పెద్దలు షబ్బీర్ అలీ గారు మంత్రులుగా ఉన్నారు. జూన్ రెండో తారీఖున ఈ ప్రభుత్వం వచ్చింది. నవంబర్ మాసంలో మనం బడ్జెట్ పాస్ చేసుకున్నాం. ఒక బడ్జెటు ప్రవేశపెట్టాలంటే కనీసం పది సంవత్సరాల అనుభవం, పది సంవత్సరాల చరిత్ర, పది సంవత్సరాల జమ, ఖర్చు – ఇవన్నీ కళ్ల ముందుండాలి. వాటిని బట్టి మనం బడ్జెట్ రూపకల్పన చేసుకుంటాం. కానీ మనది కొత్త రాష్ట్రం, అటువంటి చరిత్ర లేదు. ఉంటే గింటే సమైక్య రాష్ట్రంలో ఆనాటికి పది జిల్లాలకు ఖర్చు పెట్టిన డబ్బెంత, వచ్చిన ఆదాయం ఎంత, కేంద్ర ప్రభుత్వం అంతకు ముందు రాష్ట్ర పేరామీటర్స్‌లో ఇచ్చిన నిధులెన్ని, దాని మీదే కదా మనం బడ్జెటు రూపకల్పన చేసుకున్నాం. అప్పుడు ఒక లక్షా ఆరు వందల ముప్పై ఏడు కోట్ల బడ్జెటుని పెట్టుకున్నపుడు చాలా మంది పెద్దలు అనుమానాలు వ్యక్తం చేశారు. మీరు సియస్‌యస్ క్రింద ఇంత గొప్పగా చూపెడుతున్నారు, అన్ని నిధులు వస్తాయా అన్నారు. కేవలం కేంద్ర బడ్జెటు మీద ఆధారపడి మాత్రమే పెట్టుకున్నాం. కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలకు కేంద్రం కనీస సహాయమైనా చేస్తుందనే భావనతో ఒక ఐదు వేల కోట్లు ఎక్కువగా పెట్టుకుని ఉండవచ్చు. ఒక ఐదువేల కోట్లు ఎక్కువగా పెట్టుకుని ఉండవచ్చుగాక. కొత్త రాష్ట్రం కదా, వాళ్లకి ఎక్కువ డిమాండ్స్ ఉండే ఆస్కారం ఉంది, సమస్యలు ఎక్కువగా ఉండే ఆస్కారం ఉంటుంది, ప్రజల aspirations ఎక్కువగా ఉంటాయని అర్థం చేసుకుని, యఫ్‌ఆర్‌బియం లిమిట్‌ని మాత్రమే పెంచమని అడిగాము. రాష్ట్రపరంగా భూములు అమ్మితే రూ.5600కోట్లు రాకపోవా అని అనుకున్నాం. కానీ దీంట్లో ఏమి జరిగిందో బడ్జెట్ రిప్లై సందర్భంగా నేను ఇక్కడ సమాధానం చెప్పాల్సి రావచ్చు. తప్పకుండా అది చర్చకి వస్తుంది, ఇప్పుడు దాని జోలికి పోను. కానీ నేను పత్రికలలో చూస్తున్నాను. ఒకరేమో 20శాతమే ఖర్చు చేయబడిందని అంటారు, 27శాతం ఖర్చు మాత్రమే చేయబడిందని మరొకరు అంటారు. వచ్చిందా రాలేదా అంటున్నారు.

అధ్యక్షా, గర్వంగా ఒక మాట చెప్పదలుచుకున్నాను. తెలంగాణ వెనకబడ్డ తెలంగాణ కాదు, వెనకబడేయబడిన తెలంగాణ. ఇది నేను చెప్పడం లేదు, మనం చెప్పడం లేదు, 14వ ఆర్థిక సంఘం చెప్పింది.

మీరో, మేమో influence చేస్తే వాళ్లు yield అవ్వరు. దానికి సవాలక్ష పేరామీటర్సు ఉంటాయి. According to their parameters, వాళ్లు తేల్చిన లెక్క ఇది. ఈదేశంలో రెండే రెండు రాష్ట్రాలు. ఒకటి–గుజరాతు, రెండు–తెలంగాణ. ఇవి రెవెన్యూ సర్‌ప్లస్ రాష్ట్రాలుగా ఉన్నాయని చెప్పారు. అదెలా వస్తుందని మా షబ్బీర్ అలీ గారు అంటున్నారు. ఈదేశంలో ఆనాడు బ్యాక్‌వర్డ్ రీజియన్స్‌ని గుర్తించినపుడు తెలంగాణాలోని పది జిల్లాలకు గాను తొమ్మిది జిల్లాలను దాని క్రింద పెట్టుకున్నాం కదా, ఇప్పుడెలా సాధ్యమైందని అంటున్నారు. అదీ ఉండవచ్చు. పేరామీటర్స్‌లో భాగంగా వాస్తవాల మీద, వచ్చిన ఆదాయాల మీద మాత్రమే 14వ ఆర్థిక సంఘం డిసైడ్ చేసిందే తప్ప ఇంకొకటి కాదు.

4.00 సా. మరోమాట ఏమిటంటే, 2014లో తెలంగాణా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో స్టేట్ ఓన్ టాక్స్ రెవెన్యూలు, స్టేట్ ఓన్ నాన్–ట్యాక్స్ రెవెన్యూలు ఎక్కడా ఇబ్బందిగా లేవు. ఏమైనా ఉంటే ఐదు, పది శాతం మాత్రం తేడా ఉండవచ్చు గానీ, ఎక్కడా ఆశించిన స్థాయికి భిన్నంగా 40, 50 శాతం వెనకబడి ఉన్న సందర్భం లేదని మనవిచేస్తున్నాను. రేపు బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ఆదాయాలు ఎలా వచ్చాయని, కేంద్రం నుండి నిధులు ఏ విధంగా వచ్చాయనే వివరాలు కూలంకషంగా చెప్పుకునే ఆస్కారముంది.

ఆ వచ్చిన ఆదాయాలను కూడా మార్చి, 31లోపు చేసిన ఖర్చులను కూడా చూపించబోతున్నాము. నాకు తెలిసి జనవరి, ఫిబ్రవరి, మార్చిలో ఉండే లాస్ట్ క్వార్టర్‌లో ప్రభుత్వాలు డబ్బులు రిలీజ్ చేయకుండా బ్యాన్ పెట్టే సాంప్రదాయం మనం చూస్తున్నాము. మార్చి వచ్చిందంటే, ట్రాన్సాక్షన్స్ ఉండవు. కానీ, తెలంగాణా ప్రభుత్వం నవంబరులో బడ్జెట్ ప్రవేశపెట్టింది కాబట్టి మా పని అప్పుడే మొదలైంది కాబట్టి, ఎక్కడా ఇబ్బంది లేకుండా అది డిసెంబరు, జనవరి కావచ్చు, ఫిబ్రవరి కావచ్చు, మార్చి కావచ్చు ఖచ్చితంగా చెక్కులు పాస్ అవుతూనే ఉంటాయి, బడ్జెట్ కొనసాగుతూనే ఉంటుంది, పనివిధానం ఆగదని నేను మనవిచేస్తున్నాను. అందులో భాగంగానే ఇవాళ రాష్ట్ర ఆర్థికమంత్రిగా కొత్తవాణ్ణే కావచ్చు, కొత్త రాష్ట్రమే కావచ్చు, సరైన సమాచారం లేకపోవచ్చుగాక అయినప్పటికీ రేపు ప్రవేశపెట్టబోయే తెలంగాణా రాష్ట్ర బడ్జెట్ వాస్తవికతకు దగ్గరగా, ఆచరణసాధ్యమయ్యే రీతిలో ఉండేలా, తెలంగాణ ప్రజల ఆశలకు, ఆశయాలకు ప్రతిబింబంగా ఉండే పద్ధతిలో, ప్రజల సమస్యల పరిష్కారమే కేంద్రబిందువుగా ఉంటుందని నేను సగర్వంగా సభ్యులకు మనవిచేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు గారికి నేను చెప్పేదేమంటే, గతంలో అనేక విషయాలు ఉన్నాయి. వాటిజోలికి నేను పోదల్చుకోలేదు గానీ, దీనికెవరు కారణమని నేను వారిని అడుగుతున్నాను. 67 సంవత్సరాల తరువాత కూడా ప్రభాకరన్నా మీరు మాట్లాడుతున్నారు, అంబేద్కరు గారు చెప్పిన ఫిలాసఫీని ఒంటబట్టించుకున్నాము. ఆయన ఏమన్నారంటే – ఈ దేశం స్వాతంత్ర్యాన్ని పొందగలిగితే 20 సంవత్సరాలలో కులంలేని, మతం లేని, అంతరాలు లేని గొప్ప సమాజం ఏర్పడుతుందని అన్నారు. ఆయనే కదా ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించింది. ఆ రాజ్యాంగం మీదనే కదా మనం ప్రమాణం చేస్తున్నాము. దానిమీద ఆధారపడే కదా మనం మాట్లాడుతున్నది. అయినా ఈ వ్యవస్థ ఆయననుకున్నట్లుగా ఎందుకు కాలేదు? ఆయన రాసిన రాజ్యాంగం తప్పా, దాని మీద ప్రమాణం చేసి పాలించిన పాలకుల తప్పా? అనేది ఒకసారి మీ గుండెలమీద చేయి వేసుకుని చెప్పాలి. ఎవరు ఈ రాష్ట్రాన్ని పాలించింది? దీనికి కారకులెవరో మీ అంతరాత్మతో ప్రశ్నించుకోండి. దానిలోతుకు నేను పోదల్చుకోలేదు. యస్. 67 సంవత్సరాల ఈ స్వతంత్ర్య దేశంలో 57 సంవత్సరాల ఈ సమైక్య రాష్ట్రంలో మీరు మిగిల్చిన కన్నీళ్లు, దుఃఖం ఈ అంతరాలను పోగొట్టుకోవడం కోసమే. తెలంగాణా రాష్ట్రం సాధించుకున్నాము కాబట్టే, ఆ రాష్ట్ర సాధనలో మనమందరం పార్టీలకతీతంగా భాగస్వాములం కావాలి, కన్‌స్ట్రక్టివ్‌గా సలహాలు ఇవ్వాలి రాష్ట్ర ప్రణాళికను ముందుకు తీసుకువెళ్లాలనే కాన్సెప్ట్‌తోటి మేము మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము తప్ప మేము పాలకులం అన్న ఉద్దేశం మాకు లేదు.

మా ముఖ్యమంత్రిగారు "మేమెప్పుడూ పాలకులం కాదు సుమా, సేవకులం" అని చెబుతుంటారు. మేము రూలింగ్ క్లాస్ కాదు, సర్వింగ్ క్లాస్ అని ఎప్పుడూ చెబుతుంటారు. ఇవాళ ప్రజలు బాధ్యత ఇస్తే, ఆ పనికి guard లాంటివాళ్లం. ఆ పనికి మేము సూపర్‌వైజ్ చేసేవాళ్లం. ప్రభుత్వం రేపు ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో ఎస్‌ఈపి, టిఎస్‌పి ఎలా పెడతాం, ఎలా ఖర్చుచేస్తామనే దానికి లెక్కలు ఉంటాయి. ఆ తరువాత సభ్యులు దానిపై మాట్లాడవచ్చు గానీ, గవర్నరు గారి ప్రసంగంలో మొత్తం బడ్జెట్ గురించి చెప్పే సాంప్రదాయం ఉండదు. కాబట్టి, సభ్యులు ఆ వివరాలు రాలేదు కాబట్టి, ఫోకస్ చేయలేదు కాబట్టి అనడం సబబు కాదు. రేపు బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత అందులో పొందుపరచిన వివరాలు, ఆచరించినవి, అమలు జరిగినవి చూసి అప్పుడు ఖచ్చితంగా మాట్లాడితే మేము తప్పకుండా సమాధానమిస్తాము. లక్ష రూపాయలలో ముప్పైవేలు సబ్సిడీ ఇవ్వకపోతే వంద సార్లు తిరిగి చివరికి ఎవరు లోను తీసుకున్నారు?

బ్రోకర్లు లోన్లు తీసుకున్నారు. నిజమైన లబ్ధిదారులు తీసుకోలేదు. ఏ ప్రభుత్వమైనా ఈ దేశంలో మొట్టమొదటిసారిగా రూ.21లక్షల రూపాయలు ఎకరానికి రూ.7 లక్షలు చొప్పున మూడు ఎకరాలు ఉంటేనే కుటుంబం బ్రతుకుతుందని చెప్పి బ్యాంకుతో సంబంధం లేకుండా ఏకకాలంలో భూమినిచ్చిన చరిత్ర ఈ దేశంలో ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించుకోమని నేను చెబుతున్నాను. 1124మందికి ఇచ్చామా, ప్రభుత్వ భూమి 250మందికి ఇచ్చామా అనేది కాదు, ఈ విధానానికి, ఈ పథకానికి సమయమంటూ లేదు.

ఎక్కడ భూములు అందుబాటులో ఉంటే వాటిని మేము తీసుకుని ప్రజలకు ఇస్తామని చెబుతున్నాను. మీ మీ కలెక్టర్లకు మీరు ఫోన్ చేయండి. ప్రభుత్వపరంగా ఈ స్కీమును ఆపమని చెప్పిందా, ఈ స్కీముని అమలు చేయవద్దని చెప్పిందా అనేది మీ దగ్గరున్న అధికారులను గానీ, కలెక్టర్లనుగానీ అడగమని నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను. ప్రతిజిల్లాలో కూడా చాలినన్ని నిధులను ఇచ్చాము. మా ముఖ్యమంత్రిగారు ఏం చెబుతున్నారో నాకు తెలుసు. నేను అక్కడే ఉన్నాను. వారు ఎలాంటి ఆదేశాలు ఇస్తారో మాకు తెలుసు. ఆ పథకాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి మేము చిత్తశుద్ధితో కట్టుబడి ఉన్నాము. ఆ పథకాన్ని అమలు చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. ఏ జిల్లాలోనైనా లోటుపాట్లు ఉంటే చెప్పండి, మేము చూస్తాము. గతంలో పలు పథకాలకు 90 శాతం మేము ఖర్చుపెట్టుకుంటే పది శాతం అధికారంలోలేని ప్రతిపక్షానికి ఇచ్చారు. కానీ, తెలంగాణా ప్రభుత్వం ఆ సాంప్రదాయం పాటించిందా చెప్పండి. ఏ నియోజకవర్గంలోనైనా మీరు కాంగ్రెస్ పార్టీ, మీరు టిడిపి కాబట్టి మీ నియోజకవర్గంలో డాంబర్ రోడ్డు వేయము, వాటర్‌గ్రిడ్ ప్రోగ్రామ్ ఇవ్వము, చెఱువులు త్రవ్వము అని చెప్పామా? లేదే! ఈనాడు తెలంగాణా ప్రభుత్వం బాధ్యతాయుతమైన పద్ధతులలో ఉన్నట్లుగా భావిస్తున్నాము. ఆ వివక్ష ఈ ప్రభుత్వానికి లేదు. మా దృష్టిలో యావత్ తెలంగాణా మనదే. తెలంగాణా గడ్డమీద ఉన్న ప్రతిపౌరుడు తెలంగాణా బిడ్డే. గతంలో ఈయన మా పార్టీ, ఈయన వేరే పార్టీ అని ఉండేది. వాటన్నింటికీ చరమగీతం పాడి రహదారుల నిర్మాణం, వాటర్ గ్రిడ్ నిర్మాణం, చెఱువుల పునర్నిర్మాణం చేస్తున్నాము.

అధికారులు మొన్ననే వచ్చారు. ఒక్కొక్క ఐఏఎస్ అధికారికి పది శాఖలు ఇచ్చారు. ఇప్పటికీ హైకోర్టు అడ్వకేట్లు కొట్లాడుతున్నారు. ఆ వివాదం ఇంకా పూర్తికాలేదు. ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల విభజన ఒకకొలిక్కి వచ్చినా కూడా కమలనాథన్ కమిటీ రాష్ట్రఉద్యోగుల విభజన ఇంకా పూర్తి కాలేదు. అవన్నీ మన కళ్లముందు ఉన్నాయి. ప్రతిపక్ష సభ్యులు మమ్మల్ని అప్రిషియేట్ చేయాలి. మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు 16 గంటలపాటు పనిచేస్తున్న సత్యాన్ని అంగీకరించాలి. మేమెక్కడున్నా విహార యాత్రలకు వెడుతున్నామా? బాధ్యత మరచిపోతున్నామా? కొత్తవాళ్లైనా, అనుభవం లేకపోయినా, ఉద్యమకారులమైనా తపన ఉన్నది. మీరు కొంత ప్రోత్సాహమిస్తే మాలాంటివాళ్లకు ఉత్సాహం వస్తుంది. నేను తాటిచెట్ల హాస్టల్, సైదాబాద్‌లో చదివిన విద్యార్థిని. 1976లో కటోరాలలో బువ్వపెడితే అందులోఉన్న తెల్లపురుగులను ఏరేసుకుని, రాళ్లు ఏరేసుకుని గంటసేపు తింటుండేవాడిని. సరిపోకపోయేది. స్కూలుకుపోతే అక్కడ నిలబెడితే మాలాంటివాళ్లకు పెదిమలు పగిలి ముఖాలు ఎండుకుపోయి ఉండేవి. వీడెవరురా అంటే సోషల్‌వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థి అనేవాళ్లు. అట్లాంటి హాస్టల్‌లో చదువుకునేవాడిని. ఇవాళ మాకు సన్నబియ్యం ఆలోచన మాకు ఉత్తగానే వచ్చిందా?

గతంలో ఎప్పుడైనా ఈ పిల్లలు రాష్ట్ర సంపద, దేశ సంపదగా భావించి వీరిని బాగుచేయాలని అనుకున్నారా? జమా ఖర్చులు, డబ్బుల లెక్కలు చూశారు తప్ప మానవీయ కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేశారా? చేయలేదు. ఆ ప్రయత్నాన్ని కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణా ప్రభుత్వం చేసింది. దానికి డబ్బులెంత ఖర్చవుతాయనేది లెక్క లేదు. నాణ్యతగల పాతబియ్యాన్ని రూ.36లకు కొంటున్నాము. ప్రభుత్వ పాఠశాలల్లో అన్నం ఎలా ఉంటుందో ఒకసారి ఎవరినైనా అడగండి. ఏదైనా ఇష్యూని టేకప్ చేస్తే లక్షలమందికి లాభమయ్యే పద్ధతిలో చేయడం జరుగుతున్నది. వారంతా మన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ పిల్లలే. అగ్ర వర్ణాలలో ఉండే పేదపిల్లలే లాభపడుతున్నారు. మరో పది కోట్లు అయితే కావచ్చు. హైదరాబాదులోని పాతబస్తీలో పదిమంది ఉండే కుటుంబాలు కూడా ఉన్నాయి. ఆ కుటుంబాలకు 20 కిలోల బియ్యం ఇచ్చేవారు. ఇవాళ గతంలో ఎన్ని బియ్యం ఇచ్చేవారు, ఇప్పుడు ఎంత బియ్యం ఇస్తున్నారని అక్కడకి వెళ్లి అడగండి వాళ్లు చెబుతారు. 60 కిలోల బియ్యం ఇస్తున్నాము.

ప్రభాకరన్నా, కేంద్రప్రభుత్వం ఆహార భద్రత చట్టాన్ని తీసుకువచ్చింది. కానీ, మనం ఇంకా దానివరకూ వెళ్లలేదు. కానీ, ఇప్పటికీ కేంద్రప్రభుత్వం 4 కిలోల బియ్యం ఇస్తున్నది. అది కూడా కేవలం 11లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే ఇస్తుంది. ఇవాళ తెలంగాణా ప్రభుత్వం పేదలకు ఇచ్చే బియ్యం 24లక్షల మెట్రిక్ టన్నులనే విషయం మరచిపోకండి. 40 శాతమే వారు ఇస్తున్నారు. సమైక్య రాష్ట్రంలో ఎంత ఇచ్చామో చూడండి. రూ.930కోట్లు ఇచ్చారు. కానీ, ఇవాళ రూ.2,640కోట్లుగా అంచనా వేస్తున్నాము. దానికీ దీనికీ

పోలికెక్కడిది? వాస్తవానికి ఇవన్నీ చెప్పాలని నేను అనుకోలేదు. కానీ, సభ్యులు అడిగారు కాబట్టి చెబుతున్నాను.

వ్యవసాయం గురించి మాట్లాడాలంటే, జూన్ రాగానే ఆత్మహత్యలు జరిగాయి. ఒకరైతు అప్పులపాలు కావాలంటే, ఎన్ని సంవత్సరాలు పంట పోవాలి? అప్పులెక్కువై, అప్పులు పుట్టని పరిస్థితులలో మరో మార్గం లేకపోతే చివరికి ఆత్మహత్య చేసుకుంటాడు. నాలుగైదేళ్లు నష్టపోతే కుమిలిపోయి ఆత్మహత్యకు పాల్పడతాడు. జూన్ 2వ తేదీన మేము రాగానే ఆత్మహత్యలు జరిగితే, మేము రాగానే ఆత్మహత్యలు జరిగాయంటే, మాకు ఎంత బాధగా ఉంటుందో ఆలోచించండి. ఆత్మహత్యలు జరుగుతున్న మాట వాస్తవమే. కానీ, అవి ఆగిపోవాలి. దానికోసం మనమందరం తపన పడాలి. అందుకని తెలంగాణా ప్రభుత్వం వ్యవసాయానికి రెండవ ప్రాధాన్యతనిచ్చింది. మోటార్లు కాలిపోతాయి. 6 గంటలపాటు కరెంటును నిరంతరాయంగా ఇస్తే, బావులలో, బోర్లలో నీళ్లు రావడం లేదు. మూడు గంటలపాటు నీళ్లివ్వమని దరఖాస్తు పెట్టుకుంటున్నారు. కాబట్టి ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయానికి ద్వితీయ ప్రాధాన్యతనిచ్చింది తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వమే. గతంలో కిరణ్‌కుమార్‌రెడ్డి గారి దగ్గరకు వెళ్లి నేను అయ్యా, ఆంధ్రాలో హార్టీకల్చర్‌కు అవకాశం లేదు. తెలంగాణాలో అంతా మెట్ట వ్యవసాయమే. కాబట్టి గ్రీన్ హౌస్ కల్టివేషన్‌కు ఎక్కువ ఆస్కారముంటుందని చెబితే ఇచ్చారా? 20 గుంటలకు సబ్సిడీ ఇచ్చారు. కానీ, ఇవాళ మా ప్రభుత్వం మూడు ఎకరాలకు 70 శాతం సబ్సిడీతోటి అంటే ఒకరైతుకి కోటి రూపాయల సబ్సిడీ ఇచ్చే ఘనత, ఆలోచన ఈ ప్రభుత్వానిదే. అందుకు కేటాయించబడిన డబ్బులు రూ.250కోట్లు. రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ లాంటి ప్రాంతాలలో బోర్లు వేసి బోర్లపడుతున్నారు, బావులు త్రవ్వితే బండపడితే బ్రతుకే బండబారిపోయినరైతాంగానికి 4 రెట్లు ఎక్కువగా డ్రిప్ ఇరిగేషన్ పెట్టి 90 శాతం ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం చొప్పున డ్రిప్ ఇరిగేషన్ పెట్టిన ఘనత మా తెలంగాణా ప్రభుత్వానిదే.

కాకతీయుల కాలంనాడు ఒక శిలాఫలకం వేశారు. ఆనాడు సామ్రాజ్య కాంక్షతో యుద్ధాలు జరిగేవి. ఒకదేశాన్ని మరో దేశం ఆక్రమించుకునే సాంప్రదాయం ఉండేది. కాకతీయులు ఎంతమంచి వారంటే – ఒకవేళ మీరు మా దేశం మీద దండయాత్రచేసి నా దేశాన్ని కబళించవచ్చుగాక, మమ్మల్ని మీరు సంహరించవచ్చుగాక, మా దేవాలయాలను కూల్చవచ్చుగాక, కానీ, నా చెరువులను మాత్రం ధ్వంసం చేయకండి అని శిలాశాసనం చేశారు. ఆనాటి రాజులు దేవాలయాలు పోయినా ఫరవాలేదు, మమ్మల్ని సంహరించినా ఫరవాలేదు, నా దేశాన్ని ఆక్రమించుకున్నా ఫరవాలేదు చెఱువులను ధ్వంసం చేయవద్దనే చరిత్రను ఈనాడు మళ్లీ తెలంగాణా రాష్ట్రంలో మిషన్ కాకతీయ పేరుతో మొదలుపెట్టడం జరిగింది. మేము ఈ పేరుని ఊరికే పెట్టలేదు. కాకతీయుల శిలాశాసనం నుండి వచ్చింది. రాచరికంలో మానవీయ కోణాన్ని తప్పక తీసుకోవాలి. చెఱువు కట్ట, తూము, మత్తడి ఇవన్నీ ఉంటాయి. నా చిన్నతనంలో యాతాం తొక్కేవాళ్లం. తూము ఎత్తిపోయినా చెఱువులలో నాలుగు నుండి పది అడుగుల లోతు నీళ్లు ఉండేవి. కానీ, సమైక్య రాష్ట్రంలో గోదావరి నీళ్లు వస్తే, కాటన్ బ్యారేజికి పోవాలి అని, వర్షం పడితే ఈ చెరువులలో నీళ్లు ఉండద్దు ఇవన్నీ విజయవాడ వెళ్లాలి అని అనుకునేవారు. అందువల్ల చెఱువులలో తూముల్లో సగందాకా మట్టి నిండిన సంగతి మీకు తెలియదా అని అడుగుతున్నాను. Defunct అయిపోయాయి. ఒకనాడు 60 శాతం వ్యవసాయానికి నీళ్లిచ్చిన మా చెఱువులు ఇవాళ 6 శాతానికి ఎందుకు పోయిందో సమాధానం లేదు.

అందుకే చెఱువు కన్నతల్లిలాంటిది. మేకలు, గొర్రెలు పెంచుకునేవాళ్లకు చెఱువు నీళ్లతొట్టెవంటిది. మత్స్యకారులకు ఆస్తి చెఱువు. రజకులకు ఉపాధి చెఱువు. నేను ఎమ్ఎల్ఏ అయిన తరువాత 2004లో తాటిచెట్లు ఉన్నచోట బోర్లు వేస్తే ఎందుకుని అడిగాను. తాటిచెట్టు ఎంత ఎత్తుకు వెడితే వేర్లు అంతలోపలికి వెడతాయి. కానీ, అక్కడ భూగర్భజలాలు లేక తాటిచెట్లుకూడా ఎండిపోతున్నాయి. హుస్నాబాద్ నియోజకవర్గంలో బత్తాయి, నిమ్మ తోటలు ఉంటాయి. నేను మంత్రినయ్యాక వాళ్లు ఒకరోజు వచ్చి ఏడుస్తుంటే ఎందుకు ఏడుస్తున్నారని అడిగాను. ఏముంది బిడ్డా తోటలు ఎండిపోయాయి అని చెప్పారు. ఆ తోటల యజమానులు రాలేదు, కానీ చెట్లు పట్టుకుని బ్రతికేవాళ్లం మాకు చాలా బాధగా ఉన్నది అని చెప్పారు. వాటిమీద బ్రతికే సామాన్యుల పరిస్థితి ఇది. చెఱువెండిపోతే తోట ఎండిపోతుంది, తోట ఎండిపోతే బ్రతుకే ఎండిపోతుంది అందుకే మిషన్ కాకతీయ వచ్చింది.

4.20 సా. అధ్యక్షా, ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకాన్ని ఆషామాషీగా చేపట్టలేదు. పేపర్లకి ఫోజులిచ్చి, ఫోటోలు దిగడానికి కాదు. బతుకులు బాగు చేయడానికి మిషన్ కాకతీయ. మేము ఉద్యమాలలో ఏ విధంగా అయితే పాల్గొన్నామో, అలాగే చెరువుల దగ్గర టెంట్లు వేసుకుని, పనులు జరిపిస్తాం. మా మంత్రులంతా అక్కడే ఉంటారు. పనులు ఎలా జరుగుతున్నాయో చూడండి. మేము గడ్డపారలు పట్టుకొని, మట్టి తవ్వకపోయినా, ఆ శ్రమజీవులకి బాసటగా ఉంటాం. నీటిపారుదల ప్రాజెక్టులకి, ఇరిగేషన్ రంగానికి ఎంత డబ్బు కేటాయించామో రేపు బడ్జెట్‌లో మీరే చూస్తారు.

ఎంత ఖర్చు పెట్టబోతున్నారో అది కూడా బడ్జెట్‌లో చెప్పబోతున్నాము. కేంద్రం నుంచి సహాయం ఏ మేరకు వస్తుందో చెప్పే పరిస్థితి లేదు. మన గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఆ విషయమే చెప్పారు. కేంద్రంపై ఆశలు పెట్టుకుంటే తరువాత ఇబ్బందులు ఎదురవుతాయేమోనని వారు అంటే, నేను చెప్పాను నాకు విశ్వాసం ఉందని. ఈ రోజు కేంద్ర బడ్జెట్‌ను మనం చూశాం. నాకు తెలిసి దేశ చరిత్రలో, రాష్ట్రచరిత్రలో ప్లాన్ బడ్జెట్ పెడుతూ, ఆ ప్లాన్ బడ్జెట్ సైజ్‌ని తగ్గించడం జరిగి ఉండొచ్చు. అది ఐదు శాతమో, పది శాతమో ఉంటుంది కాని, ముప్పై శాతమో, నలభై శాతానికో తగ్గించుకున్న సందర్భాలు చూశామా ఎప్పుడన్నా? గత సంవత్సరం ప్లాన్ బడ్జెట్‌లో ఐదు లక్షల డెబ్బై ఐదువేల కోట్ల రూపాయలు కేంద్రం పెడితే, ఈ సంవత్సరం ఎంతో తెలుసా అధ్యక్షా ? కేవలం నాలుగు లక్షల అరవై ఐదు వేల కోట్లు మాత్రమే. ఒక లక్షా పదివేల కోట్ల రూపాయలు తగ్గించుకున్నది. ఆ తగ్గింపు ప్రభావం మనమీద కూడా పడబోతున్నది. నేను బడ్జెట్ తయారుచేసే నాటికి ఏ లెక్కలైతే మాకు ఇచ్చారో, ఫిబ్రవరి నెలలో రివైజ్డ్ ఎస్టిమేట్స్ కింద రూ.26,885 కోట్లు తగ్గించబడినాయి.

Women Development & Child Welfare శాఖకింద నిర్వహించబడే అంగన్‌వాడిలంటే దోపిడి సెంటర్లనుకుంటారు. అంగన్‌వాడి కేంద్రాలలో గరీబు మహిళలకి అన్నం పెడితే, వారికి రక్తహీనత లేకుండా, ఉన్నంతలో వారి ఆరోగ్యం మెరుగుపడే స్థితి ఏర్పడింది. MMR శాతం తగ్గిపోయింది. నాకు తెలిసి దేశ చరిత్రలో, రాష్ట్ర చరిత్రలో పాలకులు దృష్టిపెట్టలేదు. మన గౌరవ ముఖ్యమంత్రిగారు మాతోపాటు రెండు రోజుల పాటు చర్చలు జరిపి, అంగన్‌వాడీలకు రెట్టింపు కేటాయింపులు జరిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీల కోసం రూ.17,000 కోట్లు ఖర్చుపెడితే, ఈరోజు ఆ ఖర్చు కేవలం రూ. 8,000 మాత్రమే. Not even 50%. ఈ రోజు మోడల్‌స్కూల్స్ మొత్తం తీసివేశారు. అందుకనే కేంద్ర ప్రభుత్వం మీద చాలా విషయాలలో ఆశలు తక్కువగా ఉన్నాయి. నేను కేంద్రమంత్రి శ్రీ రామ్‌విలాస్ పాశ్వాన్ గారి దగ్గరకు దరఖాస్తుతో పదిసార్లు వెళ్లాను. మా ఉద్యమానికి మద్దతునిచ్చిన పాతమిత్రుడు ఆయన. అయ్యా నేను హాస్టల్ బిడ్డని. మా గౌరవ ముఖ్యమంత్రిగారు సన్నబియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. పదిలక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించమని కోరినాము. కాని ఒక్క టన్ను కూడా ఇవ్వలేదు. అందుకనే సంక్షేమం విషయంలో ఎక్కడా అనుమానం ఉండవలసిన అవసరం లేదు.

మీ అందరి సూచనలు, సలహాలు పరిశీలనలోకి తీసుకుని, ప్రజలు మెచ్చే మంచి బడ్జెట్ ఇచ్చే ప్రయత్నం ఖచ్చితంగా చేస్తాం. ఇప్పటికి ఇరవై తొమ్మిది లక్షల మందికి పింఛన్లు ఇచ్చాం. ఇంకా కొన్ని పెండింగ్ ఉండవచ్చు. భర్తలు విడిచిపెట్టిన వారు, పెళ్లి చేసుకోకుండా దేవుని బిడ్డలుగా మిగిలిపోయిన వారు, పెన్షన్ వచ్చి, తరువాత కొడుక్కి ఉద్యోగం వచ్చిన సందర్భాలు ఇలా ఈ మూడు కేటగిరీలు తప్ప, అలాగే ఎక్కడైనా వికలాంగులకి సర్టిఫికెట్ లేకపోతే, ఎక్కడైనా సరైన అడ్రస్ లేకపోతే మిస్ కావచ్చు కాని, అందరికి ఇచ్చిన మాట వాస్తవం కాదా? ఉమ్మడి రాష్ట్రంలో మీరు చెప్పిన సంఖ్య 29 లక్షలు మాత్రమే, కాని తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ఇచ్చిన పింఛన్లు 33 లక్షల పై చిలుకు. ఇచ్చే ఉద్దేశం లేకపోతే, పొమ్మనలేక పొగబెడితే, పైసలే దాచుకునే ఆలోచనే ఉంటే, తెలంగాణ ప్రభుత్వం ఎందుకు ఇస్తుంది పింఛన్? ప్రతిపక్షం అంటేనే విమర్శనా? మంచిని మంచిగా ఎందుకు గుర్తించరు? నూటిపోటి మాటలా? ప్రజలు హర్షించరు. వాళ్లు మెచ్చరు. ఈ శాసన మండలిని చాలా గొప్పగా, సమస్యల కేంద్ర బిందువుగా అనుకుంటాం మేము. ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మ ఇది. ప్రజాస్వామ్య పవిత్రతను కాపాడాలనే తపన ఉన్న ప్రభుత్వం మాది. ఊరికెనే వచ్చి, రాజకీయాలు మాట్లాడిపోవడం కాదు. We are very serious about issues. పరిపాలనలో మేము ఇప్పుడే పుట్టిన బిడ్డలం కావచ్చు. కాని పనిచేయాలనే సంకల్పం మాకుంది. దయచేసి దీనిని శంకించకండి. కాబట్టి తెలంగాణ ప్రభుత్వాన్ని శంకించే ప్రయత్నం చెయ్యకండి. ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కీముల పట్ల అనుమానాలు పెట్టుకోకండి. అలాగే బడ్జెట్ మీద అనుమానాలు పెట్టుకోకండి. వచ్చే సంవత్సరానికి బడ్జెట్‌లో గతాని కంటే కూడా గొప్పగా ఉండేటటువంటి ఆస్కారం ఉంది. తెలంగాణ వచ్చిన తరువాత హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ ఎట్లా ఉంటుందో, హైదరాబాద్‌లో భూములు ఎట్లా ఉంటాయో, ఇక్కడ డెవలప్‌మెంట్ ఎలా ఉంటుందో అని ఎదురుచూశారు. కాని ఈ రోజు హైదరాబాద్ ఏ నాటికైనా విశ్వనగరంగా అభివృద్ధి చెందటానికి ఆస్కారం ఉన్న నగరంగా గుర్తించబడింది.

హైదరాబాద్ the safest place అని ప్రపంచం గుర్తించింది. హైదరాబాద్ I.T. Hub, Pharma City అని తెలిసిపోయింది. గౌరవ షబ్బీర్ అలీ గారు అప్పుడు మంత్రిగా ఉన్నారు. మేము చెప్పాం మొగునిపై కోపంతో బిడ్డను బావిలో వెయ్యొద్దని చెప్పాం. వారు అందుకు నవ్వారు. ఒక పక్క హైదరాబాద్ అభివృద్ధి చెందుతుంటే, Pharma Industry ని వైజాగ్‌కి తరలించే ప్రయత్నం చేశారు. నేను తగదని చెప్పాను. ఇక్కడ పగలు నలభైరెండు డిగ్రీల ఎర్రటి ఎండ

ఉంటుంది, సాయంత్రం కాగానే ఇరవై నాలుగు డిగ్రీలకు వస్తుంది. అక్కడ humidity ఎక్కువ. చెమట తప్ప ఏమీ ఉండదు. పిల్లలు కూడా ఉండలేరని చెప్పాను. అక్కడ ఫార్మా ఇండస్ట్రీ పెట్టిన వాళ్లు చెప్పారు. పైపులకి ఇక్కడ 50 ఏళ్లు పనిచేస్తే, అక్కడ పది సంవత్సరాలకే రస్ట్ ఏర్పడుతుంది. మేము అక్కడకు పోయి తప్పు చేశాం సార్, మళ్లా ఇక్కడికే వస్తాం అన్నారు. That is the beauty of Hyderabad. భౌగోళిక వాతావరణం కావచ్చు, ఇక్కడ పద్ధతులు కావచ్చు. తెలంగాణలో ఈ రోజు పేకాట క్లబ్బులు నడుస్తున్నాయా చెప్పండి? తెలంగాణ పల్లెల్లో రైతులని మోసం చేసే బ్రోకర్లు లేరు. ఉంగరాలు పెట్టుకుని, వారిని ఆటల్లో వంచించే విధానాలు లేవు.

ఇక లా అండ్ ఆర్డర్ గురించి చెప్పాలంటే, పోలీస్ స్టేషన్లో ఎప్పుడన్నా భోజనం పెట్టారా? కేసు file చెయ్యడానికి వెళితే, తెల్లకాగితం తెచ్చుకోమనే పరిస్థితి ఒకప్పుడు ఉండేది. కాని ఈ రోజు ఎలా ఉంది? తెలంగాణ ప్రభుత్వం ఎటువైపు ప్రయాణం చేస్తుందో తెలుసా? రూ.25,000 మండల హెడ్ క్వార్టర్లో ఉన్న పోలీస్ స్టేషన్కు, రూ.50,000 పట్టణంలో ఉన్న పోలీస్ స్టేషన్కు, అలాగే 75,000 నగరాలలో ఉన్న పోలీస్ స్టేషన్లకు, జీతాల మాదిరిగా ఇస్తున్న చరిత్ర ఈ దేశంలో ఎక్కడన్నా ఉన్నదా అని అడుగుతున్నా? శాంతిభద్రతల విషయంలో, మహిళల రక్షణ విషయంలో ఈ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నది. అమెరికాలాంటి దేశంలో కూడా సమస్యలు ఉంటాయి. ఫోన్ చేసిన ఐదు నిముషాల్లో పోలీస్ వెహికల్ వచ్చేస్తుంది. She Teams ని పెట్టాం. వీటి ఫలితాలు ఈ రోజు మనందరికీ కనిపిస్తున్నాయి. ఉద్యోగులకి (క్షణం) అమలు చేసి, వారికి 43% fitment ప్రకటించాం. ఎందుకంటే వారు కడుపు కట్టుకుని, నోరు కట్టుకుని పనిచేయకూడదని. ప్రభుత్వానికి మచ్చ తేకూడదని. వారినుంచి మంచి ఫలితాలు ఆశించాలంటే ముందు కడుపునిండా అన్నం పెట్టాలి. గవర్నర్ గారి ప్రసంగం ఆమోదించవలసిందిగా మీ అందరినీ కోరుతూ, ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN : Thank you Sir. There are no amendments to the Motion of Thanks on the Governor Address.

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, నేను గవర్నర్గారి ప్రసంగంపైన మాట్లాడినప్పుడే చెప్పాను అందులో ఏమీ లేదని. గౌరవ ఆర్థిక మంత్రిగారు గౌరవ ముఖ్యమంత్రిగారికి ఏ మాత్రం తక్కువ కాకుండా మాట్లాడారు. బ్రహ్మాండమయిన ఉపన్యాసం ఇచ్చారు. నేను నోరు తెరవాలా వద్దా అనే ఆలోచనలో పడ్డా. దానిని నేను contrad చేసి, అనవసరమైన రభస చెయ్యదలచుకోలేదు. కాని ఒక బాధాకరమైన విషయం ఏమిటంటే గవర్నర్ గారి ప్రసంగానికి జవాబు ఇవ్వడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు రాకపోయినట్లయితే, మరి వారు ఎప్పుడొస్తారు? పోయినసారి గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా వచ్చి, జవాబు చెప్పడం జరిగింది. ఈ సారి రాలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు neglect చేస్తున్నారని నేను అనను గాని, ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని, ఈ శాసన మండలి యొక్క గౌరవం తగ్గుతున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇలా ignore చెయ్యడం వల్ల, electronic and print media లో మనకు సంబంధించిన వార్తలు ఎక్కడా రావడం లేదు. ఇదివరకు కూడా ప్రభుత్వాలున్నాయి, ముఖ్యమంత్రులు ఉన్నారు. కాబట్టి వారికి వీలైనప్పుడల్లా కౌన్సిల్కి వచ్చిపోవడం అనేది మంచి సంప్రదాయం. సరె ఇవ్వాళ కేబినెట్ ఉన్నది, రాలేకపోయారు. కాని మిగతా బడ్జెట్ సెషన్లో వీలైనప్పుడల్లా వచ్చిపోతుంటే బాగుంటుందని నా అభిప్రాయం. దీనిని పెద్దల సభ అని మనం అనుకోవడమే తప్ప, బయట ఎక్కడా ఆ దాఖలాలు కనబడడం లేదు. కాబట్టి దీని గౌరవాన్ని పెంచవలసిన బాధ్యత గౌరవ ముఖ్యమంత్రిగారి పైన ఉన్నది. నేను గౌరవంగా, ఒక ప్రతిపక్ష నేతగా వారికి వీలైనప్పుడల్లా ఈ శాసనమండలికి వచ్చి, సభ గౌరవాన్ని పెంచవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్ రావు: అధ్యక్షా, గౌరవనీయులు డి.శ్రీ గారు చెప్పింది తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుపోతాను. అలాగే సభా గౌరవాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపైన ఉంది. అయితే ఈ రోజు వారు ఇక్కడకు రావాలనుకున్నారు కాని, అక్కడ శాసన సభలో మధ్యాహ్నం కూడా ఒక అంశం మీద చర్చ కొనసాగుతున్నది. MIM వారు మాట్లాడుతున్నారు. దాని తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు సమాధానం ఇవ్వవలసి ఉన్నది. అందువల్ల వారు ఇక్కడికి రాలేకపోయారు. నిజానికి అక్కడ ఒంటిగంట, రెండు గంటల కల్లా పూర్తి చేసుకుని, సాయంత్రం ఇక్కడికి రావాలనుకున్నారు. అక్కడ జరిగిన మార్పుల వల్ల రాలేకపోయారు. మీరు చెప్పినటువంటి విషయాన్ని తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళతాను.

శ్రీ పొట్ల నాగేశ్వర రావు: అధ్యక్షా నేను పోయిన సారే గౌరవ ఆర్థిక మంత్రిగారు బడ్జెట్ రిప్లై ఇచ్చే రోజున చెప్పాను. వారు మాటల మూటలు కట్టి విసురుతూ ఉంటే, అవి ఏరుకోలేక మేము ఇబ్బంది పడ్డాం. ఆ రోజున ఉద్యమానికి ఊపిరి పోసిన మాటలు కూడా అవే. అంత పెద్ద మాటలు నేర్చిన మాంత్రికుడిని మా ముందు పెట్టి, ఇక

మీరు ఏమి చెబుతారో చెప్పండి అంటే మేము ఏం చెబుతాం? ప్రతి దానికి సమాధానం గాని, క్లారిఫికేషన్ గాని కోరే అవసరం లేని పద్ధతిలో మాట్లాడుకుంటూ పోతుంటే, మాకు ఒకటి, రెండు చోట్ల వారు దొరికిపోయారు. అయితే దాన్ని కూడా నేను ఒక విమర్శలాగా చెప్పను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మనం 1956ని ప్రాతిపదికగా తీసుకుందాం అని చెప్పింది, స్థానికత నిర్ధారించే విషయంలో. కాని తరువాత త్వరగానే సర్దుకుని హైదరాబాద్‌లో ఉంటున్న వాళ్లందరూ ఇక్కడివారే అన్నారు. బాగానే ఉంది. కాని తెలంగాణలో ఉంటున్నటువంటి వాళ్లు అందరూ అని కూడా అని ఉంటే మరింత బాగుండేదేమోనని మాకు అనిపిస్తున్నది. ఎందుకంటే ఎంతోకాలంగా వారు మనతో సహజీవనం చేస్తున్నారు. వీళ్ల కాలికి ముల్లు గుచ్చుకుంటేనే మీరు పంటితో తీస్తామని చెప్పారు. నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ ఇలా అన్ని చోట్లా ఉన్నారు. అట్లాంటివారందరినీ కుడా తెలంగాణ ప్రభుత్వం అక్కున చేర్చుకుంటుందని నేను అనుకుంటున్నాను.

4.40 సా. హైదరాబాదు విశ్వ నగరమని అందరమూ ఒప్పుకుంటాం. మళ్లీ వెంటనే క్లారిఫికేషన్స్‌కి స్కోప్ లేకుండా మాట మారుస్తున్నారు ఫైనాన్స్ మినిష్టర్ గారు. ఇది ఒక రోజులో నిర్మాణం చేసింది కాదు, ఒకరి వల్ల అయింది కాదని చెప్పారు. దానికి నేను ఫైనాన్స్ మినిష్టర్ గారిని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి.హరీష్‌రావు: నాగేశ్వరరావు గారికి ఇంకొక సూచన నేను చేయదలుచుకున్నాను. మన ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారు మాట్లాడుతూ – హైదరాబాదులో ఉన్న వాళ్లు అని అంటే... ఈ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వాళ్లంతా మావాళ్లే అనే భావనతో గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. కానీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అని చెప్పుకునే మీ నాయకుడు, పక్క రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు... హైదరాబాదులో గానీ, మీ ఖమ్మం జిల్లాలో ఉండే ఆంధ్ర ప్రాంత రైతులకు గానీ రుణ మాఫీ ఇవ్వలేదు. మీరు తెలంగాణాలో ఉంటున్నారు కనుక మీకు రుణ మాఫీ లేదని వారికి ఇవ్వకుండా ఎగ్గొట్టిన పరిస్థితి ఉంది. మేమేమో.. ఆంధ్ర వాళ్లయినా, రాయలసీమ వాళ్లయినా, పక్క రాష్ట్రం వాళ్లయినా మా హైదరాబాదులో ఉన్న వాళ్లంతా, మన రాష్ట్రంలో ఉన్న వాళ్లంతా మా తెలంగాణ బిడ్డలేనని అందరికీ ఫీజు రీయింబర్స్‌మెంటు ఇస్తామని మా ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. కానీ మీ నాయకుడు, పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి... హైదరాబాదులో ఉన్న పాపానికి కొన్ని వేల మంది రైతులకు రుణ మాఫీ చేయకుండా ఇబ్బంది పెట్టారు. వాళ్లంతా బాధ పడుతున్నారు. ఈవిషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, మంచి సూచన చేశారు. దీనికి ఆధార్ కార్డు లింకు ఉంది. ఈ ప్రాంత రైతులు గానీ, ఆ ప్రాంత రైతులు గానీ, రెండు రాష్ట్రాల మధ్య సమస్యలున్నపుడు, అన్యాయం జరుగుతోందనప్పుడు ఇరువురూ కూర్చొని మాట్లాడాల్సింది. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సమస్యని పరిష్కారం చేయాలి,అందులో ఎలాంటి అనుమానం లేదు. నిన్న నాకు కూడా ఖమ్మం నుంచి కొంత మంది రైతులు ఫోను చేశారు. భూమి అక్కడ ఉంది, ఆధార్ కార్డు ఇక్కడ ఉంది. తెలంగాణ రైతులకు కూడా అక్కడ భూములున్నాయి. కానీ ఆధార్ కార్డులు ఇక్కడ ఉన్నాయి. ఖమ్మం జిల్లా బోర్డర్‌లో ఈ సమస్య ఉంది. మంచి ఇష్యూ రెయిజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన రెండు ప్రభుత్వాలు కూర్చొని ఈ సమస్యని పరిష్కారం చేయాలి.

**MOTION ON ADDRESS BY THE GOVERNOR:**

MR. CHAIRMAN: There are no amendments to the motion on address by the Governor.

MR. CHIARMAN: The question is: That an address be presented to the Governor as follows;

"That the Members of Telangana Legislative Council assembled in this Third Session are deeply grateful for the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Council on 07.03.2015" be adopted.

(PAUSE)

The Motion was carried and the House unanimously adopted the Motion.

మార్చి 11, ఉదయం పది గంటలకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేయడమైంది.

[The House then adjourned at 4.42 p.m. to meet again on Wednesday, the 11th March, 2015 at 10.00 a.m.]

***

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**